సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 340

శుక్రవారం 1-3-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'రాష్ట్రంలో నిరుపేదలెవరూ డబ్బులేని కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదు. అందుకే ఫీజుల చెల్లింపు పథకాన్ని చేపట్టాం'



నేడే 'ఫైనల్' కూత...

ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్ కోసం పుణేరి పల్టన్‌తో హరియాణా స్టీలర్స్ 'ఢీ' - 13లో



భారత్ దూకుడు..

అంచనాలకు మించి క్యూ3లో 8.4 శాతం వృద్ధి.. - 13లో

పెద్దదైన చిన్నదైన, అన్నిటికి ఒక్కటే bob!

కొత్త కరంట్ ఖాతలు అన్ని రకాల బిజినెస్ కోసం



సమర్పిస్తున్నాం

bob CURRENT ACCOUNT PACKAGE

- జీరో బ్యాలెన్స్ ఖాతలు
- ఉచిత RTGS/NEFT
- ఉచిత సౌండ్‌బాక్స్/POS/QR
- ఉచిత కార్పోరేట్ క్రెడిట్ కార్డ్
- రిటైల్ లోన్ల ప్రోసెసింగ్ ఫీ లో తగ్గింపు
- ఉచిత SMS/ఫోలియో చార్జీలు ఉండవు

Bank of Baroda

Hamesha Aapke Liye

(24x7) : 1800 5700 | www.bankofbaroda.in

4న ఎన్టీపీసీ పవర్‌ప్లాంట్ ప్రారంభించనున్న ప్రధాని



- ప్రధాని మోదీ రెండు రోజుల తెలంగాణ పర్యటనలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 4న ఎన్టీపీసీ థర్మల్ పవర్‌ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తారు. 5న బేగంపేట విమానాశ్రయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమైన పౌర విమానయాన పరిశోధనా కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారు. - 2లో

వచ్చేవారం మేడిగడ్డకు ఎన్డీఎస్ఏ బృందం



- మేడిగడ్డ బ్యారేజీపై విచారణ కోసం ఎన్డీఎస్ఏ కొత్త చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ వచ్చేవారం రానుంది. కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు, కేంద్ర నదుల అనుసంధాన టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిరె శ్రీరామ్ ఈ విషయాన్ని తెలిపారు. - 2లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 62	Ex Farm Live Bird	126 kg	Dressed with Skin	215 kg
	Retail Live Bird	148 kg	Skin Less	244 kg

Conditions Apply

Issued in the interest of consumers

టీచర్ కొలువుకు వేళాయె

11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

పోస్టుల వివరాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి

- 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ... అదేరోజు విధివిధానాలు
- గతంలో దరఖాస్తు చేసుకుంటే మళ్లీ అక్కర్లేదన్న విద్యాశాఖ
- రాష్ట్రవ్యాప్తంగా 11 పరీక్ష కేంద్రాలు.. కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానమే
- మే 20 తర్వాత 10 రోజులపాటు ఉండే అవకాశం



డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామక ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 11,062 టీచర్ పోస్టులతో డీఎస్సీని ప్రకటించింది. గత ప్రభుత్వం 5,089 టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసిన ప్రస్తుత ప్రభుత్వం వాటికి అదనంగా 5,973 పోస్టులను చేరుస్తూ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ కేటగిరీలో ఎన్ని పోస్టులు భర్తీ చేయనున్నారనే వివరాలతో కూడిన పోస్టర్‌ను వారు ప్రదర్శించారు. కొత్తగా ప్రకటించిన పోస్టుల్లో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయ నియామకాలు కూడా ఉండటం విశేషం.

ఈ నెల 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ..

డీఎస్సీ నోటిఫికేషన్‌లో స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ప్రాథమిక విద్యను బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లు, ప్రత్యేక అవసరాలు ఉండే విద్యార్థులకు బోధించే టీచర్లకు సంబంధించిన ఖాళీలను ప్రభుత్వం ప్రకటించింది. అయితే పరీక్షకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 4న విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్య కమిషనర్ దేవసేన ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు నుంచే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ సమయంలో 1.75 లక్షల మంది దరఖాస్తు చేశారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసినప్పటికీ గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తులు పంపాల్సిన అవసరం

మిగతా 14వ పేజీలో ▶

రాజధానిలోనే ఎక్కువ పోస్టులు

- హైదరాబాద్‌లో 878, రంగారెడ్డి జిల్లాలో 379 ఖాళీలు
- తర్వాత స్థానాల్లో నల్లగొండ, నిజామాబాద్.. పెద్దపల్లికి 93 పోస్టులే

- వివరాలు 14లో

పువ్వర్తిలో హిడ్మా ఉపయోగించే సమావేశమందిరం, (ఇన్‌సెట్‌లో) కమ్యూనికేషన్ సెటప్



బస్తర్‌లో భయం భయం!

- అటు మావోయిస్టులు.. ఇటు బలగాల మధ్య ఆదివాసీలు
- క్యాంపుల ఏర్పాటుతో పోలీసు బలగాల దూకుడు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంటూ ముందుకు..
- వారిని అడ్డుకోవడానికి మావోయిస్టుల ప్రయత్నాలు
- పలుచోట్ల జనతన సర్కార్‌దే ఆధిపత్యం.. ఎవరికి వారే ఆంక్షలు.. తనిఖీలతో సమస్యలు
- ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో పర్యటించిన 'సాక్షి' ప్రతినిధి
- అక్కడి పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన

తాండ్ర కృష్ణ గోవింద్, భద్రాద్రి కొత్తగూడెం

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, తలపై రూ.కోటి రివార్డు ఉన్న కీలక నేత హిడ్మా స్వగ్రామం పువ్వర్తిలో కేంద్ర భద్రతా దళాలు క్యాంప్ నెలకొల్పాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టులు– భద్రతా దళాల మధ్య సాగుతున్న పోరును తెలుసుకునేందుకు 'సాక్షి' బస్తర్ అడవుల బాటపట్టింది. అన్నలు విధించిన ఆంక్షలు, పారామిలటరీ చెక్ పాయింట్లను దాటుకుంటూ వెళ్లి వివరాలు సేకరించింది. జవాన్లు, అధికారులతోపాటు మావోయిస్టుల ప్రత్యేక పాలన (జనతన సర్కార్)లో నివసిస్తున్న ప్రజలతో 'సాక్షి' ప్రతినిధి మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనపై ప్రత్యేక కథనం..

ముందు, వెనక ప్రమాదం మధ్య..

బస్తర్ దండకారణ్యం పరిధిలోకి ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా, దంతెవాడ,

మిగతా 2వ పేజీలో ▶



సాక్షి SAKSHI TV ఇప్పుడు సాక్షి SAKSHI TV

మా ప్రయాణం ఒక వాగ్దానంతో మొదలైంది
మేం వాగ్దానం చేశాం. నాణేనికి మరోవైపు చూపిస్తామని
మేం హామీ ఇచ్చాము నిజాలను నిర్భయంగా చెబుతామని
మేం ప్రమాణం చేశాము. ప్రజల పక్షాన నిలబడతామని
ప్రజాక్షేత్రంలో మీతో మాది పదిహేనేళ్ల అనుబంధం
సాక్షి... తెలుగు వారి మనస్సాక్షి...
ఇప్పుడు సరికొత్త రంగుల్లో...

15 ఏళ్ల విశ్వసనీయత..
ఇప్పుడు మరింత మెరుగైన అనుభూతితో

మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ పెరగాలి

హైదరాబాద్ మెడ్‌టెక్ ఆవిష్కరణలకు హాట్‌స్పాట్‌గా ఎదుగుతోంది

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- నానక్‌రాంగూడలో మెడ్‌ట్రానిక్ ఇంజనీరింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం



నానక్‌రాంగూడలో మెడ్‌ట్రానిక్ సంస్థ నూతన కార్యాలయ భవనాన్ని సంస్థ అధికారులతో కలిసి ప్రారంభిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్రంలో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ పెరగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. నానక్‌రాంగూడలో నూతనంగా విస్తరించిన మెడ్‌ట్రానిక్ ఇంజనీరింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను గురువారం ఆయన అమెరికా కాన్సులేట్ (హైదరాబాద్) కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో ఎంఈఐసీ ఉండటం మెడ్‌టెక్ ఆవిష్కరణలకు హాట్‌స్పాట్‌గా ఎదుగుతుందనడానికి నిదర్శనమన్నారు. ఈ ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైద్య పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధికి ఆదర్శవంతమైన గమ్యస్థానంగా హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. మెడ్‌ట్రానిక్ సంస్థ అమెరికా తర్వాత అతిపెద్ద ఆర్‌అండ్‌డీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంస్థ పురోభివృద్ధికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ, అమెరికా తర్వాత అతిపెద్ద ఆర్‌అండ్‌డీ సెంటర్లను భారత్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. మెడ్‌ట్రానిక్ చైర్మన్, సీఈఓ జెఫ్‌మార్తా మాట్లాడుతూ ఆర్‌అండ్‌డీ సౌకర్యాన్ని విస్తరించడానికి, భవిష్యత్తులో 1,500 మందికి ఉపాధి కల్పించడానికి మెడ్‌ట్రానిక్ ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ.3 వేల కోట్ల పెట్టుబడితో విస్తరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంఈఐసీ ఉపాధ్యక్షుడు, సైట్ లీడర్ దివ్యప్రకాశ్ జోషి మాట్లాడారు. అనంతరం మంత్రి మెడ్‌ట్రానిక్ సంస్థ ద్వారా ఉత్పత్తి చేసిన యంత్ర పరికరాలు వాటి పనితీరును వివరంగా అడిగి తెలుసుకున్నారు.

ఫోర్సిస్ ఇంక్ నూతన కార్యాలయం ప్రారంభం

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు పూర్తిగా అనుకూలంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని ఫోర్సిస్ ఇంక్‌నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు, అమెరికా కాన్సులేట్ (హైదరాబాద్) కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు ప్రైవేటు సంస్థలు కూడా ముందుకు రావాలన్నారు. జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ భారతదేశం, అమెరికా భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువల ఆధారంగా బలమైన ద్వైపాక్షిక స్నేహంగా ముందుకు సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఫోర్సిస్ సంస్థ వ్యవస్థాపకులు జేపీ వేజెండ్ల, ఐల్యాబ్స్ గ్రూప్ చైర్మన్ శ్రీనివాసరాజు మాట్లాడారు.

పెట్టుబడులకు రాష్ట్రం అనువైన ప్రాంతం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- భట్టిని కలిసిన సింగపూర్ కాన్సుల్ జనరల్
- రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ



భట్టితో సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గర్ బృందం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా సహకారం అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు సంపద, ఉద్యోగాల సృష్టికర్తలని కొనియాడారు. పెట్టుబడులను ఆహ్వానించడంలో ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గర్‌పాంగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు. పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అన్ని రకాలుగా అనువైన ప్రదేశమని, ఔటర్ రింగ్‌రోడ్డుతోపాటు త్వరలోనే రీజనల్ రింగ్‌రోడ్డు కూడా అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారీగా పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసి, సమగ్ర అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు సింగపూర్ కాన్సుల్ జనరల్‌కు చెప్పారు. ఫార్మా, టెక్స్‌టైల్, ఐటీ క్లస్టర్లు ఏర్పాటు చేసి.. అభివృద్ధి చేయనున్నట్లు భట్టి పేర్కొన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతం అంతటా కమర్షియల్, పిల్లల పార్కులు, మాల్స్ నిర్మాణం చేసి ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. సింగపూర్ పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన భూమి, వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాగా, సింగపూర్‌కు చెందిన కొన్ని కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని ఎడ్గర్‌పాంగ్, భట్టి విక్రమార్కకు వివరించారు. పట్టణ ప్రణాళికలో తమకు మంచి పట్టు ఉందని పాంగ్ తెలిపారు.

రాష్ట్రంలో బీఈఎంఎల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి

సంస్థ సీఎండీని కోరిన భట్టి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) సంస్థను ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆ సంస్థ సీఎండీ శంతనురాయ్‌ను కోరారు. ఇందుకు అవసరమైన స్థలం, ఇతర సదుపాయాలు, సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీఈఎంఎల్ సీఎండీ శంతను రాయ్ బృందంతో గురువారం సచివాలయంలో భట్టి సమావేశమయ్యారు. మెట్రో రైల్ కోచ్‌లు, రక్షణ, మైనింగ్ రంగాల ఉత్పత్తులను తమ కంపెనీ తయారు చేస్తోందని సంస్థ సీఎండీ శంతను రాయ్ వివరించారు. బెంగళూరు కేంద్రంగా తమ కంపెనీ పనిచేస్తుందని, హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం ఉన్నట్టు తెలిపారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున తాము ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు చెప్పారు. మెట్రో కోచ్ ఫ్యాక్టరీల తయారీలో బీఈఎంఎల్‌కు ఉన్న అనుభవం, నైపుణ్యం వంటి అంశాలను భట్టి ఆరాతీశారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మెట్రో విస్తరణలో బీఈఎంఎల్ సహకారంపై చర్చిద్దామన్నారు.

ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌కు జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న జీఎం అనిల్‌కుమార్

జ్యోతినగర్: పెద్దపల్లి జిల్లాలోని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు జలాశయంలోని 100 మెగావాట్ల తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ జాతీయ సంప్రదాయేతర స్థిరమైన ఇంధన వనరుల వినియోగ అవార్డు సాధించింది. చండీగఢ్‌లో గురువారం జరిగిన ఆరో జాతీయ ఇంధన సదస్సులో అవార్డును హరియాణా విద్యుత్ మంత్రిత్వ శాఖ రంజిత్‌సింగ్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ కరోలిన్ రోవెట్ నుంచి ప్రాజెక్టు జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్ అందుకున్నారు.

ఏ ముఖం పెట్టుకుని కాళేశ్వరం వెళ్తున్నారు

కుంగిన పిల్లర్లు చూడడానికా?: చిన్నారెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న చిన్నారెడ్డి

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పగుళ్లు చూడడానికా..కుంగిన పిల్లర్లు చూడడానికా.. చేసిన తప్పులకు క్షమాపణ కోరడానికా? అని ఆయన బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్‌గా జి.చిన్నారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా రాకుండా చేశారని విమర్శించారు. పదేళ్ల క్రితం రూ. 70 వేల కోట్లున్న రాష్ట్ర అప్పును రూ.7 లక్షల కోట్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిందని ఆయన దుయ్యబట్టారు. తనపై ఉన్న నమ్మకంతోనే సీఎం రేవంత్‌రెడ్డి తనకు ప్రజావాణి అదనపు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ వంశీచంద్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రకుమార్ యాదవ్, డాక్టర్ ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో తగ్గిన చిరుతలు

స్టేటస్ ఆఫ్ లెపర్డ్స్ ఇన్ ఇండియా–2022 నివేదిక వెల్లడి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో చిరుత పులుల సంఖ్య తగ్గింది. 2018లో ఆమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలో కలిపి 334 చిరుతలుండగా, 2022 నివేదికలో 297 మాత్రమే ఉన్నాయి. అంటే 37 తగ్గినట్టు లెక్క. ఢిల్లీలో గురువారం స్టేటస్ ఆఫ్ లెపర్డ్స్ ఇన్ ఇండియా–2022 నివేదికను కేంద్ర అటవీ పర్యావరణశాఖమంత్రి భూపేందర్ యాదవ్ విడుదల చేశారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రాష్ట్ర అటవీశాఖల సహకారంతో ఈ నివేదికను రూపొందించారు. ఈ నివేదికలోని అంశాలపై మోహన్‌చంద్ర పర్గెయిన్, పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) స్పందించారు. తెలంగాణలోని ఆమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల్లోని చిరుతపులుల లెక్కింపునకే ఈ నివేదిక పరిమితమైందని... దీని ప్రకారం చూస్తే రాష్ట్రంలో చిరుతల సంఖ్య తగ్గినట్టుగా కనిపిస్తోందన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ ఎంపీ

పోతుగంటి రాములుకు కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్ ఛుగ్



రాములుకు కండువా కప్పుతున్న తరుణ్‌ఛుగ్. చిత్రంలో కె.లక్ష్మణ్, డీకే అరుణ

సాక్షి, న్యూఢిల్లీ: భారత రాష్ట్ర సమితి నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు బీజేపీలో చేరారు. గురువారం ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో బీజేపీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్ ఛుగ్, కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పార్లమెంటు బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్‌లు సభ్యత్వం అందజేసి, పార్టీ కండువా కప్పి రాములును ఆహ్వానించారు. జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, తమిళనాడు రాష్ట్ర వ్యవహారాల సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాములు కుమారుడు, కల్వకుర్తి జెడ్పీటీసీ సభ్యుడు భరత్ ప్రకాశ్, వనపర్తి జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి కూడా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా తరుణ్ ఛుగ్, కె.లక్ష్మణ్, డీకే అరుణ, రాజీవ్ చంద్రశేఖర్, పొంగులేటి మాట్లాడుతూ.. మచ్చలేని నేతగా పేరున్న రాములు చేరిక బీజేపీ ఎదుగుదలకు దోహదం చేస్తుందన్నారు.



అందెశ్రీని సత్కరిస్తున్న సాహితీవేత్తలు, ప్రముఖులు

అందెశ్రీ పాట.. తెలంగాణ ఆత్మ

- రాష్ట్ర గీతంగా ఆయన పాటకు సముచితమైన గౌరవం
- అందెశ్రీ అభినందన సభలో వక్తల ప్రశంసలు

నాంపల్లి (హైదరాబాద్): లోక కవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం'గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి పలువురు సాహితీవేత్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. అందెశ్రీ పాటకు గుర్తింపు లభించడమంటే రాష్ట్రానికి సముచిత గౌరవం లభించినట్లు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమైనదని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆత్మీయ అభినందన సభ గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, ప్రొఫెసర్ హరగోపాల్, సాహితీవేత్త వోలేటి పార్వతీశం, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నగ్నముని హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ... అందెశ్రీ పాట తనకెంతో ఇష్టమని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అందెశ్రీ చేసిన విమర్శలవల్లే ఆయనకు, ఆయన పాటకు సరైన గుర్తింపు రాలేదన్నారు. అందెశ్రీ పాట తెలంగాణకు ఆత్మలాంటిదని చెప్పారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ తెలుగంటే ఒకటే అన్న భావన అందెశ్రీ రచించిన జయహో గీతంలో కనిపిస్తుందన్నారు. కవి అందెశ్రీ స్పందిస్తూ, తాను చనిపోవాలనుకున్న సమయంలో చేయందించిన అశ్వినీ కుమార్‌కు, తన పాటకు గుర్తింపు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, రాష్ట్ర గీతంగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

FORM IV
(See Rule 8)

Statement about ownership and other particulars about newspaper SAKSHI

1. Place of Publication	:	HYDERABAD
2. Periodicity of its publication	:	DAILY
3. Printer's Name	:	V. MURALI
Nationality	:	INDIAN
Address	:	Jagati Publications Limited, 6-3-249/1, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad -500 034.
4. Publisher's Name	:	V. MURALI
Nationality	:	INDIAN
Address	:	Jagati Publications Limited, 6-3-249/1, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad -500 034.
5. Editor's Name	:	V. MURALI
Nationality	:	INDIAN
Address	:	Flat No. 301, Rajya Lakshmi Residency, Padma Colony, Nallakunta, Hyderabad - 500 044.
6. Name & Addresses of Individuals who own the Newspaper and shareholders holding more than one percent of the total capital	:	1. M/s. Jagati Publications Limited, 6-3-249/1, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad -500 034. 2. M/s.Carmel Asia Holdings Pvt Ltd., No. 12/2, Commerce at mantri, Bannerghatta Main road, Opposite mantri home care office, Bangalore, Karnataka - 560 076. 3. M/s.Gilchrist Investments Pvt Ltd, # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003. 4. M/s. Alpha Avenues Pvt Ltd., # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003. 5. M/s. Alpha Villas Pvt Ltd., # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003. 6. M/s. India Cements Ltd. # 827, Annasalai, Dhun Building, IVth Floor, Chennai - 600 002 7. M/s. P.R. Enerrgy Holding Limited Lakshmi Nivas, Plot. No. 705, Road. No.3, Banjara Hills, Hyderabad-500 034 8. M/s. PVP Business Ventures Pvt. Ltd. # 46, Avenue 4, Street No.1, Road No. 10, Banjara Hills, Hyderabad - 500 034 9. M/s. PVP Business Towers Pvt Ltd., 8-2-609/K, Avenue 4, Street No. 1, Road No. 10, Banjara Hills, Hyderabad - 500 034. 10. M/s.R.R. Global Enterprises Pvt. Ltd. 8-2-120/86/5, Third Floor, Sneha House, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034. 11. M/s. Sentia Developers Ltd. 1A-Hamilton House, 1st Floor, Connaught Place, New Delhi - 110 001. 12. M/s.Avant Garde Fashion Wear Pvt. Ltd, 54/3, Ejipura Main Road, Vivek Nagar, Bangalore - 560 047. 13. M/s. Beta Avenues Pvt. Ltd., # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003. 14. M/s. IA and IC Pvt. Ltd., Pada.No.3, Balkum, Opp Casa Lodha Royal, Near Jalaram Mandir, Thane (West) - 400 608.

I, V. MURALI hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
(V. MURALI)
Publisher

Date: 29-02-2024

సాక్షి ఉద్యోగ అవకాశాలు

INTERNATIONAL DELHI PUBLIC SCHOOL
WANTED Kadapa A.P Branch
1. 11th, 12th CBSE faculty and NEET, IIT - Faculty in Chemistry, Physics, Mathematics, Bilogy
2. Teachers in Higher, Middle, Primary Classes to teach Social Studies, English, Sciences, Maths, EVS, Phonics, Hindi, French and Activities.
3. Crafts, fine arts, Drawing, Singing, Dance, Pets, Martial arts

Well furnished free Boarding, Lodging (Optional) Attractive high Salaries - Send email with photo idpskdp@gmail.com (or) anandguru2017@gmail.com, Whatsapp to 9963087634
Director : International Delhi Public School, Chinna Chowk Bypass Road, Kadapa - 516002.

G.PULLA REDDY COLLEGE OF PHARMACY
Affiliated to Osmania University & Approved by PCI Accredited by NAAC
MEHDIPATNAM, Hyderabad-28. Ph: 8297511177, www.gprcp.ac.in
FACULTY RECRUITMENT NOTIFICATION

PROFESSORS	Eligibility: M.Pharm with Ph.D and minimum 5 yrs of teaching experience as Associate Professor and research papers published in standard journals with impact factor.
ASSOCIATE PROFESSORS	Eligibility: M.Pharm with Ph.D and minimum 5 yrs of teaching experience as Assistant Professor and research papers published in standard journals with impact factor.
ASSISTANT PROFESSORS	Eligibility: M.Pharm or Pharm.D (First class).

Application on plain paper along with bio-data & copies of all Certificates should be submitted to the Principal in the office or through E mail- gprcphyd@gmail.com on or before 13-03-2024.
Secretary

Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive exams

TELANGANA
UNLOCK YOUR POTENTIAL
JOIN THE EDUCATIONAL LEADER
Recognition, Name and ATTRACTIVE PACKAGE!

Invites Experienced Teachers to train the next generation students with the latest methodologies in STATE / CBSE orientations.

PRINCIPALS
VICE PRINCIPALS – P.G With B.Ed., must have 2-3 years exp.
PRIMARY INCHARGES – P.G / Graduates with B.Ed., min. 3 years exp.
PRE-PRIMARY INCHARGES

Teachers for Pre-Primary, Primary & High School
PG/Graduate/B.Ed, with at least 2 years experience in teaching Maths, Physics, Chemistry, Biology, Botany, Zoology, Gen. Science, Social, Hindi, English, Sanskrit, Telugu, Computers, Reasoning, Calligraphy (Handwriting)
Teachers for PET, Dance, Music, Karate, Yoga, Arts & Crafts, DTP Operators, Receptionists, Board Incharges with min. 2 yrs exp.
Accountants : B.Com, M.Com, MBA (Freshers/Experienced)
Store Incharges : UG/PG (Freshers/Experienced)

Walk In 02, 03 & 09, 10 of March 2024
for an Interview with Original Certificates
between 9.00 am - 5.00 pm at the centers mentioned below
(or) mail your resume within a week to : recruitment@srichaitanyaschool.net
HYDERABAD CITY CENTERS



WANTED TEACHERS
A renowned brand for IIT Foundation that has created All India IIT-JEE & NEET toppers is looking for a team with commitment and passion for educational excellence to work at Viswabharati, Gudivada or Viswabharati WISEWOODS (CBSE), Vanapamula (7 km from Gudivada).

POST	SALARY
Vice Principal – P.G, B.Ed with 5 years Teaching experience.	₹50,000 to ₹ 75,000 + Perks
Expertised faculty for IIT Foundation	₹80000 to ₹1,50,000 + Perks
Experienced High School Teachers Mathematics, Physics, Chemistry, Biology, English & Social Studies.	₹35,000 to ₹50,000
Telugu & Hindi Pandits	₹30,000 to ₹40,000
M.Sc & B.Tech freshers as trainee teachers. Basic subject skill in Mathematics, Physics or Chemistry required.	Training period ₹ 20,000 to ₹30,000
Primary & Kindergarten trained teachers with good communication skills	₹18,000 to ₹25,000
Computer Faculty	
Class Incharges Qlf: PG/ Degree	₹15,000 to ₹25,000 +Perks
P.E.T'S	₹15,000 to ₹20,000 +Perks
Computers Operators (D.T.P/ M.S.Office, Typing in Telugu & English)	₹12,000 to ₹18,000 +Perks
Public Relations Officers (P.R.O) Qlf : PG	₹20,000 to ₹25,000+Perks

Walk in for an Interview with original Certificates on 2nd, 3rd, 9th & 10th March 2024, Interviews for PRO's on 4th March 2024, between 9.00 a.m. to 4.00 p.m. at our campus. or may also forward your resume to email address.

VISWABHARATI 55
ENGLISH MEDIUM HIGH SCHOOL
IIT/ MEDICAL FOUNDATION
Gudivada, Krishna Dist., A.P
Ph: +91 63099 87777, email: viswabharati@yahoo.com
Viswabharathi
WISEWOODS SCHOOL
Ph: +91 9347986008, email: principal@wisewoods.org

SRI VISWASANTHI EDUCATIONAL INSTITUTIONS ESTD 1975
VUYYURU - (Near Vijayawada) Krishna Dt. Andhra Pradesh.
Visit : www.sriviswasanthischools.in E - Mail : chairman.viswasanthi@gmail.com
Wanted Teaching & Non - Teaching Staff for...
SCHOOL & JUNIOR COLLEGE

S.No.	POST	SALARY
1	Super Senior Lecturers (Male) for... IIT / JEE Main / Advanced & NEET for... Jr. & Sr. Inter, CBSE +1, +2	No Limit for Deserving Candidates
2	Senior Lecturers (Male) for... EAMCET / IPE for... Jr. & Sr. Inter, CBSE +1, +2	10 L to 15 L (P/Y)
3	Junior Lecturers (Male) for... Jr. & Sr. Inter, CBSE +1, +2	3 L and above (P/Y)
4	IIT & Medical Foundation from VI to X	5 L to 12 L (P/Y)
5	Qualified and Experienced High School Teachers for... Maths, Physics, Chemistry, Biology, Social & English (State and CBSE VI to X)	Rs. 35,000 to 50,000
6	Telugu & Hindi Pandits	Rs. 30,000 to 40,000
7	Qualified and Experienced Primary School Teachers (Female) for all subjects	Rs. 25,000 to 30,000
8	Kindergarten Trained Teachers (Female) for... LKG & UKG with Good Communication Skills.	Rs. 20,000 to 25,000
9	P.E.T (Male & Female) with... B.P.Ed., M.P.Ed.,	Rs. 20,000 to 25,000 +perks
10	Co-Teachers (Female) for... Primary and Pre - Primary	Rs. 20,000 to 22,000
11	Coordinators (Male & Female) Qualified	Rs. 20,000 to 25,000 +perks
12	Wardens (Male & Female)	Rs. 25,000 to 30,000 +perks
13	Floor In-charges, Mess In-charges (Male)	Rs. 25,000 to 30,000 +perks
14	Front Office (Female) must fluent in... English & Hindi, with Computer knowledge	Rs. 20,000 to 25,000 +perks
15	OTHER ACTIVITIES - Dance, Music, Jazz, Skating, School Band, Chess, Yoga, Karate & Kungufu...	Negotiable
16	Electricians (I.T.I / Polytechnic)	Negotiable
17	Public Relation Officers (P.R.O)	Rs. 30,000 to 35,000 +perks
18	Account Assistants with... Tally Knowledge	Rs. 20,000 to 25,000 +perks

...: Please Note For All :...
- Personal Interview and Demo Classes dates will be informed very soon.
- Salary will be personally negotiated after selection, depending upon the Merit.
- Apply within 10 days with full Bio-Data with latest photo By E-mail.


'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 340


శుక్రవారం 1-3-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




స్మృతి మెరుపులు వృథా

ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో 25 పరుగులతో ఓడిన బెంగళూరు. - 13లో



చండ ప్రచండ మార్తాండ!

భానుడిపై ఓ నల్లమచ్చ.. అది భూమివైపు మూడు సార్లజ్వాలల్ని కక్కింది. - 6లో



'రూఫ్‌టాప్' రాయితీ రూ.78,000

'పీఎం–సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన'కు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ పథకంతో కోటి కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.


- వివరాలు 6లో



టీఎంసీ నేత షాజహాన్ అరెస్ట్

లైంగికదాడులు, భూ దందా ఆరోపణలు ఎదుర్కొంటున్న పశ్చిమబెంగాల్ టీఎంసీ నేత షాజహాన్ షేక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

- వివరాలు 6లో



రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

క్రాస్ ఓటింగ్‌తో బీజేపీ రాజ్యసభ అభ్యర్థి గెలుపునకు కారకులైన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై హిమాచల్‌ప్రదేశ్ స్పీకర్ వేటు వేశారు.

- వివరాలు 6లో



పేలుళ్ల కేసు నుంచి తుండాకు విముక్తి

1993 వరుస బాంబు పేలుళ్ల కేసు నుంచి అబ్దుల్ కరీం తుండా(81)కు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించింది.

- వివరాలు 6లో

తేల్చుకుందాం రా..!

పరపతి ఉన్న ప్రజా నాయకుడివే అయితే మల్కాజిగిరిలో పోటీపడదాం

సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

నువ్వు సీఎం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చెయ్యి.. నేను కూడా చేస్తా..

మాకు ఒక్కసీటూ రాదంటావా?.. నీ సిట్టింగ్ స్థానంలోనే పోటీపడదాం

రేవంత్‌ది పేమెంట్ కోటా.. డబ్బులతోనే పీసీసీ, సీఎం పదవులు వచ్చాయి

గెలిస్తేనే మగాడంటారా..? కొడంగల్‌లో ఓడిపోయినపుడు కాదా?

చేతనైతే లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోగా రూ.2 లక్షల రుణమాఫీ, ఇతర హామీలు అమలు చెయ్యి

మేడిగడ్డ వద్ద దిద్దుబాటు చర్యలు చేపట్టి రైతులకు నీరందేలా చూడాలని సూచన

ఢిల్లీకి కప్పం కట్టేందుకు, బ్యాగులు మోసేందుకు బిల్డర్లను బెదిరిస్తున్నారని ఆరోపణ

మేడిగడ్డపై ఎన్డీఎస్‌ఏ నివేదిక రాజకీయ ప్రేరేపితమని వ్యాఖ్య



సాక్షి, హైదరాబాద్: ''వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దమ్ముంటే ఒక్క సీటు అయినా గెలిచి చూపించాలని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారు. అంత ఉబలాటం, దమ్ము, ధైర్యం, తెగువ ఉంటే.. పరపతి ఉన్న నాయకుడివే అయితే.. నువ్వు (రేవంత్) సిట్టింగ్ ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి లోక్‌సభ సీట్లోనే తేల్చుకుందాం. అది పోతే ఇది, ఇదిపోతే అది.. అన్నట్టు సేఫ్ గేమ్ ఆడకుండా.. నువ్వు సీఎం పదవికి, కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యి. నేను సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఎంపీగా నీ పనితీరు, మున్సిపల్ మంత్రిగా నా పనితీరును ఆ ఒక్క సీటులోనే తేల్చుకుందాం. ఎవరు గెలుస్తారో చూద్దాం..'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా

మిగతా 2వ పేజీలో ▶

జాతీయ పార్టీలకు దీటుగా..

- కనీసం డజను స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు
- 'లోక్‌సభ' వ్యూహంపై కేసీఆర్ కసరత్తు
- నిజామాబాద్, జహీరాబాద్, భువనగిరి స్థానాల్లో బీసీలకు చాన్స్!

- వివరాలు 2లో

నేడు మేడిగడ్డకు బీఆర్ఎస్ బృందం

- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా 200 మంది ప్రతినిధులు
- అన్నారం వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ - 2లో



ముందస్తు బెయిల్ కోసం క్రిష్ పిటిషన్

- డ్రగ్స్ కేసులో అనుమానితునిగా ఉన్న సినీ డైరెక్టర్ క్రిష్‌తో పాటు మరికొందరు అనుమానితులు హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. అలాగే, రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్ పార్టీ కేసులో మరో పెడ్లర్, పాతబస్తీకి చెందిన మీర్జా వాహెద్‌ను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు.

- వివరాలు 10లో



గాజాలో ఘోరం..

- యుద్ధంలో సర్వం కోల్పోయి ఆకలికేకలతో అల్లాడుతున్న అభాగ్యులపైకి ఇజ్రాయెల్ తుపాకీ గుళ్ల వర్షం కురిపించింది. పశ్చిమ గాజాలో ఇజ్రాయెల్ జరిపిన ఈ అమానవీయ దారుణ దాడి ఘటనలో 100 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారు.

- వివరాలు 6లో

తహసీల్దార్ నుంచి సీసీఎల్‌ఏ వరకు..

- ధరణి దరఖాస్తుల పరిష్కార అధికారాలను వికేంద్రీకరించిన ప్రభుత్వం
- తొలి దశలో 15 మాడ్యూల్స్ వివిధ స్థాయిల్లో పంపిణీ
- కీలకమైన టీఎం 33 మాడ్యూల్‌లోని సమస్యలపై ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్‌ఏలకు పరిష్కార అధికారాలు
- ప్రతి దరఖాస్తు పరిష్కార ప్రక్రియను రికార్డు చేయాల్సిందే
- గరిష్టంగా వారంలో దరఖాస్తుల పరిష్కారం.. ఉత్తర్వులు జారీ

సాక్షి, హైదరాబాద్: ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికార వికేంద్రీకరణ పూర్తయింది. తహసీల్దార్ల నుంచి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ ఏ) వరకు పలు రకాల దరఖాస్తులను పరిష్కరించే అధికారాలను పంపిణీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం



కీలక నిర్ణయం తీసుకుంది. ఏ స్థాయి అధికారులకు ఏయే దరఖాస్తులను పరిష్కరించేఅధికారం ఇవ్వాలో నిర్దేశిస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నవీన్ మిట్టల్ గురువారం ఉత్తర్వులు జారీ

మిగతా 14వ పేజీలో ▶

నేటి నుంచి ధరణి స్పెషల్ డ్రైవ్.. 14లో

జనం లేక 'జంట' షాక్

- జెండా సభకో దండం అంటూ మొహం చాటేసిన క్యాడర్
- తొలి అడుగులోనే టీడీపీ – జనసేనకు అసమ్మతి పిడుగు
- ఊదరగొట్టిన ఉమ్మడి సభకు హాజరైంది 40–50 వేలలోపే
- జనం లేక ఇరుపక్షాల నేతలపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిర్రుబుర్రులు
- తొలి సభే అట్టర్‌ఫ్లాప్ కావడంతో టీడీపీ–జనసేన శ్రేణుల్లో నైరాశ్యం
- వైఎస్సార్‌సీపీ 'సిద్ధం'సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్
- ఏపీలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని తేల్చిచెప్పిన డజనుకుపైగా జాతీయ మీడియా సంస్థల సర్వేలు

- వివరాలు 10లో




ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు

4న ఎన్టీపీసీ పవర్‌ప్లాంట్ ప్రారంభించనున్న ప్రధాని

5న బేగంపేట ఎయిర్‌పోర్టులో పరిశోధన కేంద్రాన్ని కూడా..

సాక్షి, న్యూఢిల్లీ/జ్యోతినగర్: తెలంగాణలో రెండు రోజులపాటు పర్యటించనున్న ప్రధాని మోదీ పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 4న ఎన్టీపీసీ థర్మల్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేయనున్నారు. ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా వర్చువల్ విధానంలో మోదీ ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు స్టేజీ–1 ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 85 శాతం విద్యుత్ తెలంగాణ రాష్ట్రానికి సరఫరా కానుంది. మరోవైపు 5న బేగంపేట విమానాశ్రయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమైన పౌర విమానయాన పరిశోధనా కేంద్రాన్ని (కారో) ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మంత్రి సురేఖకు కీసర ఆలయ కమిటీ ఆహ్వానం

సాక్షి, హైదరాబాద్: కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు గురువారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. మార్చి 6 నుంచి 11 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. మంత్రిని కలిసిన వారిలో ఆలయ ఈవో నరేందర్, ఆలయ కమిటీ చైర్మన్ నాగలింగంశర్మ ఉన్నారు.



జాతీయ పార్టీలకు దీటుగా..

కనీసం డజను స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు

- త్రిముఖ పోరులో పైచేయి సాధిస్తామని ధీమా
- లోక్‌సభ ఎన్నికల వ్యూహంపై కేసీఆర్ కసరత్తు
- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు తేలాకే పార్టీ అభ్యర్థులను ప్రకటించే యోచన
- నిజామాబాద్, జహీరాబాద్, భువనగిరి స్థానాల్లో బీసీలకు అవకాశం!

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు లోక్‌సభ ఎన్నికల్లో పునరావృతం కాకుండా చూసుకోవడంతోపాటు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు దీటుగా రాణించేందుకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఆయా పార్టీల దూకుడుకు అడ్డుకట్ట వేసేలా అనుసరించాల్సిన వ్యూహాలకు పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పదును పెడుతున్నారు.

కనీసం డజను స్థానాలు లక్ష్యంగా..

తెలంగాణ ఉద్యమ సమయంలో 2004లో కాంగ్రెస్, 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకొని సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన గులాబీ దళం... రాష్ట్ర అవతరణ తర్వాత 2014, 2019లలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగింది. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకుగాను 2004లో 5, 2009లో 2, 2014లో 11 సీట్లలో గెలుపొందగా 2019లో మాత్రం 9 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 12 సీట్లలో గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నట్లు ఆ పార్టీ భావిస్తోంది. ప్రస్తుతం పార్టీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలు, గతంలో పార్టీకి కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాలు, ఇప్పటివరకు ఒక్కసారి కూడా గెలవని స్థానాలు అనే కేటగిరీలుగా లోక్‌సభ స్థానాలను విభజించింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినా ఏడు లోక్‌సభ స్థానాల పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థుల కంటే తమ అభ్యర్థులు ఎక్కువ ఓట్లు సాధించడాన్ని లోక్‌సభ ఎన్నికల కోణంలో సానుకూల అంశంగా భావిస్తున్న బీఆర్ఎస్... కనీసం 12 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాన్ని రూపొందిస్తోంది.

అభ్యర్థుల ఎంపికపై గుంభనం

ప్రస్తుతం తొమ్మిది లోక్‌సభ సెగ్మెంట్లలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం ఉండగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత ఇప్పటికే బీఆర్ఎస్‌ను



వీడి కాంగ్రెస్‌లో చేరగా తాజాగా నాగర్‌కర్నూలు ఎంపీ పి.రాములు బీజేపీలో చేరారు. మిగిలిన ఆరుగురిలో సిట్టింగ్ ఎంపీలు రంజిత్‌రెడ్డి (చేవెళ్ల), నామా నాగేశ్వర్‌రావు (ఖమ్మం), బీబీ పాటిల్ (జహీరాబాద్)కు మాత్రమే వచ్చే ఎన్నికల్లో పోటీకి సంబంధించి కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మిగతా ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు పి.దయాకర్ (వరంగల్), మాలోత్ కవిత (మహబూబాబాద్), మన్నె శ్రీనివాస్‌రెడ్డి (మహబూబ్‌నగర్)కి తిరిగి టికెట్ లభించే అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఇప్పటివరకు చేవెళ్ల, ఖమ్మం, జహీరాబాద్, కరీంనగర్‌కు సంబంధించి మాత్రమే అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చింది. మరో 13 లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎవరనే అంశంపై చర్చ సాగుతున్నా కేసీఆర్ మాత్రం గుంభనంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులు ఎవరనేది తేలాకే తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించాలని ఆయన భావిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు సమ ఉజ్జీలను బరిలోకి దించడం లక్ష్యంగా లోక్‌సభ సెగ్మెంట్లవారీగా ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కసరత్తు ప్రాథమికంగా పూర్తిచేసినట్లు సమాచారం.

త్రిముఖ పోటీలో పైచేయి సాధిస్తామనే ధీమా

గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల లోపాయికారీ ఒప్పందం వల్లే కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ స్థానాలు కోల్పోయామని భావిస్తున్న బీఆర్ఎస్... తాజా లోక్‌సభ ఎన్నికల్లో జరగనున్న త్రిముఖ పోటీలో పైచేయి సాధిస్తామనే ధీమాతో ఉంది. గతంలో ఒక్కసారి కూడా గెలవని సికింద్రాబాద్, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఉన్న అసెంబ్లీ సీట్లలో ఇటీవల తాము ఏకపక్ష విజయం సాధించడం కలిసి వస్తుందని భావిస్తోంది. అలాగే చేవెళ్ల, మెదక్, జహీరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లోక్‌సభ స్థానాల్లో మెజారిటీ ఓట్లు సాధించడం అనుకూలిస్తుందని బీఆర్ఎస్ లెక్కలు వేస్తోంది. మరోవైపు రెండు ఎస్టీ, మూడు ఎస్సీ స్థానాలను మినహాయిస్తే మిగతా 12 స్థానాలకుగాను నిజామాబాద్, జహీరాబాద్, భువనగిరి స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలోకి దించాలని బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు తెలిసింది.

ఒకట్రెండు రోజుల్లో సెగ్మెంట్ల వారీగా కేసీఆర్ సమీక్షలు

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ భవన్ వేదికగా సమీక్షలు నిర్వహించనున్నారు. పార్టీ ప్రతినిధి బృందం మేడిగడ్డ సందర్శన నేపథ్యంలో శని లేదా ఆదివారం నుంచి ఈ సమీక్షలు ప్రారంభమయ్యే అవకాశముంది. లోక్‌సభ సెగ్మెంట్లవారీగా పార్టీ ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయనున్నారు. లోక్‌సభ నియోజకవర్గాలవారీగా జరిగే ఈ సమావేశాలకు సంబంధించి షెడ్యూల్‌ను కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. పార్టీ ముఖ్య నేతలతో జరిగే భేటీల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియతోపాటు ఎన్నికల వ్యూహంపైనా దిశానిర్దేశం చేయనున్నారు. అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి చేసినా ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాతే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తారు.

వచ్చేవారం మేడిగడ్డకు ఎన్డీఎస్ఏ బృందం

కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ వెల్లడి

- పరిశీలన కోసం చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ రాక
- సమస్య పరిష్కారానికి కేంద్రం ప్రయత్నిస్తోంది
- బ్యారేజీపై కాంగ్రెస్ సర్కారు కూడా పూర్తి సమాచారం ఇవ్వలేదు
- ఆ డేటా ఇస్తేనే పూర్తిస్థాయి పరిశీలనకు వీలవుతుందని వివరణ



సాక్షి, హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీపై విచారణ కోసం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కొత్త చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ వచ్చేవారం రానుందని కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు, కేంద్ర నదుల అనుసంధాన టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిరె శ్రీరామ్ తెలిపారు. మేడిగడ్డకు సంబంధించి ఎన్డీఎస్ఏ కోరిన పూర్తి సమాచారాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గాకుండా.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ డేటా ఇస్తేనే.. జియో సిస్మిక్, క్వాలిటీ చెక్ వంటి అంశాలపై అంచనాకు వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. గురువారం పీఐబీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో.. గోదావరి నదిపై వివిధ తెలంగాణ ప్రాజెక్టుల పరిస్థితి, మేడిగడ్డ సమస్య, కేఆర్ఎంబీ అధికార పరిధి, కేఆర్ఎంబీ–2కు సంబంధించి కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లపై శ్రీరామ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

పూర్తి పరిశీలన తర్వాతే తేలేది..

ఎన్డీఎస్ఏ జియో సిస్మిక్, జియో ఫిజికల్, సాంకేతిక అంశాలు, ఇతర నాణ్యత ప్రమాణాల పరిశీలన జరిపాకే.. బ్యారేజీల విషయంలో స్పష్టత వస్తుందని వెదిరె శ్రీరామ్ వివరించారు. ఆయా అంశాల పరిశీలన కోసం కమిటీకి నాలుగు నెలల సమయం ఇచ్చామని, నెల రోజుల్లో మధ్యంతర నివేదిక ఇవ్వాలని కోరామని తెలిపారు. మేడిగడ్డలో పియర్స్, కాంక్రీట్ బ్లాకులు కుంగిపోయినందున.. ఈ ప్రాజెక్టులో ఇతర చోట్ల కూడా ఇలా జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్డీఎస్ఏ పూర్తిస్థాయిలో పరిశీలన జరిపాకే మేడిగడ్డను పునరుద్ధరించవచ్చా? దీనికి ప్రత్యామ్నాయాలు ఏమిటన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు నీటిలభ్యత, అంతర్రాష్ట్ర అంశాల ప్రాతిపదికనే ఆమోదం కేంద్ర జల వనరుల సంఘం (సీడబ్ల్యూసీ) తెలిపిందని చెప్పారు. డిజైన్ లోపాలు తెలంగాణ నీటిపారుదల శాఖ, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో)లవేనని.. సీడబ్ల్యూసీకి సంబంధం లేదని స్పష్టం చేశారు.

సమస్య పరిష్కారానికే కేంద్రం ప్రయత్నం..

తెలంగాణ, ఏపీ మధ్య జల సమస్యల పరిష్కారం కోసం కేంద్రం, కేఆర్ఎంబీ ప్రయత్నిస్తున్నాయని.. దీనివెనక ఎలాంటి దురుద్దేశాలు లేవని శ్రీరామ్ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు సవివర నివేదిక (డీపీఆర్)లో గణాంకాలు ఒక్కో దగ్గర ఒక్కోలా ఉన్నందున పరిశీలించే అవకాశం లేదని సీడబ్ల్యూసీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేగాకుండా అదనపు (మూడో టీఎంసీ) పనులకు ఆమోదం లేదని కూడా స్పష్టం చేసిందని.. ఆ క్రమంలోనే ఆర్ఈసీ, పీఎఫ్‌సీ, ఇతర వాణిజ్య సంస్థలు రాష్ట్రానికి రూ.28వేల కోట్ల రుణాలను నిలిపివేశాయని చెప్పారు. కేంద్రం కూడా ఈ పనులను 2021 జూలైలోనే అనుమతి లేని జాబితాలో చేర్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణాల కోసం బ్యాంకులకు ఇచ్చిన డీపీఆర్‌లో.. ఎకరాకు వంద క్వింటాళ్ల పంట పండుతుందని పేర్కొందని చెప్పారు. దీనితోపాటు ప్రజలకు సరఫరా చేసే మంచినీటికి ఇంత అని, సాగునీటికి ఫీజులు, సెస్సుల వసూలు ద్వారా ఇంత అని ఆదాయం లెక్కలు చూపిందన్నారు.

ప్లంజ్‌పూల్‌తో ప్రమాదం

శ్రీశైలం ప్రాజెక్టు దిగువన ప్లంజ్‌పూల్ తొలిచినట్టు అయి.. దాని పగుళ్లు డ్యాం కిందివరకు వెళ్లడం ప్రమాదకరమేనని శ్రీరామ్ పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యామ్‌ల భద్రతకు సంబంధించి ఎన్డీఎస్ఏ ఇటీవలి నివేదికలు కూడా ఈ ప్రాజెక్టులకు తీవ్రమైన నిర్వహణ సమస్యలు ఉన్నాయని పేర్కొన్నట్టు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే డ్యామ్‌ల స్థిరత్వానికి ప్రమాదమన్నారు.

మహబూబ్‌నగర్ నుంచి పోటీ చెయ్యి

కేసీఆర్‌కు వంశీచంద్ రెడ్డి సవాల్



సాక్షి, హైదరాబాద్: రాజకీయంగా పునర్జన్మనిచ్చిన పాలమూరుకు కేసీఆర్ తీరని ద్రోహం చేశారని, దమ్ము, ధైర్యం ఉంటే మహబూబ్‌నగర్ ఎంపీ సీటు నుంచి కేసీఆర్ పోటీ చేయాలని ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్ రెడ్డి సవాల్ విసిరారు. ఆయన గురువారం గాంధీ భవన్‌లో ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, మధుసూధన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, పర్ణికరెడ్డిలతో కలిసి మాట్లాడారు. మహబూబ్‌నగర్ ఓటర్ల తీర్పును రెఫరెండంగా భావిద్దామని, సవాల్‌కి సిద్ధపడాలన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు చేసిన అన్యాయాన్ని బయట పెట్టేందుకు కేసీఆర్‌కు లేఖ రాస్తున్నానన్నారు. కృష్ణా జలాలపై హక్కులను చేతగానితనంతో వదులుకొని తెలంగాణకు తీరని ద్రోహం చేసిన చరిత్ర కేసీఆర్‌దని విమర్శించారు.

సీఎం ఎందుకు.. నాపై పోటీకి రా!

కేటీఆర్‌కు ఎమ్మెల్సీ బల్మూరు సవాల్



సాక్షి, హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరే స్థాయి మాజీ మంత్రి కేటీఆర్‌కు లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ అన్నారు. రేవంత్‌తో కాకుండా.. తనతో పోటీకి కేటీఆర్ సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న కాంగ్రెస్ పార్టీ తరఫున తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వస్తానని, కేటీఆర్ కూడా సిరిసిల్లలో రాజీనామా చేసి మల్కాజిగిరిలో లేదా రాష్ట్రంలోని మరెక్కడి నుంచైనా లోక్‌సభకు పోటీచేయాలని సవాల్ విసిరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిజంగా కేటీఆర్‌కు దమ్ముంటే ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగాలని, ఎవరివైపు న్యాయం ఉందో, ఎవరిని గెలిపించాలో ప్రజలు నిర్ణయిస్తారని చెప్పారు. ప్రజల దృష్టి మళ్లించడానికే కేటీఆర్ ఇలాంటి సవాలు చేశారని బల్మూరు విమర్శించారు.

నేడు మేడిగడ్డకు బీఆర్ఎస్ బృందం

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా 200 మంది ప్రతినిధులు

- అన్నారం వద్ద కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

సాక్షి, హైదరాబాద్/కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్న భారత రాష్ట్ర సమితి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ప్రతినిధులు సహా సుమారు 200 మంది ప్రతినిధి బృందంతో బ్యారేజీని సందర్శిస్తుంది. ఉదయం 8.30కు తెలంగాణ భవన్ నుంచి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరే ఈ బృందం నేరుగా భూపాలపల్లికి చేరుకుంటుంది. అక్కడ భోజనం అనంతరం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి ఒక బ్లాక్‌లో పిల్లర్లకు ఏర్పడిన పగుళ్లతో పాటు రోజూ ఐదువేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్న తీరును పరిశీలిస్తుంది. మేడిగడ్డ సందర్శన అనంతరం సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నారం బ్యారేజీని కూడా ఈ బృందం సందర్శిస్తుంది. అన్నారం బ్యారేజీ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై పవర్ పాయింట్‌ప్రజెంటేషన్ ఇస్తారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, పొన్నాల లక్ష్మయ్య ప్రాజెక్టు స్థితిగతులను మీడియాకు వివరిస్తారు. బీఆర్ఎస్ బృందంతో కొందరు సాగునీటిరంగ నిపుణులు కూడా మేడిగడ్డను సందర్శిస్తారు. త్వరలో మరికొందరు నిపుణులు కూడా వి.ప్రకాశ్ నేతృత్వంలో సందర్శించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. ఇదిలా ఉంటే ఫిబ్రవరి 13న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం మేడిగడ్డను సందర్శించి ప్రాజెక్టులో లోపాలపై బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేడిగడ్డ సందర్శన ద్వారా వాస్తవాలను వెల్లడిస్తామని బీఆర్ఎస్ చెప్తోంది. ఓ వైపు దెబ్బతిన్న బ్యారేజీకి మరమ్మతులు చేస్తూనే మరోవైపు కాఫర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎత్తిపోయొచ్చని బీఆర్ఎస్ చెప్తోంది. మేడిగడ్డ మరమ్మతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు నేరుగా, సోషల్ మీడియా ద్వారా వివరిస్తామని చెప్తోంది.

తొలిసారి కేటీఆర్ రాక..

2016 మే 2న కాళేశ్వరం ప్రాజెక్టుకు అప్పటి సీఎం కేసీఆర్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పటి మంత్రి హరీశ్‌రావు పదుల సార్లు వచ్చి పనులను పరిశీలించారు. కానీ కేటీఆర్ రాలేదు. ప్రస్తుతం బ్యారేజీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తొలిసారిగా కేటీఆర్ బ్యారేజీ వద్దకు రానున్నారు.

బస్తర్‌లో భయం భయం!

▶ మొదటి పేజీ తరువాయి

బస్తర్ జిల్లాలు వస్తాయి. ఇక్కడి ప్రజలు రెండు రకాల పాలనలో ఉన్నారు. వారి జీవన స్థితిగతులను తెలుసుకునేందుకు 'సాక్షి' మీడియా ప్రయత్నించింది. ముందుగా భద్రాద్రి జిల్లా చర్ల మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పామేడుకు.. అక్కడి నుంచి సుక్మా జిల్లా పువ్వర్తికి వెళ్లింది. కొండపల్లి వద్ద కొందరు గ్రామస్తులు మీడియా బృందాన్ని అడ్డుకున్నారు. గుర్తింపు కార్డులు అడిగి తీసుకున్నారు. సాయంత్రందాకా పలుచోట్లకు తీసుకెళ్లారు. తర్వాత ఓ వ్యక్తి వచ్చి "మీరంతా మీడియా వ్యక్తులే అని తేలింది. వెళ్లొచ్చు. ప్రభుత్వం తరఫునే కాకుండా ఇక్కడి ప్రజల కష్టాలను కూడా తెలియజేయండి" అని కోరాడు. అంతేగాక "ఈ ప్రాంతంలోకి వచ్చేముందు అనుమతి తీసుకోవాలి. అడవిలో అనేకచోట్ల బూబీ ట్రాప్స్, ప్రెజర్ బాంబులు ఉంటాయి. అటుఇటైతే ప్రాణాలకే ప్రమాదం" అని హెచ్చరించాడు. దీంతో మీడియా రాత్రి అక్కడే ఉండి, మరునాడు తెల్లవారుజామున పువ్వర్తికి చేరుకుంది. అక్కడ భద్రతా దళాల క్యాంపు, హిడ్మా ఇల్లును పరిశీలించింది. అయితే భద్రతాపరమైన కారణాలు అంటూ.. ఫొటోలు తీసేందుకు, వివరాలు వెల్లడించేందుకు పారామిలటరీ సిబ్బంది అంగీకరించలేదు. ఆ పక్క గ్రామంలో హిడ్మా తల్లి ఉందని తెలిసిన మీడియా వెళ్లి ఆమెను కలిసింది. తిరిగి వస్తుండగా నలుగురు సాయుధ కమాండర్లు అడ్డగించారు. ఓ తెలుగు జవాన్ కల్పించుకుని.. "మీరు కొంచెం ముందుకొచ్చి ఉంటే.. మా వాళ్లు కాల్చేసేవారు" అని హెచ్చరించాడు. ఇలాంటి పరిస్థితుల మధ్య మీడియా ప్రతినిధి సాధ్యమైనన్ని వివరాలు సేకరించి తిరిగి చర్లకు చేరుకున్నారు.

జనతన సర్కార్ అధీనంలో..

బీజాపూర్ జిల్లా పామేడు నుంచి చింతవాగు, ధర్మారం, జీడిపల్లి, కవరుగట్ట, కొండపల్లి మీదుగా పువ్వర్తి వరకు 60 కిలోమీటర్ల ప్రయాణం సాగింది. పామేడు, ధర్మారం వరకే ప్రభుత్వ పాలన కనిపిస్తుంది. పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ పాఠశాల వంటివి ఉన్నాయి. తర్వాత చింతవాగు దాటి అడవిలోకి వెళ్లగానే జనతన సర్కార్‌కు స్వాగతం పలుకుతున్నట్టుగా మావోయిస్టులు హిందీలో రాసి పెట్టిన బోర్డులు వరుసగా కనిపించాయి.


మిర్చిపారా గ్రామంలో మీడియాతో మాట్లాడుతున్న గ్రామస్తులు

సమష్టి వ్యవసాయం

చాలా ఊర్లలో ట్రాక్టర్లు కనిపించాయి. వాటికి రిజిస్ట్రేషన్ నంబర్లు లేవు. ఆ ట్రాక్టర్లను ఊరంతా ఉపయోగించుకుంటారని తెలిసింది. ఇక్కడి ప్రజలకు ఎలాంటి విద్యుత్ సౌకర్యం లేదు. అంతా దట్టమైన అడవి ఇటీవలికాలంలో చేతిపంపులు, సోలార్ లైట్లు వంటివి కనిపిస్తున్నాయి. వినోదం విషయానికొస్తే.. సంప్రదాయ ఆటపాటలతో పాటు కోడిపందేలను ఆదివాసీలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.

అభివృద్ధి చేసే ప్రయత్నంలో ఉన్నాం

ప్రజలకు రక్షణ కల్పించేందుకు, ప్రభుత్వ సేవలు అందించేందుకు క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని పువ్వర్తి వద్ద విధులు నిర్వర్తిస్తున్న సుక్మా జిల్లా ఏఎస్పీ గౌరవ్ మొండల్ చెప్పారు. తాగునీరు, విద్యుత్, స్కూల్, ఆస్పత్రి వంటి సౌకర్యాలు అందిస్తామన్నారు. అయితే క్యాంపుల ఏర్పాటులో ఉన్న వేగం ప్రభుత్వ పథకాల అమల్లో కనిపించడం లేదేమని ప్రశ్నిస్తే.. క్షేత్రస్థాయిలో పరిస్థితులే అందుకు కారణమన్నారు. ఇక క్యాంపుల ఏర్పాటు సమయంలో ఆదివాసీలు ఆందోళన చెందినా, తర్వాత శత్రుభావం వీడుతున్నారని మరో అధికారి తెలిపారు. ఈక్రమంలోనే జనతన సర్కారులోకి చొచ్చుకుపోగలుగుతున్నామన్నారు.

ఇప్పటికీ మావోయిస్టులదే పైచేయి..

ప్రభుత్వ బలగాలు ఎంతగా మోహరిస్తున్నా ఇప్పటికీ అడవుల్లో మావోయిస్టులదే ఆధిపత్యం. దీనిపై ఓ పోలీసు అధికారి మాట్లాడుతూ.. "మావోయిస్టులు చేతన నాట్యమండలి వంటివాటి ద్వారా ఇక్కడి ప్రజల్లో విప్లవ భావాలను రేకెత్తిస్తారు. పిల్లలకు ఏడేళ్లు దాటగానే గ్రామ కమిటీల్లో చోటు కల్పించి, భావజాలాన్ని నేర్పుతారు. మావోయిస్టుల పట్ల ఎవరైనా వ్యతిరేకత చూపితే ప్రమాదం తప్పదనే భయాన్ని నెలకొల్పారు" అని ఆరోపించారు.

హిడ్మా అడ్డాలో క్యాంపు వేసి..

పువ్వర్తి జనాభా 400కు అటుఇటుగా ఉంటుంది. అందులో దాదాపు వంద మంది మావోయిస్టు దళాల్లో ఉన్నారు. వీరిలో హిడ్మా కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయికి చేరుకోగా.. ఆయన సోదరుడు దేవా బెటాలియన్ కమాండర్‌గా ఉన్నారు. పువ్వర్తిలో హిడ్మా కోసం ప్రత్యేక సమావేశ మందిరం, కమ్యూనికేషన్ వ్యవస్థ ఉండేవి. అక్కడికి కొన్ని అడుగుల దూరంలోనే హిడ్మా సొంతిల్లు ఉంది. ప్రస్తుతం ఇవన్నీ భద్రతా దళాల అధీనంలో ఉన్నాయి. ఇటీవలి వరకు రోడ్డుకూడా లేని ఈ గ్రామంలోకి ఇప్పుడు పదుల సంఖ్యలో లారీల్లో వస్తుసామగ్రి, రేషన్ తరలించారు. బుల్డోజర్లు, పొక్లెయినర్లు నిర్విరామంగా తిరుగుతున్నాయి. సీఆర్పీఎఫ్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, బస్తర్ ఫైటర్స్ ఇలా వివిధ దళాలకు చెందిన సుమారు 5 వేల మంది సిబ్బంది మోహరించారు. గ్రామం నలువైపులా గుడారాలు, బంకర్లు ఏర్పాటు చేసుకున్నారు.

మధ్యలో మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దు..

అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్యాంపులు తమకు ఇబ్బందిగా మారుతున్నాయని చాలా మంది ఆదివాసీలు అంటున్నారు. కొండపల్లికి చెందిన మడావి మాట్లాడుతూ.. "క్యాంపులు ఏర్పాటైన తర్వాత మా గ్రామాల్లోకి వచ్చే భద్రతాదళాలు విచారణ పేరుతో జబర్దస్తీ చేస్తున్నాయి. రాత్రీ పగలు తేడా లేకుండా కాల్పుల శబ్దాలు వినవస్తున్నాయి. విచారణ పేరిట ఎవరైనా గ్రామస్తుడిని తీసుకెళ్తే.. తిరిగి వచ్చే వరకు ప్రాణాలపై ఆశలేనట్టే. అందుకే భద్రతా దళాలు వస్తున్నట్టు తెలియగానే పెద్దవాళ్లందరం అడవుల్లోకి పారిపోతున్నాం" అని చెప్పాడు. పేరు వెల్లడించడానికి ఇష్టపడని మరో గ్రామస్తుడు మాట్లాడుతూ.. "స్థానికులమైన మాకు భద్రతాదళాల నుంచి కనీస మర్యాద లేదు. అభివృద్ధి పేరిట అడవుల్లోకి వస్తున్నవారు గ్రామపెద్దల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.." అని చెప్పారు.


జనతన సర్కార్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కూలు

చాలా మందికి ఆధార్ కార్డుల్లేవు

జనతన సర్కార్ పరిధిలోని గ్రామాల్లో సగం మందికిపైగా తమకు ఆధార్, ఓటర్‌కార్డులు లేవన్నారు. వారికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అంతంతగానే దక్కుతున్నాయి. మిర్చిపారా గ్రామానికి చెందిన మడకం సంజయ్ మాట్లాడుతూ.. "రేషన్ బియ్యం తీసుకుంటున్నాం. అది కూడా పది– ఇరవై కిలోమీటర్ల దూరంలో జనతన సర్కార్‌కు అవల ఉండే గ్రామానికి వెళ్లి రెండు, మూడు నెలలకు ఓసారి తెచ్చుకుంటాం.." అని చెప్పాడు. ఇక పటేల్‌పారా గ్రామానికి చెందిన నందా మాట్లాడుతూ.. "ఇక్కడి గ్రామాలకు నామ్‌కేవాస్తేగా సర్పంచ్‌లు ఉన్నారు. ఎక్కువ మంది ఎన్నికలను బహిష్కరిస్తారు. అయినా ప్రభుత్వం ఎన్నికలు పెట్టడంతో సమీప పట్టణాల్లో ఉండేవారు నామినేషన్ దాఖలు చేస్తారు. వారిలో ఒకరు సర్పంచ్ అవుతారు. కానీ పెత్తనమేమీ ఉండదు. పాలనలో గ్రామ కమిటీలదే ఆధిపత్యం.." అని చెప్పారు.

పోడు భూములు.. స్తూపాలు

జనతన సర్కార్ అధీనంలోని గ్రామాల్లో మావోయిస్టులు తవ్వించిన చెరువులు, పోడు భూములు, రేకుల షెడ్లలోని స్కూళ్లు కనిపించాయి. ఎక్కడా తరగతులు నడుస్తున్న ఆనవాళ్లు లేవు. కొందరు టీచర్లు కనిపించినా మాట్లాడేందుకు నిరాకరించారు. సంతల్లో హెల్త్ వర్కర్లు కనిపించారు. పరిమితంగా దొరికే ఆహారం, ఆర్థిక ఇబ్బందులతో స్త్రీలు, పిల్లల్లో పోషకాహార లోపం కనిపించింది. ఏ గ్రామంలోనూ గుడి, చర్చి, మసీదు వంటివి లేవు. జనతన సర్కార్‌లో మతానికి స్థానం లేదని స్థానికులు చెప్పారు. కొన్నిచోట్ల చనిపోయినవారికి గుర్తుగా నిలువుగా పాతిన రాళ్లు, మావోయిస్టుల స్తూపాలు మాత్రమే కనిపించాయి. బస్తర్ అడవుల్లో, ఇతర ప్రాంతాల్లో ఇప్పసారా, లంద, చిగురు వంటి దేశీ మద్యం దొరుకుతుంది. కానీ జనతన సర్కార్ ఆధీనంలోని ప్రాంతాల్లో ఎక్కడా అవి కనిపించలేదు.


జనతన సర్కార్‌లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన బోర్డు

తేల్చుకుందాం రా..!

▶ మొదటి పేజీ తరువాయి

ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు.

రేవంత్ మాటలకు విశ్వసనీయత ఏది?

గతంలో జీహెచ్ఎంసీలో, కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించిన రేవంత్‌రెడ్డి మాటలకు విశ్వసనీయతే లేదని కేటీఆర్ విమర్శించారు. "రాజకీయాల్లో గెలుపోటములు సహజం. గెలిస్తే మగాడు.. ఓడితే కాదంటావా? గతంలో కొడంగల్‌లో ఓడినపుడు నువ్వు కాదా..? ఇదేం లాజిక్? నువ్వు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో ఎంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు గెలిచారో చెప్పలేరు. ఆత్మన్యూనత భావంతో బాధపడుతున్న రేవంత్ నేనే సీఎం, నేనే పీసీసీ అధ్యక్షుడు అని గొంతు చించుకుంటున్నారు. ఏం మీ మంత్రివర్గ సహచరులు మిమ్మల్ని గుర్తించడం లేదా? మగతనం గురించి మాట్లాడుతున్న రేవంత్.. ఎన్నికల కోడ్ వచ్చేలోగా రూ.2లక్షల రుణమాఫీ, మహాలక్ష్మి పథకంతో పాటు మిగతా 420 హామీలను నెరవేర్చాలి" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

టీఆర్ఎస్‌గా మార్పుపై నిర్ణయం తీసుకోలేదు..

రాజకీయ పార్టీల్లో చేరికలను భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. పోరాటవాదులు పార్టీతో ఉంటారని, అవకాశవాదులు వదిలివెళ్తారని వ్యాఖ్యానించారు. ఏ పార్టీ అయినా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తుందన్నారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సునీత మహేందర్‌రెడ్డి (చేవెళ్ల), బొంతు రామ్మోహన్ (సికింద్రాబాద్), అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి (మల్కాజిగిరి), వెంకటేశ్ నేత (పెద్దపల్లి)లకు టికెట్లు ఇస్తారేమోనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పేరును తిరిగి టీఆర్ఎస్‌గా మార్చడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. బీఆర్ఎస్‌గా ఉన్నా తమ ఫోకస్ ప్రస్తుతానికి తెలంగాణపైనే ఉందని చెప్పారు. తమ పాలనలో ఏవైనా తప్పులు జరిగి ఉంటే.. రాజకీయ వేధింపులకు దిగకుండా ఎలాంటి చర్యలైనా తీసుకోవచ్చన్నారు.

ఎన్డీఎస్ఏ నివేదిక రాజకీయ ప్రేరేపితం

సాగునీటి ప్రాజెక్టులు, బ్యారేజీలు, రిజర్వాయర్లలో లీకేజీలు, పగుళ్లు సహజమని కేటీఆర్ చెప్పారు. ప్రభుత్వం ఏ విచారణలు చేసినా సరే, ఇంజనీరింగ్ నిపుణులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. కానీ గత ప్రభుత్వంపై ఆరోపణలు, శ్వేతపత్రాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. గతంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఎలాంటి హైడ్రోలాజికల్ అధ్యయనాలు చేయకుండానే రాజకీయ ప్రేరేపితంతో ఆదరాబాదరాగా నివేదికను విడుదల చేసిందని విమర్శించారు. ఎప్పుడూ కేంద్ర సంస్థలు ఇచ్చే నివేదికలను తప్పుబట్టే కాంగ్రెస్, మంత్రి ఉత్తమ్ ఇప్పుడు ఎన్డీఎస్ఏ నివేదికను ప్రామాణికంగా తీసుకుని మాట్లాడుతున్నారేమని ప్రశ్నించారు. రైతులను ఆదుకునేందుకు తగిన పరిష్కారం చూపాలనే కామన్ సెన్స్ ఆయనకు లేదని వ్యాఖ్యానించారు. "మేం మేడిగడ్డకు వెళ్తుంటే.. కాంగ్రెస్ పాలమూరు ప్రాజెక్టు సందర్శన పేరిట చౌకబారు రాజకీయం చేస్తోంది. దిద్దుబాటు చర్యలు చేపట్టి నీరు ఇవ్వకపోవడం వికృత రాజకీయం, నేరపూరిత చర్య. పాలమూరు ప్రాజెక్టులో 80 శాతం పనులు పూర్తిచేశాం. ఉత్తమ్ నీటిపారుదల శాఖ మంత్రిగా బ్యారేజీలు, రిజర్వాయర్లతోపాటు తన శాఖకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచుకోవాలి. కేసీఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేసే పనులు మానుకుని మేడిగడ్డ వద్ద దిద్దుబాటు పనులు చేపట్టాలి.." అని కేటీఆర్ పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డిది పేమెంట్ కోటా..

రాజకీయాల్లో తనది మేనేజ్‌మెంట్ కోటా అంటున్న రేవంత్.. రాహుల్, ప్రియాంకాగాంధీ ఏ కోటానో చెప్పాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి పేమెంట్ కోటా కింద మాణిక్యం ఠాగూర్‌కు డబ్బులిచ్చి పీసీసీ అధ్యక్ష పదవిని, ఇతరులకు డబ్బులిచ్చి సీఎం పదవి కొనుక్కున్నారు. పేమెంట్ కోటా అభ్యర్థి రేవంత్.. తనను ప్రజలు ఎన్నుకున్నట్టు మాట్లాడితే ఎలా? పేమెంట్ కోటాలో తెచ్చుకున్న సీటు కోసం ఢిల్లీకి కప్పం కట్టాలి. పార్లమెంటు ఎన్నికల్లో ఢిల్లీని నడపాలంటే రేవంత్, డీకే శివకుమార్ రోజుకు 18 గంటలు కష్టపడాలి. బిల్డర్లు, కాంట్రాక్టర్లను పిలిచి బెదిరించి, వేధించి డబ్బుల వసూలు దందా చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో బిల్డింగ్ అనుమతులను ఎవరిని బెదిరించడం కోసం నిలిపివేశారు. హైదరాబాద్ బిల్డర్లు త్వరలోనే రోడ్డెక్కే పరిస్థితి ఉంది. కేంద్రంలోని బీజేపీకి రేవంత్ పరోక్షంగా సహకరిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన ఎటుపోతారో అందరూ చూస్తారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఏం జరుగుతుందో చూస్తున్నట్టే.. భవిష్యత్తులో తెలంగాణలో కూడా రాజకీయం రంజుగా ఉంటుందనేది వేచి చూడాల్సిందే. లంకె బిందెలు ఎక్కడున్నాయో మనకేం తెలుసు. తెలంగాణ తల్లి మీద ఆభరణాలు మాయం చేశాడు" అని కేటీఆర్ విమర్శించారు.


JioMart
7 MAX SAVING DAYS
1ST - 7TH MAR
పొదుపుల కెప్టెన్
7MSD
MAX SAVING DAYS
ఇప్పుడు నెలవారీ షాపింగ్ చేసుకోండి
జియోమార్ట్ 7 పెద్ద పొదుపుల రోజుల్లో మరియు
చేసుకోండి భారీ పొదుపులు
పొందండి ₹ 100 క్యాష్‌బ్యాక్*
మీ మొదటి ఆర్డర్ పై
పార్లేస్ వైట్ లేబల్ సల్ఫర్ ఫ్రీ చక్కెర 5 kg
ఎమ్ఆర్‌పి ₹300
ఆదా చేసుకోండి ₹78
మా ధర ₹222 (₹44.40 /kg)
గుడ్ లైఫ్ డైలీ రైస్ 26 kg
ఎమ్ఆర్‌పి ₹1800
ఆదా చేసుకోండి ₹451
మా ధర ₹1349 (₹51.88 /kg)
దావత్ దేవాయా బిర్యానీ బాస్మతి రైస్ 1 kg
ఎమ్ఆర్‌పి ₹250
ఆదా చేసుకోండి ₹141
మా ధర ₹109
భారత్ చనా దాల్ 1 kg
ఇప్పుడు లభిస్తుంది
₹60
ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపి ఆటా 5 kg
ఎమ్ఆర్‌పి ₹359
ఆదా చేసుకోండి ₹54
మా ధర ₹275
గుడ్ లైఫ్ బాదం / జీడిపప్పు (W320) 500 g
ఎమ్ఆర్‌పి ₹549 / ₹499
ఆదా చేసుకోండి ₹200 / ₹120
మా ధర ₹349/ ₹379
గుడ్ లైఫ్ రైస్ బ్రాన్ / హెల్దీ హార్ట్ రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ 1 l
ఎమ్ఆర్‌పి ₹150 / ₹145
ఆదా చేసుకోండి ₹56 / ₹46
మా ధర ₹94/ ₹99
విజయా ఘీ 1 l
ఎమ్ఆర్‌పి ₹690
ఆదా చేసుకోండి ₹115
మా ధర ₹575
మైదా / శనగపిండి / బొంబాయి రవ్వ 500 g / 1 kg
ఎమ్ఆర్‌పి ₹49 మొదలుకుని
మా ధర ₹24 మొదలుకుని
ఫ్లాట్ 50% తగ్గింపు
*ఎం ఆర్ పి పై
ఫ్లాట్ 33% తగ్గింపు
డేట్ క్రౌన్ ప్రీమియం ఫర్ద్ ఖర్జూరాలు 500 g
ఎమ్ఆర్‌పి ₹315
ఆదా చేసుకోండి ₹126
మా ధర ₹189
బిస్కట్స్ 300 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
ఎమ్ఆర్‌పి ₹120 మొదలుకుని
మా ధర ₹72 మొదలుకుని
ఫ్లాట్ 40% తగ్గింపు
బ్రూక్ బాండ్ రెడ్ లేబుల్ నేచురల్ కేర్ టీ 500 g
ఎమ్ఆర్‌పి ₹335 మొదలుకుని
మా ధర ₹275 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹60
సనఫీస్ట్ యిప్పీ! నూడుల్స్ 240 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
ఎమ్ఆర్‌పి ₹80 మొదలుకుని
మా ధర ₹50 మొదలుకుని
ఫ్లాట్ 38% తగ్గింపు
హందర్ద్ రూహ్అఫ్జా షర్బత్ 750 ml
ఎమ్ఆర్‌పి ₹175 మొదలుకుని
మా ధర ₹157 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹18
మాజా 1.2 l
ఎమ్ఆర్‌పి ₹75 మొదలుకుని
మా ధర ₹57 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹18
7 అప్ / మిరిండా / మౌంటెన్ డ్యూ / పెప్సీ 2.25 l
ఎమ్ఆర్‌పి ₹99 మొదలుకుని
మా ధర ₹63 మొదలుకుని
ఫ్లాట్ 36% తగ్గింపు
కెల్లాగ్స్ చాకోస్ వెరైటీ ప్యాక్ 168 g
ఎమ్ఆర్‌పి ₹70 మొదలుకుని
మా ధర ₹52 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹18
డాబర్ రెడ్ / కోల్గేట్ మ్యాక్స్‌ఫ్రెష్ టూత్‌పేస్ట్ 300 g (సెలెక్ట్ వేరియంట్స్)
ఎమ్ఆర్‌పి ₹200 మొదలుకుని
మా ధర ₹134 మొదలుకుని
ఫ్లాట్ 33% తగ్గింపు
డాబర్ అన్మోల్ కోకోనట్ ఆయిల్ 600 ml
ఎమ్ఆర్‌పి ₹261
ఆదా చేసుకోండి ₹152
మా ధర ₹109
లక్స్ సోప్ 150 g x 3 యూనిట్ (సెలెక్ట్ వేరియంట్స్)
ఎమ్ఆర్‌పి ₹198 మొదలుకుని
మా ధర ₹119 మొదలుకుని
ఫ్లాట్ 40% తగ్గింపు
డవ్ / ట్రెసెమె / లొరియల్ / ప్యాంటీన్ షాంపు 580 ml మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
ఎమ్ఆర్‌పి ₹799 మొదలుకుని
మా ధర ₹349 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹450
ఎమ్ఆర్‌పి ₹440 మొదలుకుని
మా ధర ₹295 మొదలుకుని
ఫ్లాట్ 33% తగ్గింపు
సర్ఫ్ ఎక్సెల్ 4 l / ఏరియల్ మ్యాటిక్ లిక్విడ్ 3.2 l (సెలెక్ట్ వేరియంట్స్)
ఎమ్ఆర్‌పి ₹685 మొదలుకుని
మా ధర ₹445 మొదలుకుని
ఫ్లాట్ 35% తగ్గింపు
లైజాల్ ఫ్లోర్ క్లీనర్ 2 l
ఎమ్ఆర్‌పి ₹440 మొదలుకుని
మా ధర ₹410 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹30
JioMart యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి!
పెద్ద కూడా లక్ష్యం
SMART BAZAAR
SMART SUPERSTORE
10% INSTANT DISCOUNT*
AU SMALL FINANCE BANK
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
Hamesha Aapke Liye
BOBCARD

"నిత్య జీవితంలో ఎన్నో కష్టనష్టాలు ఎదురవుతుంటాయి. వాటి వెనుక ఏదో మేలు దాగి ఉంటుందన్న విషయాన్ని గుర్తెరిగితే జీవితం సాఫీగా సాగిపోతుంది.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 1 మార్చి 2024

గోసాయిచిట్కా ప్రకటనలేనా?

ఏ ఉత్పత్తికైనా ప్రచారం కావాలి. ప్రచారానికి ప్రకటనలివ్వాలి. ప్రకటనల్లో చెప్పేదంతా సంపూర్ణ సత్యమని ఎవరూ అనుకోరు కానీ, ప్రజల్ని మభ్యపెట్టేలా అసత్యాల్ని వ్యాప్తిలో పెడితేనే చిక్కు. మరీ ముఖ్యంగా, జీవితాలను ప్రభావితం చేసే ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై అసత్య వాణిజ్య ప్రకటనలు ప్రమాదకరం. పాపులర్ యోగాగురు బాబా రామ్‌దేవ్‌కు చెందిన 'పతంజలి ఆయుర్వేద్' సంస్థ ప్రకటనలు సరిగ్గా ఇలాగే 'తప్పుదోవ పట్టించేలా, అసత్యపూర్వకం'గా ఉన్నాయని దేశ సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. రకరకాల జబ్బులు నయమవుతాయంటున్న సదరు ఉత్పత్తుల ప్రకటనలపై తాత్కాలిక నిషేధం విధించింది. పైగా, 'దేశం మొత్తాన్నీ ఇలా ఓ సంస్థ మోసం చేస్తూ ఉంటే', కేంద్రం చోద్యం చూడడాన్ని సుప్రీమ్ కోర్ట్ తప్పుబట్టింది. అలాంటి ప్రచారం చేయరాదని ఉత్తర్వులిచ్చినా సరే ఉల్లంఘించినందుకు గాను సంస్థ ఎండీకి కోర్టు ధిక్కార నోటీసులివ్వడం విశేషం. స్థానిక ఉత్పత్తులతో విపణిలో బహుళ జాతి సంస్థలను మించాలని చూస్తున్న రామ్‌దేవ్ మాత్రం ఇదంతా ఆయుర్వేదంపై, తన మూలికా వ్యాపారంపై సాగుతున్న కుట్ర అని ఆరోపిస్తున్నారు.

టూత్‌పేస్ట్‌ల నుంచి ఆహార ఉత్పత్తులు, మందుల దాకా అన్నీ అందిస్తున్న పతంజలి సంస్థ ఆధునిక వైద్య విధానాలకూ, కోవిడ్ టీకాకరణకూ వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తోందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 2022లో కోర్టుకెక్కింది. ఇద్దరు జడ్జీల ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. కోవిడ్ వేళ అల్లోపతి వైద్యుల్ని తక్కువ చేసేందుకు రామ్‌దేవ్ ప్రయత్నించారు. ఆ వ్యవహార శైలిని 2022 ఆగస్టులో సుప్రీమ్ కోర్ట్ ప్రశ్నించింది. అసత్య ప్రకటనలు, తప్పుదోవ పట్టించేవాటిని తక్షణమే ఆపేయాలంటూ గత నవంబర్‌లో సుప్రీమ్ ఆదేశించింది. అప్పట్లోనే పతంజలి తరఫు వకీలు సైతం తమ ఉత్పత్తుల ప్రకటనకు సంబంధించి ఇకపై చట్టాన్ని ఉల్లంఘించబోమని కోర్టుకు విన్నవించారు. ఔషధ సామర్థ్యంపై మీడియాలో ప్రకటనలివ్వబోమని కూడా హామీ ఇచ్చారు కానీ కట్టుబడ లేదు.

2006లో ఆరంభమైన పతంజలి శరవేగంతో పైకి వచ్చింది. ప్రపంచమంతా కోవిడ్‌తో అతలాకుతలం అవుతున్నప్పుడు 2020 జూన్‌లో కోవిడ్‌కు మందు కనుక్కున్నామంటూ రామ్‌దేవ్ ప్రకటించారు. 'కరోనిల్, శ్వాసారి' మందుల్ని ఆవిష్కరించారు. అయితే, సంస్థ ఇచ్చిన పత్రాలన్నిటినీ క్షుణ్ణంగా సమీక్షించేంత వరకు సదరు ఉత్పత్తుల వాణిజ్య ప్రకటనల్ని ఆపేయాలంటూ 'ఆయుష్' మంత్రిత్వ శాఖ తేల్చిచెప్పింది. అయినా పతంజలి తన పంథా మానలేదు. సరికదా... కరోనా వేవ్‌లు కొనసాగుతుండగానే 2021 ఫిబ్రవరిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నియమానుసారం కోవిడ్ చికిత్సలో అండగా కరోనిల్ మందును వాడవచ్చని 'ఆయుష్' నుంచి ధ్రువీకరణ పత్రం వచ్చినట్టు అబద్ధమాడింది. కానీ, ఏ సాంప్రదాయిక ఔషధ సామర్థ్యాన్నీ తాము పరీక్షించనే లేదనీ, అసలు ధ్రువీకరించనే లేదనీ ఐరాస ఆరోగ్య సంస్థ ప్రకటించేసరికి బండారం బయటపడింది.

ఇదొక్కటే కాదు... పతంజలి చుట్టూ ఎప్పుడూ ఏదో ఒక వివాదమే. 2015లో దేశంలో మ్యాగీ నూడుల్స్‌పై రచ్చ రేగినప్పుడు భారత ఆహార భద్రత, నియంత్రణ సంస్థ ఆమోదమైనా లేకుండానే, పతంజలి ఆటా నూడుల్స్ మార్కెట్‌లోకి వచ్చాయి. ఆహార భద్రతా నియమాలను ఉల్లంఘించారంటూ ప్రభుత్వం ఆనక నోటీసిచ్చింది. అలాగే, 'దివ్యపుత్రజీవక్ బీజ్' వాడితే చాలు అబ్బాయే పుడతాడంటూ 2015లో మరో మందును మార్కెట్‌లోకి తేవడమూ వివాదమైంది. ఇక, 2016లో పతంజలి ఆమ్లా రసం వినియోగానికి పనికిరాదంటూ రక్షణ దళాల క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ దాన్ని అమ్మకాన్ని నిలిపేసింది. నిరుడు 'దివ్య దంత మంజన్'ను శాకాహార ఉత్పత్తిగా పేర్కొంటూ దానిలో ఒక జాతి చేపను వాడడమూ రగడయింది. పతంజలి వ్యవహారశైలిపై ప్రత్యర్థుల అభ్యంతరాలు చెప్పడం నిజమే కానీ, ప్రపంచ సంస్థలన్నీ కట్టగట్టుకొని దానిపై కుట్ర చేస్తున్నాయనే మాట అసంబద్ధం.

యోగాతో ఎయిడ్స్, క్యాన్సర్‌లను తగ్గించవచ్చంటూ 2006లోనే ప్రకటించిన రామ్‌దేవ్ వ్యాపార ప్రయాణం రెండు దశాబ్దాలవుతున్నా నేటికీ అనుమానాస్పదమే. రామ్‌దేవ్ మాటల్నే కాదు, పతంజలి ప్రకటనల్నీ ఆరోగ్యశాఖ కొట్టిపారేస్తున్నా సరే... అవే అసత్యాలు విస్తృత ప్రకటనలుగా వ్యాప్తిలో ఉండడం దురదృష్టం. ఏ ఔషధమైనా సరే ఔషధ రెగ్యులేటర్ల కఠిన పరీక్షల్లో పాసై, నిర్ణీత చికిత్సకు ఉపయోగమని ఆమోదం పొందడం అల్లోపతిలో గీటురాయి. అలాగని సంప్రదాయ ఔషధ విధానాలన్నిటినీ కొట్టిపారేయమని కాదు కానీ, పరీక్షకు నిల్చి ఫలితాలతో గెలిస్తేనే ప్రపంచంలో ప్రామాణికత. పతంజలి తన ఉత్పత్తుల టముకు ఎంత మోగిస్తున్నా, అధీకృత శాస్త్రీయ సంస్థలేవీ వాటికి ఆమోదముద్ర వేయలేదు. సాధారణ ఆరోగ్యం కోసమని స్పష్టంగా చెప్పే సంప్రదాయ మందుల్ని నమ్మకం మీద వాడవచ్చు కానీ, కరోనా లాంటి నిర్ణీత వ్యాధుల నివారణకు పరమౌషధం అన్నప్పుడు శాస్త్రీయ నిర్ధారణ పరీక్షలు, ఫలితాలు కీలకం.

అందులో వెనుకబడ్డ పతంజలి తీరా శాస్త్రీయ వైద్యవిధానాలపై అపనమ్మకం రేపుతోంది. సర్వరోగ నివారిణి తమదే అన్నట్టు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తే అనవసర ఆరోగ్య సంక్షోభమే. నకిలీ వైద్యులు, గోసాయిచిట్కాలతో ఇల్లు ఒళ్ళు గుల్లవుతాయి. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ (అభ్యంతరకర యాడ్స్) యాక్ట్–1954 లాంటివి ఎప్పటి నుంచో ఉన్నా, పకడ్బందీగా అమలు చేయడంలో నిర్లిప్తత నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు సుప్రీమ్ చేసిన వ్యాఖ్యలు కీలకమైనవి. అరచేతిలో ఆరోగ్య స్వర్గం చూపే ప్రకటనల పట్ల జనం అప్రమత్తంగా ఉండాలి. అలాంటి సంస్థలపైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. ఇక నైనా, బుద్ధి తెచ్చుకొని పతంజలి తీరు మార్చుకోవాలి. తలబొప్పి కట్టిన పాలకులు బాధ్యతల నిర్వహణలో చిత్తశుద్ధి చూపాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, తిథి: బ.షష్ఠి రా.3.14 వరకు, తదుపరి సప్తమి, నక్షత్రం: స్వాతి ఉ.9.16 వరకు, తదుపరి విశాఖ, వర్జ్యం: ప.3.11 నుండి 4.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.41 నుండి 9.28 వరకు తదుపరి ప.12.34 నుండి 1.21 వరకు, అమృతఘడియలు: రా.1.15 నుండి 2.56 వరకు.

సూర్యోదయం: 6.24
సూర్యాస్తమయం: 6.57
రాహుకాలం: ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం: ప.3.00 నుండి 4.30 వరకు

కలిసి నడుస్తోన్న భారత్!

విశ్లేషణ



మనోజ్ జోషీ

భౌగోళిక రాజకీయ స్థిరత్వంపై భాగస్వామ్య ఆసక్తి దృష్ట్యా ఈ ప్రాంత భద్రత విషయంలో భారతదేశం పెద్ద పాత్రనే పోషిస్తోంది. గత సంవత్సరం యూఏఈతో, ఫ్రాన్స్‌తో తన మొదటి త్రైపాక్షిక విన్యాసాలను భారత్ నిర్వహించింది. ప్రస్తుతం భారత నౌకాదళం వాయవ్య అరేబియా సముద్ర జలాల్లో అసాధారణంగా చురుకుగా ఉంది. హౌతీల హెచ్చరికలకు గురైన వాణిజ్య నౌకలకు రక్షణ కల్పిస్తోంది. అంతేకాదు, బహ్రెయిన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న అమెరికా నేతృత్వంలోని కంబైన్డ్ టాస్క్ ఫోర్స్‌లో భారతదేశం పూర్తి స్థాయి సభ్యదేశంగా మారింది. పశ్చిమాసియాలో ఈ విధమైన భారతదేశ ప్రయత్నాలు.. దేశ భద్రత, ఆర్థిక ప్రయోజనాల రీత్యా ముఖ్యమైన వ్యూహాత్మక అవకాశాలకు దారితీశాయి.

ఇటీవల భారతదేశ విదేశాంగ విధానం ఆసక్తికరమైన ఒక వైరుధ్యాన్ని కనబరిచింది. కేంద్ర ప్రభుత్వం తూర్పు వైపు చూడటం, తూర్పు దేశాలతో వ్యవహరించడం గురించి మాట్లాడుతోంది కానీ వాస్తవానికి అది పశ్చిమ దేశాలతోనే ఎక్కువగా ఉంది. ఆ వైరుధ్యం ఎలాగున్నా ప్రధానమంత్రి మోదీ స్వయంగా పశ్చిమాసియా దేశాలను ఆకర్షించడంలో అపారమైన సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టారు. ఈ కారణంగా.. ఇంధనం మీద, ప్రవాసులపైన ఆధారపడిన మన సంబంధాలు ఇప్పుడు రాజకీయ, ఆర్థిక, రక్షణపరమైన ప్రయోజనాలను పొందుతున్నాయి. వాస్తవానికి చైనా మాదిరిగా పశ్చిమాసియా ప్రాంతంలో పెట్టుబడులు పెట్టగల సామర్థ్యం భారతదేశానికి లేదు, అయితే ప్రవాస భారతీయులు, అమెరికా, ఇజ్రాయెల్, ఫ్రాన్స్‌లతో భాగస్వామ్యం భారత్‌కి ఆ దిశగా ఇతర ప్రత్యామ్నాయ ఎంపికలను కల్పిస్తోంది.

ఇజ్రాయెల్, ఇండియా–యూఏఈ, యు.ఎస్.లతో కూడిన ఐ2యూ2 గ్రూపింగ్‌లోనూ; ఇండియా, మధ్యప్రాచ్యం, యూరోప్ ఎకనామిక్ కారిడార్‌లోనూ భారతదేశ భాగస్వామ్యంలో ఈ చొరవ వ్యక్తమవుతోంది. మొదటిది ఇజ్రాయెల్, ఇండియా, యూఏఈ, అమెరికాలను కలుపుతూ ఒక రకమైన పాశ్చాత్య క్వాడ్‌గా పరిగణన పొందుతోంది. ఇక రెండోది యూఏఈ, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్‌ల నుంచి వెళుతున్న మల్టీమోడల్ ప్రాజెక్ట్ ద్వారా భారతదేశాన్ని యూరప్‌తో అనుసంధానించడానికి అమెరికా ముందుకు తెచ్చిన ప్రతిష్ఠాత్మకమైన కనెక్టివిటీ వెంచర్. 2014లో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ ఏడోసారి యూఏఈ పర్యటనకు ఈ నెల ప్రారంభంలో వెళ్లారు. అబుదాబీలో తొలి హిందూ దేవాలయాన్ని ప్రారంభించి, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేశారు. ఆ తర్వాత ఆయన ఖతార్‌కు వెళ్లారు. గూఢచర్యం ఆరోపణతో అక్కడ ఖైదీలుగా ఉన్న ఎనిమిది మంది భారతీయులకు ఖతార్ రాజరికపు క్షమాపణను పొందే క్రమంలో 2048 వరకు 78 బిలియన్ డాలర్ల విలువైన సహజ వాయువు దిగుమతి ఒప్పందాన్ని పొడిగించగలిగారు.

ఈ ప్రాంతంలో ముఖ్యమైన 'ప్లేయర్' అయిన చైనా తన ఆటను జాగ్రత్తగా ఆడుతోంది. గల్ఫ్ దేశాలు, పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య భారతదేశం తన స్థానాన్ని నిర్దేశించుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలోనే... చైనా ఇజ్రాయెల్ నుండి పక్కకు తొలిగిపోయింది. పైగా తటస్థ, సంభావ్య శాంతికర్తగా తనను తాను ప్రదర్శించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఈజిప్ట్, ఇరాన్ నుండి సౌదీ అరేబియా, ఒమన్ వరకు మొత్తం ప్రాంతాన్ని తన పెట్టుబడితో, ప్రాధాన్యంతో చుట్టుముడుతున్న చైనాకు పోటీదారుగా ఉద్భవించడానికి భారతదేశం ఇప్పుడు పావులు కదుపుతోంది.

ఇటీవలి కాలంలో యూఏఈ భారతదేశ రెండవ అతి పెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉద్భవించింది. 2022లో ఇరుపక్షాలు స్వేచ్ఛా



యు.ఎ.ఇ.లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన (ఫైల్ ఫొటో)

వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి. సంవత్సరంలో యూఏఈతో భారత వాణిజ్యం 16 శాతం పెరిగి 85 బిలియన్ డాలర్లకు చేరుకుంది. భారతదేశంతో ద్వైపాక్షిక మదుపు ఒప్పందం (బీఐటీ), స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) రెండింటిపై సంతకం చేసిన ఏకైక దేశం యూఏఈ. ఈ విధానంలో భాగంగా ఒక ప్రధాన ప్రయత్నం ఏమిటంటే, జెబెల్ అలీ ఫ్రీ ట్రేడ్ జోన్‌లో రిటైల్, వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్ సౌకర్యాల సృష్టి ద్వారా భారతీయ ఎగుమతుల్ని ప్రోత్సహించడం. భారత్ మార్ట్ అనే జాయింట్ వెంచర్‌తో ఇది లాజిస్టిక్స్, పోర్ట్ కార్యకలాపాలు, సముద్ర సేవలలో ప్రత్యేకత కలిగిన డీపీ వరల్డ్ అనే యూఏఈ కంపెనీతో ముడిపడి ఉంది.

భౌగోళిక రాజకీయ స్థిరత్వంపై భాగస్వామ్య ఆసక్తి దృష్ట్యా, ఈ ప్రాంత భద్రత విషయంలో భారతదేశం పెద్ద పాత్ర పోషిస్తోంది. గత సంవత్సరం యూఏఈతో, ఫ్రాన్స్‌తో తన మొదటి త్రైపాక్షిక విన్యాసాలను భారత్ నిర్వహించింది. ప్రస్తుతం భారత నౌకాదళం వాయవ్య అరేబియా సముద్రజలాల్లో అసాధారణంగా చురుకుగా ఉంది. హౌతీల హెచ్చరికలకు గురైన వాణిజ్య నౌకలకు రక్షణ కల్పిస్తోంది. బహ్రెయిన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న అమెరికా నేతృత్వంలోని కంబైన్డ్ టాస్క్ ఫోర్స్‌లో భారత్ పూర్తి స్థాయి సభ్యదేశంగా మారింది.

ఈ ప్రాంతంలో భారత్‌కు అవకాశాల కొరత లేదు. సౌదీ అరేబియా ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ వంటి పాలకులు భారత్‌కు తలుపులు తెరిచేశారు. అంతర్జాతీయ గోల్ఫ్ నుండి ప్రీమియర్ సాకర్ వరకు, భవిష్యత్ కొత్త నగరం నుండి ప్రపంచ విమానయాన సంస్థను నిర్మించడం వరకు ప్రతిదానిలో పెట్టుబడి పెట్టడానికి లేదా పెట్టుబడిని ప్రతిపాదించడానికి వారు ముందుకొచ్చారు. యూఏఈకి చెందిన అతి పెద్ద సావరిన్ వెల్త్ ఫండ్ భారతీయ మౌలిక సదుపాయాల కోసం 75 బిలియన్ డాలర్లకు పైగా మదుపు చేయడానికి కట్టుబడింది. సౌదీ కంపెనీలు 100 బిలియన్ డాలర్లను ఆఫర్ చేశాయి.

సంపన్న అరేబియా రాజ్యాలు రెండూ చమురును దాటి తమ ఆర్థిక ప్రణాళికల్ని ముందుకు తీసుకెళ్లే మార్గాల్ని భారత ఆర్థికవృద్ధిలో చూస్తున్నాయి. సౌదీ రాజు 'విజన్ 2030'... రెండు ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను నిర్వహించడానికి, సౌదీ వెల్త్ ఫండ్ అయిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కి పిలుపునిచ్చింది. అదిప్పుడు 718 బిలియన్ డాలర్ల వరకు చేరుకుంది. సౌదీలు తమ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యంతో ఉన్నారు. సాంకేతికత బదిలీపై, అభివృద్ధిపై షరతులు విధించిన చైనా కంపెనీలు తిరిగి సౌదీలకు అపూర్వ మైన ఒప్పందాల్ని అందించడానికి చైనా ఆర్థిక సమస్యలే ఒప్పించాయి.

ఈ పరిణామాలకు వెలుపలే మిగిలిన ఒక ప్రధాన దేశం ఇరాన్. అమెరికా ఆంక్షలే దీనికి కారణం. ఇష్టం ఉన్నా లేకున్నా పాకిస్తాన్, మధ్య ఆసియాకు సంబంధించి భారత్ లెక్కలలో ఇరాన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది భారతదేశానికి దగ్గరగా ఉన్న హైడ్రోకార్బన్ దేశం కూడా. చైనీయుల విషయానికొస్తే సౌదీ–ఇజ్రాయెల్‌కు సంబంధించి తమ ఇటీవలి ఎత్తుగడల విషయమై వారు పునరాలోచనలో పడినా, ఇప్పటికీ కొనసాగుతున్న సౌదీ–ఇరాన్ ఘర్షణ విషయమై మధ్యవర్తిత్వం నెరపటంలో వారు విజయవంతమయ్యారు.

చైనా తన పెట్టుబడులను ఈ ప్రాంతం అంతటా విస్తరించినప్పటికీ, ఇరాన్‌లో దాని వాగ్దానాలను అమలుపరచలేదు. యూఏఈ, సౌదీ అరేబియా (ఒక్కొక్కటి 8 బిలియన్ డాలర్లు), టర్కీయే (5.8 బిలియన్ డాలర్లు) ఇరాక్ (4.3 బిలియన్ డాలర్లు) కంటే 2013–16 కాలంలో 16 బిలియన్ డాలర్ల విలువైన చైనీస్ పెట్టుబడితో దాని పెద్ద లబ్ధిదారుగా పాకిస్తాన్ నిలిచింది. ఇరాన్‌కు 0.35 బిలియన్ డాలర్లే లభించాయి. సాంకేతికత, ఆయుధాల ఎగుమతి దన్నుగా ఉన్న చైనాతో పాటుగా ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టగల సామర్థ్యం భారత దేశానికి లేదు. కానీ తనకున్న అపారమైన వలస నైపుణ్యాలతో పాటు అమెరికా, ఇజ్రాయెల్, ఫ్రాన్స్‌లతో భాగస్వామ్యం ఇండియాకు ఇతర ప్రత్యామ్నాయాల ఎంపికలకు వీలు కల్పిస్తోంది.

ప్రస్తుతానికి, పశ్చిమాసియా ప్రాంత భౌగోళిక రాజకీయ భవిష్యత్తు ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంతో మసకబారిపోయి ఉంది. ఇజ్రాయెల్‌తో సంబంధాల్ని మామూలు స్థితికి తెచ్చే విధానం నుండి యూఏఈ వైదొలగనప్పటికీ, శాంతికై సౌదీలు ఇంకా వేచి చూస్తూనే ఉన్నారు. ఈలోగా ఇథియోపియా, ఇరాన్, ఈజిప్ట్‌లతో పాటు యూఏఈ, సౌదీ అరేబియా రెండూ విస్తరించిన బ్రిక్స్‌లో చేరిపోయాయి.

పశ్చిమాసియాలో ఈ విధమైన భారతదేశ ప్రయత్నాలు... దేశానికి భద్రత, ఆర్థిక ప్రయోజనాలలో ముఖ్యమైన వ్యూహాత్మక అవకాశాలను తెరవడానికి దారితీశాయి. అయితే ఇజ్రాయెల్–పాలస్తీనా వివాదం, చైనా ప్రాంతీయ ఆకాంక్షలు రేపిన అల్లకల్లోలం మధ్య న్యూఢిల్లీ జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది.

వ్యాసకర్త 'డిస్టింగ్విష్డ్ ఫెలో', అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

పారిపోకండి



చీకాకుల నుంచి బయటపడేందుకు నిజాయతీగా నేను చెప్పే మార్గం ఏమిటంటే – ఆ చీకాకులకు సంబంధం లేని, ఊహల్లో మిమ్మల్ని హాయిగా విహరింపజేసే పాటలను విననేవద్దని!

– నీనా ఉప్పల్, 'ఫూల్ మీ ట్వైస్' రచయిత్రి

ఇకనైనా విధిస్తారా?!



మణిపుర్‌లో ఒక సీనియర్ పోలీసాఫీసర్ కిడ్నాప్‌కు గురైతే, నిరసనగా కమెండోలు ఆయుధాలు పక్కనబెట్టారు. భద్రతా దళాలకే భద్రత లేక, 8 నెలలుగా శాంతి భద్రతలు కుప్పకూలిన రాష్ట్రంలో ఇకనైనా రాష్ట్రపతి పాలన పెడతారా? లేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలోనే రాష్ట్రపతి పాలన కావాలని కోరతారా?!

– సాగరికా ఘోష్, సీనియర్ జర్నలిస్ట్

నీటి 'కోత'



ముంబై ఇప్పుడు నీటి 'కోత'ను ఎదుర్కొంటోంది. అది కూడా ఎంతో ముఖ్యమైన 'వర్లీ సీ ఫేస్' ప్రాంత సమీపంలో! నీళ్ల ట్యాంకర్‌లతో సిటీని శుభ్రంగా కడిగించటం అనే పనికిమాలిన ఆలోచన చేసిన అసమర్థ సీఎం వల్ల ఈ కోత ఏర్పడింది. ట్యాంక్ ధర ఎంతో తెలుసా?!

– ఆదిత్య ఠాక్రే, శివసేన 'యువసేన' అధ్యక్షులు

ఇదీ రియాలిటీ!



ఊహించండి. విశ్వ విఖ్యాతి చెందిన, ఎంతో ఖరీదైన మిచెలిన్ స్టార్ రెస్టారెంట్‌లో అతి కష్టమ్మీద, మీ పలుకుబడి ఉపయోగించి సీటు సంపాదించి వెళ్లి కూర్చున్నాక, లోపల వంటగదిలో 'మాస్టర్ చెఫ్' కుకింగ్ షో షూట్‌లో మాస్టర్‌లు తగాదా పడుతుండటం వల్ల వెయిటర్ మీకు ఉడికీ ఉడకని పదార్థాలను వడ్డించినప్పుడు మీకెలా అనిపిస్తుంది?!

– రాయ్ చోప్రా, గూగుల్ యూత్ అడ్వైజర్

అడుగుతారా?



వివిధ ఛానళ్ల విలేఖరులు జామ్‌నగర్‌లో అంబానీ కుటుంబాన్ని ఇంటర్వ్యూ చేస్తున్నారు. ముఖేశ్ అంబానీ నడుపుతున్న న్యూస్ 18లో భారత ముస్లిమ్ వర్గంపై సాగుతున్న దాడి, ఆ ఛానల్ యాంకర్ల పాత్ర గురించి అడిగే ధైర్యం ఎవరైనా చేస్తే బాగుండు! డిబేట్లలో తమ స్టార్ యాంకర్ల పద్ధతి యజమానులైన అంబానీలకు ఒకేనా? లేక ఇది కూడా మేనేజ్‌మెంట్ వ్యూహంలో భాగమా?

– మహమ్మద్ జుబైర్, 'ఆల్ట్ న్యూస్' కో ఫౌండర్

ఓటర్లకు 'విజ్ఞప్తి'!!



"మీరు మాకు వ్యతిరేకంగా ఓటు వేయటానికి బయటికి వస్తే మేము మీ చర్మం ఒలిచి, ఎముకలు విరిచేస్తాం. మీ చేతులు నరికేస్తాం"– ఈ మాట అన్నది ఈడీ అధికారులపై దాడి చేసి పరారీలో ఉన్న టీఎంసీ నాయకుడు షేక్ షాజహాన్ కాదు. పశ్చిమ బెంగాల్‌లోని పంచాయితీ లెవల్ టీఎంసీ లీడర్ జ్యోతిలేశ్వర్ మండల్! హత్య చేసి ఎలా తప్పించుకోవచ్చో అతడికి బాగా తెలిసినట్లుంది.

– అభిజిత్ మజుందార్, చీఫ్ ఎడిటర్, 'ఇయర్‌షాట్.ఇన్'

ఒకటి చాలదా!!



1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పతనమైందన్న సంగతి మనం మరచిపోకూడదు. ఆ ఓటు ఎవరు వేశారు? గిరిధర్ గొమాంగ్ (కాంగ్రెస్) ఒడిశా సీఎం అయినప్పటికీ లోక్‌సభకు రాజీనామా చేయలేదు. ఆ సందేహాస్పద ఓటుతో 13 నెలల ప్రభుత్వం కుప్పకూలిపోయింది. ప్రతి ఓటూ ముఖ్యమైనదే!

– స్మితా ప్రకాష్, ఏషియన్ న్యూస్ ఇంటర్నేషనల్

ఇన్ బాక్స్

నిమిషం నిబంధన వద్దు

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యాశాఖ అధికారుల అనాలోచిత వైఖరి అసంఖ్యాక విద్యార్థులకు శాపంగా పరిణమిస్తోంది. ఏ రెండు గడియారాలూ ఒకే సమయం చూపవన్న వాస్తవం తెలిసి కూడా నిమిషం నిబంధనను ఇంటర్ అధికారులు అమలు పరచడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నది. 'ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించేది లేదు' అని అధికార్లు విధించిన నిబంధన విద్యార్థుల పాలిట శాపం అయ్యింది.

ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చ్ 19న పూర్తవుతాయి. మొదటి రోజు ఇంటర్ పరీక్షలో ఒక నిమిషం నిబంధన ప్రకారం ఆలస్యంగా రావడంతో 18 మంది విద్యార్థులు పరీక్షకు దూరమయ్యారు. రవాణా సదుపాయం సరిగ్గా లేక కొన్ని చోట్లా, సెంటర్లు దొరక్క మరికొన్ని చోట్లా విద్యార్థులు ఉరుకులు–పరుగులు పెట్టడం కనిపించింది. మాడ్గుల పల్లికి చెందిన ఓ విద్యార్థి బస్సు ఆలస్యమైనా పరుగున కేంద్రానికి చేరుకున్నాననీ అయినా... తనను అనుమతించ లేదని కన్నీళ్లు పెట్టుకున్నాడు. హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థినులు సెంటర్ వద్దే ఏడుస్తూ...'మమ్మల్ని లోనికి పంపండి' అని సీఎస్‌డీఓలను వేడుకోవడం కనిపించింది. నాగార్జున సాగర్ జూనియర్ కాలేజీ వద్ద కూడా ఐదుగురు విద్యార్థులకు ఈ నిబంధన పరీక్ష రాయనీయకుండా అడ్డంకిగా మారింది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పావని అనే విద్యార్థిని 9 నిమిషాలు ఆలస్యంగా రావడంతో పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. ఆమె దీనంగా రోదిస్తూ.. వెనుదిరగడం అక్కడి వారిని కలిచివేసింది. వికారాబాద్ జిల్లా లోనూ ఐదుగురు విద్యార్థులు ఆలస్యంగా వచ్చారంటూ... పరీక్షలకు అనుమతించలేదు.

ఇక ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మాంగూర్ల గ్రామానికి చెందిన టేకం శివకుమార్ అనే యువకుడైతే ఈ నిబంధన కారణంగా నిన్న (గురువారం) పరీక్ష రాయలేకపోయినందుకు బాధపడుతూ సాత్నాల ప్రాజెక్ట్ డ్యామ్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. నిమిషం నిబంధన విద్యార్థుల జీవితాలకు ఎంత హాని కలుగజేస్తుందో ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించి దాన్ని ఉపసంహరించాలి. లేకపోతే విద్యార్థుల భవిష్యత్ అంధకారమయం అవుతుంది.

– సభావట్ కళ్యాణ్, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి.
ఈ–మెయిల్: editpage@sakshi.com ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

ఇన్‌స్ట్రక్టర్లను ఆదుకోవాలి!

అభిప్రాయం



కనుకుంట్ల కృష్ణహరి

విద్యావ్యవస్థలో మార్పులు తేవడానికి తెచ్చిన విద్యాహక్కు చట్టం, నూతన విద్యా విధానాల లక్ష్యాలను పాలకులు పట్టించుకోకపోవడం వల్ల అటు విద్యార్థులూ, ఇటు ఇన్‌స్ట్రక్టర్లూ తీవ్రంగా నష్టపోతున్నారు. మూడు దశాబ్దాలకు పైగా కళా (ఆర్ట్), వృత్తి (క్రాఫ్ట్) విద్యలను విద్యార్థులకు దూరం చేశారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్యాహక్కు చట్టం 2009లో వచ్చింది. ఈ చట్టం పేర్కొన్న 'సమగ్ర శిక్ష' అందించేందుకు 2012 నుండి రెండు సార్లు ప్రభుత్వం ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించింది. కానీ వీరంతా శ్రమదోపిడీకి గురౌతూ దశాబ్దకాలంగా అవమానాలను భరిస్తున్నారు. గత ప్రభుత్వం ఎటూ పట్టించుకోలేదు. నూతన ప్రభుత్వమన్నా ఆర్ట్, క్రాఫ్ట్ విద్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. గత నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయ నియామకాల్లో ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులను నిర్లక్ష్యం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తున్నదని నిన్న విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ రుజువు చేస్తోంది. ఇప్పటికే దాదాపు 1700 పోస్టులు ఈ కేటగిరీలో ఖాళీగా ఉన్నాయి. అయినా ఒక్క పోస్టును కూడా భర్తీ చేస్తున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రస్తావించలేదు.

ప్రతీ పాఠశాలలో ఒకప్పుడు రంగస్థల వేదికలు ఉండేవి. విద్యార్థులు వార్షికోత్సవాలూ, జాతీయ పర్వదినాలు వంటి సందర్భాల్లో వీటి మీదే సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ వేదికలూ లేవు. అప్పట్లో ప్రతీ పాఠశాలలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్‌లను బోధించేందుకు ఉపా



ధ్యాయులను నియమించేవారు. కానీ ఈ పోస్టులను ఇప్పుడు దాదాపుగా మర్చిపోయారు. విద్యార్థి దశలోనే ఆర్ట్, వృత్తి విద్యలు అత్యంత అవసరమని 2009 విద్యాహక్కు చట్టం చెబుతోంది. భారతీయ సంప్రదాయ కళలతో పాటు నైపుణ్యాలను మెరుగుపరిచి 'మేకిన్ ఇండియా'కు ఊపిరిపోయాలని నూతన విద్యా విధానం కోరుతోంది. అయినప్పటికీ దీని అమలులో గత రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. 2012లో అప్పటి 'రాజీవ్ విద్యా మిషన్' కింద పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల (పీటీఐ) పేరుతో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లను విధుల్లోకి తీసుకున్నారు. కానీ వారిని ఫుల్‌టైమ్ ఉద్యోగులుగానే వాడుకుంటున్నారు.


కేంద్రం ఇచ్చే వేతనాలను సరిగా ఇవ్వక పోగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 40 శాతం వాటాను కూడా ఏనాడూ ఇవ్వలేదు. వేసవి సెలవులలో టెర్మినేట్ చేసి తిరిగి తీసుకోవడానికి నెలల తరబడి జాప్యం చేసి జీతాలు ఎగ్గొట్టింది ప్రభుత్వం. కరోనా సమయంలో 21 నెలల జీతాలు కేంద్రం ఇచ్చినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వమే నొక్కేసింది. వీరికి ఇచ్చే కేవలం రూ. 11,700 గౌరవ వేతనం ఇవ్వడానికి ప్రభుత్వం అష్టకష్టాలూ పెట్టింది.

దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన కళా, వృత్తి విద్యలకు ఇప్పటికైనా ప్రాణం పోయాలి. నిబంధనల ప్రకారం పదేళ్లుగా పనిచేస్తున్న ఇన్‌స్ట్రక్టర్లను రెగ్యులర్ చేయాలి. పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లుగా పని చేస్తున్న వారిని ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లుగా రెగ్యులర్ చేయాల్సిన అవసరం ఉంది.

వ్యాసకర్త ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు
మొబైల్: 94904 01653

మహనీయ చరితులు

భారతీయ తాత్త్విక చింతనా స్రవంతిని జీవ జలధారలచే పరిపుష్టం చేసిన మహనీయులు కొందరు చరిత్రలో ఒక సమూహంగా మనకు దర్శనమిస్తారు. వారి గురించి సంగ్రహంగా...



జ్యోతిర్మయం

1. **సప్తర్షులు:** వీరు ఏడుగురు ఏడు నక్షత్రాలుగా ఆకాశంలో ప్రకటమౌతున్నారు. అదే సప్తర్షి మండలం. వీరు ప్రతి మన్వంతరంలో మారుతుంటారు. ఇపుడు నడుస్తున్నది ఏడోదైన వైవస్వత మన్వంతరం. ఈ మన్వంతరంలో సప్తర్షులు: కశ్యపుడు, అత్రి, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, వసిష్ఠుడు, జమదగ్ని. సప్తర్షుల పేర్లు వివిధ గ్రంథాలలో స్వల్ప మార్పులతో కన్పిస్తాయి.

2. **పంచర్షులు:** వీరు ఐదుగురు. సానగు, సనాతన, అహభూన, ప్రత్న, సుపర్ణ. సప్తర్షుల, పంచర్షుల ప్రస్తావన వేదాల్లో ఉన్నది. వీరందరూ గోత్ర ఋషులుగా ప్రసిద్ధులు.

3. **నవనాథులు:** వీరు తొమ్మండుగురు. దత్తాత్రేయ సంప్రదాయాన్ని వ్యాప్తి చేసినవారు. వీరి పేర్లు మచ్ఛేంద్రనాథ్, గోరఖ్‌నాథ్, జలంధర్ నాథ్, కనీఫ్‌నాథ్, గహినీనాథ్, నగేష్‌నాథ్, చర్పత్‌నాథ్, భర్తరీనాథ్, రేవణనాథ్.

4. **మహాసిద్ధులు:** వీరు 84 మంది. బౌద్ధంలో 'మహాముద్ర' అనే తాంత్రిక సంప్రదాయం ఒకటి ఉన్నది. మొదటగా ఆ సంప్రదాయాన్ని నెలకొల్పి వ్యాప్తి చేసినవారు వీరు. వీరిని మహాసిద్ధులని పిలుస్తారు. వీరు భారతదేశంలో క్రీ.శ. 8–12 శతాబ్దాల మధ్య జీవించారు. వీరిలో కొందరి పేర్లు విరూప, సరహా, నరోపా, నిర్గుణపా. వీరిలో యోగిని మణిభద్ర, యోగిని భద్ర మేఖల వంటి స్త్రీలూ ఉన్నారు. వీరందరి గురించిన సమాచారం కీత్‌డౌన్ రాసిన 'మాస్టర్స్ ఆఫ్ మహాముద్ర' అనే ఆంగ్ల గ్రంథంలో చూడవచ్చు.

5. **నాయన్మార్లు:** వీరు 63 మంది. శివభక్తులు. వీరి గురించి చెప్పేదే పెరియ పురాణం. తమిళ దేశంలో శివాలయాలు దర్శిస్తూ భక్తి పాటలు పాడుతూ సంచరించారు. వీరి కాలం క్రీ.శ. 6–9 మధ్య. సుందరర్, అప్పర్, సంబంధర్ వీరిలో ముఖ్యులు.

6. **ఆళ్వార్లు:** వీరు పన్నిద్దరు. అనగా పన్నెండుగురు. విష్ణు భక్తులు. వీరు పాడిన పాటలు పాశురాలు. అవి నాలుగు వేలు. నాలాయిరంగా ప్రసిద్ధం. నమ్మాళ్వార్, ఆండాళ్ వీరిలో ముఖ్యులు.

నాయన్మార్లు, ఆళ్వారులు దేశంలో భక్తి పరిమళాన్ని గుబాళింపచేశారు.

– దీవి సుబ్బారావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

నేడు సాగర్ నుంచి ఏపీకి 3 టీఎంసీలు

సాక్షి, హైదరాబాద్: నాగార్జునసాగర్ జలాశయం నుంచి కుడికాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాల కోసం శుక్రవారం ఉదయం 11 గంటలకు 3 టీఎంసీల జలాలను కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) విడుదల చేయనుంది. శ్రీశైలం, సాగర్‌ల నుంచి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై ఫిబ్రవరి 1న నిర్వహించిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నీళ్లను ఏపీకి విడుదల చేయనున్నారు. కుడికాల్వ హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేస్తామని, నీటి పరిమాణాన్ని కొలిచేందుకు పాత గేజ్ సిస్టమ్‌నే వాడనున్నట్టు కేఆర్ఎంబీ తెలిపింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధికారుల సమక్షంలో ప్రతి గంటకూ గేజ్ రీడింగ్స్‌ను రికార్డు చేస్తామని పేర్కొంది.

తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
టూరిజం హౌస్, 3-5-891, హిమాయత్‌నగర్, హైదరాబాద్.

No.TSTDC/Fin/IA/2024-25 తేది: 01-03-2024

2024-25 ఆర్థిక సంవత్సరానికి TSTDC ఇంటర్నల్ ఆడిట్ కోసం ప్రముఖ మరియు అనుభవం గల చార్టర్డ్ అకౌంటెంట్ సంస్థల నుండి EOI కోరబడుతోంది. తదుపరి వివరాల కోసం www.tourism.telangana.gov.in కు లాగాన్ కావలెను.

సం/- జనరల్ మేనేజర్ (ఫైనాన్స్), TSTDC, హైదరాబాద్

DIPR RO No.11101-PP/CL/Advt/1/2023-24, Dt.29.02.2024

ట్రాన్స్‌కోలో రూ.191 కోట్ల విలువైన పనుల రద్దు

సాక్షి, హైదరాబాద్: కొత్త సబ్ స్టేషన్లు, లైన్ల నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన పరిపాలనపరమైన అనుమతులను రద్దు చేస్తూ ట్రాన్స్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఏడు పనుల మొత్తం విలువ రూ.191.06 కోట్లు కావడం గమనార్హం. ఇప్పటికే ఉన్న సబ్ స్టేషన్లు, లైన్ల ద్వారా ఆయా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు సదుపాయం ఉందని, ఈ నేపథ్యంలో ఈ పనులను చేపట్టాల్సిన అవసరం లేదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

भारत सरकार GOVERNMENT OF INDIA
परमाणु ऊर्जा विभाग DEPARTMENT OF ATOMIC ENERGY
भारी पानी संयंत्र (मणुगूरु) HEAVY WATER PLANT (MANUGURU)
निविदा सूचना TENDER NOTICE

भारत के राष्ट्रपति के लिए और उनकी ओर से महाप्रबंधक, भारी पानी संयंत्र (मणुगूरु), द्वारा निम्नलिखित कार्य के लिए मुहरबंद निविदाएं आमंत्रित की जाती हैं। For and on behalf of President of India, General Manager, HWPM invites online item rate / percentage rate / Lumpsum bids on two / three bid system for following work(s)

NIT. No.: **HWPM/E-P/NIT/1080kW-RW/2024**, Name of the work: **Complete rewinding of 6.6 kV, 1080 kW, 990 RPM, 3 phase Induction Motor's Stator,** Estimated Cost: **Rs. 19,76,000/,** Earnest Money: **Rs. 39,520/-**, Period of completion : **4 Months,** Date of online availability of E-tender for view and download : **From 01.03.2024 (10:00 Hrs) to 15.03.2024 (16:00 Hrs).** Last date & time for online submission of bid: **16:00 Hrs of 15.03.2024;** Date and time of technical bid opening **On 21.03.2024** after **14:30** Hrs.

The bid forms and other details can be obtained from the website **https//eprocure/gov.in/eprocure/app.**

विस्तृत एनआईटी के लिए कृपया **www.hwb.gov.in** देखें The press notice is also available on **www.hwb.gov.in**

Sd/-
(निविदा आमंत्रित प्रधिकारी के हस्ताक्षर)
(Signature of Tender inviting authority)

HWPM/Adm/CB/N 7/10/2024/171 Dt. 29/02/2024

పరీక్షకు ఆలస్యం.. ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

- సాత్నాల ప్రాజెక్టులో దూకిన శివకుమార్
- 'ఎగ్జామ్ మిస్సయ్యాను.. నన్ను క్షమించు' అని తండ్రిని ఉద్దేశిస్తూ సూసైడ్ నోట్
- ఆదిలాబాద్ జిల్లా మాంగూర్లలో విషాద ఘటన



జైనథ్: పరీక్షకు ఆలస్యం కావడంతో ఆవేదన చెందిన ఇంటర్ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. 'జీవితంలో మొదటిసారి ఎగ్జామ్ మిస్సయ్యాను. క్షమించు నాన్నా..'అంటూ లేఖ రాసి సాత్నాల ప్రాజెక్టులో దూకాడు. గురువారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలో ఈ విషాద ఘటన జరిగింది. పోలీసులు, గ్రామస్తులు వెల్లడించిన వివరాల మేరకు..

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం మాంగుర్ల గ్రామానికి చెందిన టేకం రాము, పంచపుల దంపతుల రెండో కుమారుడు శివకుమార్ (16). ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఇంటర్ సీఈసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం మొదటి పరీక్ష ఉండగా.. ఉదయం 8.30గంటలకు గ్రామం నుంచి ఆటోలో ఆదిలాబాద్‌కు బయల్దేరాడు. మధ్యలో ఉండగా ఆలస్యం అవుతోందని ఆవేదన చెందాడు. ఆ సమయంలో ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఓ పరిచయమున్న వ్యక్తి ద్విచక్రవాహనంపై ఎక్కాడు. ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్‌చౌక్ వద్దకు చేరుకునే సరికే.. సమయం 9 గంటలు దాటిపోయింది. అక్కడే దిగిపోయిన శివకుమార్.. టీఎస్‌టీడబ్ల్యూ కాలేజీలోని పరీక్ష కేంద్రానికి వెళ్లాల్సి ఉంది. కానీ ఆలస్యం కావడంతో పరీక్షకు రానివ్వరని దిగులు చెందాడు. ఆటో ఎక్కి స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. గ్రామ సమీపంలోని సాత్నాల ప్రాజెక్టు వద్ద ఆటో దిగాడు. సూసైడ్ నోట్ రాసి, దానితోపాటు చేతి వాచీ, పెన్ను, పర్సు వంటివి ఒడ్డుపై ఉంచి ప్రాజెక్టులో దూకేశాడు. కాసేపటికి దీన్ని గమనించిన స్థానికులు.. పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా మధ్యాహ్నం సమయంలో శివకుమార్ మృతదేహం లభ్యమైంది. ''నాన్నా నన్ను క్షమించు.. నాకోసం ఎంతో చేశావు.. నీ కోసం ఏమీ చేయలేక పోతున్నాను.. జీవితంలో మొదటిసారి ఎగ్జామ్ మిస్ అయ్యాను..''అని శివకుమార్ సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. పరీక్షకు ఆలస్యంగా వెళ్తే రానివ్వరనే ఆందోళనతో శివకుమార్ ఆత్మహత్య చేసుకున్నట్టుగా కుటుంబీకులు ఫిర్యాదులో పేర్కొన్నారు.



రిజిస్ట్రేషన్ల శాఖలో ఏఐ వినియోగం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా రిజిస్ట్రేషన్ల శాఖలో మానవ ప్రమేయం లేకుండా కృత్రిమ మేథ (ఏఐ) వినియోగాన్ని ప్రారంభించింది. ప్రజల వ్యక్తిగత సమాచారం, ఆధార్, వేలిముద్రలు, క్యూఆర్ కోడ్‌లన్నీ రహస్యంగా ఉండేలా ఈ సాంకేతికతను అమలు చేస్తోంది. ప్రజల సమాచారం బయట వ్యక్తులకు తెలిసిపోతోందన్న విమర్శల నేపథ్యంలో ఈ విధానానికి శ్రీకారం చుట్టింది. రిజిస్ట్రేషన్లకు వినియోగించే ఆధార్, వేలిముద్రలు, క్యూఆర్ కోడ్‌లు అక్రమార్కులకు దొరక్కుండా ఏఐ సాంకేతికతతో జాగ్రత్తలు తీసుకుంటోంది. అయితే ఒరిజినల్ డాక్యుమెంట్లపై ఇవేవీ కనిపించవని, రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్, సర్వర్లలోనే ఈ వివరాలన్నీ ఉంటాయని రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు చెబుతున్నారు.

- రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. మొత్తం 4,55,536 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోగా.. 4,42,451 పరీక్షకు హాజరయ్యారని, 13,085 మంది గైర్హాజరయ్యారని తెలిపింది.

भारतीय खाद्य निगम | భారత ఆహార సంస్థ

ప్రాంతీయ కార్యాలయం,3వ అంతస్తు, HACA భవన్, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్ - 500004, ఫోన్‌నం.040-23422330, ఇ-మెయిల్ gmtg.fci@gov.in, mgrcontg.fci@gov.in

No.E 243083 RO TL-01/0011/1/2023-CONT-ROTL తేది 28.02.2024

GeM పోర్టల్ ద్వారా ఇ-టెండర్ల కొరకు పిలుపు

FSD పెద్దపల్లి వద్ద డిస్టర్బ్ HTC నియామకం కొరకు FCI, RO, హైదరాబాద్ టెండరు జారీ చేసినది. మరిన్ని వివరాలకు GeM పోర్టల్ (https://gem.gov.in)మరియు FCI వెబ్‌సైట్ (fci.gov.in)ద్వారా సంప్రదించండి.

మహాప్రబంధక (క్షేత్ర) / జనరల్ మేనేజర్ (రీజియన్)

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ

CTN No.: 33/SE/Tenders/2023-24 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** తేది : 28.02.2024

దిగువ తెలిపిన ఒక పని కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి: పని పేరు : నల్గొండ జిల్లాలో జిల్లా స్థాయి నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణం. అంచనా మొత్తము : రూ.2000.00 లక్షలు. టెండరుదారులు టెండరు షెడ్యూల్సును పైన తెలిపిన పనుల కోసం ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో 29.02.2024 రా.08.00 గం. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది : 06.03.2024 సా.4.00 గం.వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), రీజనల్ ఆఫీస్, నల్గొండ

DIPR RO No.2856-DP/CL/Advt/1/2023-24, Dt : 29.02.2024

తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాద్
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

టెండరు నోటీస్ నం. SE/TSEWIDC/HYD/NIT/1417 to 1430/2023-24 తేది : 26.02.2024 (1వ & 5వ పిలుపు)

దిగువ తెలిపిన వాటి కోసం అర్హత గల కాంట్రాక్టర్లందరి నుండి టెండర్లు కోరబడుచున్నవి: తెలంగాణ రాష్ట్రంలో సివిల్ పనుల నిర్మాణం (అకడమిక్ బిల్డింగ్, ODC (W), కమ్యూనిటీ హాల్, మహిళా విశ్వవిద్యాలయంలోని IT & PG బ్లాక్‌కు, OUలోని టాయిలెట్ బ్లాక్‌కు పెయింటింగ్ (14 నం.లు) (రూ.8.00 నుండి రూ.610.00 లక్షలు). ఆన్‌లైన్‌లో బిడ్ల దాఖలుకు మరియు స్వీకరణకు చివరి తేది : 11.03.2024 న సా.4.00 గం. వరకు. గమనిక : GO Ms.No.94 of Transport, Roads & Buildings (R.1) Dept. dt. 16.04.08 ప్రకారం అనగా స్టీల్ & సిమెంట్ కోసం మాత్రమే ధర సర్దుబాటు వర్తిస్తుంది. పూర్తి వివరాల కోసం https://tender.telangana.gov.in లో చూడవచ్చును లేదా సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, TSEWIDC, 3వ బ్లాక్, 4వ అంతస్తు, రాజీవ్ విద్యా మిషన్ బిల్డింగ్, SCERT కాంపౌండ్, E-సేవ ఎదురుగా, LB స్టేడియం, హైదరాబాద్ గారిని స్వయంగా సంప్రదించగలరు. ఫోన్ నం. 29565991.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TSEWIDC, హైదరాబాద్

DIPR RO No.11104-PP/CL/Advt/1/2023-24, Dt: 29.02.2024

కమిషనర్, పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్

DSC – 2024 ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల పరిధిలో సెకండరీ గ్రేడ్ టీచర్ కేటగిరీలో ప్రైమరీ లెవల్‌లో స్కూల్ అసిస్టెంట్స్, సెకండరీ గ్రేడ్ టీచర్స్, లాంగ్వేజ్ పండిట్స్ & ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మరియు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మరియు స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో అప్పర్ ప్రైమరీ/ సెకండరీ లెవల్‌లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ నియామకం కొరకు నోటిఫికేషన్

నోటిఫికేషన్ నం. 24/RC-1/TRT/DSC/2024 తేది: 29.02.2024

1) G.O.Ms. No.96, ఫైనాన్స్ (HRM-VII) శాఖ, తేది: 25.08.2023 ప్రకారం ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలలో వివిధ కేటగిరీలు అనగా SAలు, SGTలు, LPలు & PETలు క్రింద (5089) టీచర్ పోస్టుల యొక్క టీచింగ్ పోస్టులను భర్తీ చేయుటకు అనుమతించినది. తదుపరిగా, G.O.Ms. No.25 పాఠశాల విద్య (Ser.II) శాఖ, తేది: 05.09.2023 ప్రకారం ప్రభుత్వం, టీచర్స్ (స్కీమ్ ఆఫ్ సెలక్షన్) రూల్స్, 2023 పోస్టుల కొరకు తెలంగాణ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కొరకు నియమాలు జారీ చేసింది.
2) ఆ ప్రకారం, కమిషనర్, పాఠశాల విద్యా శాఖ, తెలంగాణ, హైదరాబాద్ వారు పై (5089) టీచర్ పోస్టుల కొరకు DSC - 2023 నోటిఫికేషన్ నం.20/RC-1/TRT/DSC/2023 తేది: 06.09.2023 జారీ చేసారు.
3) G.O.Ms. No.27 ఫైనాన్స్ (HRM.VII) శాఖ, తేది: 26.02.2024 ప్రకారం ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రభుత్వము మరియు స్థానిక సంస్థల పాఠశాలలలో వివిధ కేటగిరీల క్రింద (4957) డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయుటకు కూడా అనుమతించినది మరియు G.O.Ms. No.26, ఫైనాన్స్ (HRM.VII) శాఖ, తేది: 26.02.2024 ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వము మరియు స్థానిక సంస్థల పాఠశాలలలో ప్రైమరీ లెవల్‌లో (796) స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మరియు అప్పర్ ప్రైమరీ/ సెకండరీ లెవల్‌లో (220) స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ DSC - 2024 కొరకు మొత్తం (11062) డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులు భర్తీ చేయుటకు కూడా అనుమతించినది.
4) పై దాని దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం (5089) ఖాళీల కొరకు DSC - 2023 నోటిఫికేషన్ నం.20/RC-1/DSC/TRT/2023 తేది: 06.09.2023 యొక్క టీచర్ రిక్రూట్‌మెంట్‌ను రద్దు చేయుటకు నిర్ణయించినది. ఆ ప్రకారం, సమగ్రమైన ఫ్రెష్ నోటిఫికేషన్ జారీ చేయుటకు సదరు నోటిఫికేషన్ ఇందుమూలంగా రద్దు చేయడమైనది.
5) పై నోటిఫికేషన్‌కు ప్రతిస్పందనగా దరఖాస్తు చేసిన అభ్యర్థులందరికీ, వారి దరఖాస్తులు ఫ్రెష్ నోటిఫికేషన్‌లో ఆటోమేటిక్‌గా క్యారీఫార్వర్డ్ చేయబడతాయని ఇందుమూలంగా తెలియజేయడమైనది. వారు మరలా దరఖాస్తు చేయనవసరం లేదు.
6) తదుపరిగా, G.O.Ms. No.1, పాఠశాల విద్య (Ser.III) శాఖ, తేది: 28.02.2024 ప్రకారం ప్రభుత్వం, టీచర్స్ (స్కీమ్ ఆఫ్ సెలక్షన్) రూల్స్, 2023 యొక్క పోస్టుల కొరకు తెలంగాణ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కొరకు G.O.Ms. No.25, పాఠశాల విద్య (Ser.II) శాఖ తేది: 05.09.2023లో జారీ చేసిన నియమాలకు సవరణ ఉత్తర్వులు జారీ చేసినది. ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల పరిధిలో ప్రైమరీ లెవల్‌లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మరియు అప్పర్ ప్రైమరీ/ సెకండరీ లెవల్‌లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పోస్టులకు తెలంగాణ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (స్కీమ్ ఆఫ్ సెలక్షన్ రూల్స్, 2024) కొరకు G.O.Ms. No.4, పాఠశాల విద్య (Ser.III) శాఖ, తేది: 28.02.2024 జారీ చేసినది.
7) పై ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా, అన్ని కేటగిరీలలో (11062) పోస్టుల కొరకు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ – 2024 ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలలో ప్రైమరీ లెవల్‌లో SAలు, SGTలు, LPలు, PETలు మరియు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు మరియు అప్పర్ ప్రైమరీ/ సెకండరీ లెవల్‌లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పోస్టుల నియామకానికి 04.03.2024 నుండి 02.04.2024 వరకు వెబ్‌సైట్ (https://schooledu.telangana.gov.in)లో లభించే నిర్దిష్ట దరఖాస్తు ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి.
8) నియామకం కొరకు జిల్లాల వారీగా ప్రకటించిన టీచర్ పోస్టులు అనుబంధంలో ఇవ్వబడినవి.
9) దరఖాస్తుదారులు ఫీజు చెల్లింపు మరియు దరఖాస్తు దాఖలు చేయుటకు ముందు "Information bulletin" జాగ్రత్తగా గమనించవలసిందిగా మరియు ఈ నియామకం కొరకు వారి అర్హత గురించి సంతృప్తి చెందవలసిందిగా కోరబడుచున్నారు. ఇన్ఫర్మేషన్ బులెటిన్ 04.03.2024 నుండి వెబ్‌సైట్ (https://schooledu.telangana.gov.in)లో లభిస్తుంది. దానిని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
10) **(ఎ) ఫీజు** – దరఖాస్తు ప్రాసెసింగ్ మరియు వ్రాతపరీక్ష నిమిత్తం ప్రతీ ఉద్యోగం కోసం రూ.1000/- చెల్లించవలెను. బహుళ ఉద్యోగాల కోసం హాజరయ్యేందుకు ఉద్దేశిస్తున్న అభ్యర్థులు ప్రతీ ఉద్యోగానికి విడిగా రూ.1000/- చెల్లించాలి మరియు దరఖాస్తు చేస్తున్న ప్రతీ ఉద్యోగం కోసం విడిగా దరఖాస్తు దాఖలు చేయవలెను.
(బి) ఫీజు చెల్లింపు విధానం – ఫీజు క్రెడిట్ కార్డ్/ డెబిట్ కార్డ్/ వెబ్‌సైట్ https://schooledu.telangana.gov.inలో ఏర్పాటు చేయబడే పేమెంట్ గేట్‌వే ద్వారా నెట్ బ్యాంకింగ్ సర్వీస్ ఉపయోగిస్తూ **04.03.2024** నుండి **02.04.2024** వరకు ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చును మరియు **04.03.2024** నుండి **03.04.2024** వరకు దరఖాస్తును దాఖలు చేయవచ్చును.
11) దరఖాస్తు దాఖలు కోసం వరుస క్రమ విధానం వెబ్‌సైట్ (https://schooledu.telangana.gov.in)లోని యూజర్ గైడ్‌లో ఆన్‌లైన్‌లో ఇవ్వబడును. అవి **04.03.2024** నుండి లభిస్తాయి. ప్రతీ జిల్లాలో ఉద్యోగం, కమ్యూనిటీ మరియు మాధ్యమం వారీగా ఖాళీలు వెబ్‌సైట్ (https://schooledu.telangana.gov.in)లో **04.03.2024**న లభిస్తాయి.
12) **వయస్సు :** i) అభ్యర్థి వయసు కనీసం 18 సంవత్సరాలు మరియు గరిష్టంగా 46 సంవత్సరాలు కలిగి ఉండాలి. సదరు వయసు **01/07/2023** నాటికి లెక్కించబడుతుంది. (రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లోని రూల్ 12(1) (a)(v))
ii) **వయస్సు సడలింపు:** పైన నిర్దేశించబడిన గరిష్ట వయో పరిమితి దిగువ తెలిపిన వారికి సడలింపు ఉంటుంది.

క్ర.సం.	అభ్యర్థి కేటగిరీ	వయోపరిమితి సడలింపు
1	తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు	రెగ్యులర్ సర్వీస్ ప్రాతిపదికన 5 సంవత్సరాల వరకు
2	మాజీ సైనికోద్యోగులు	సాయుధ దళాలలో 3 సంవత్సరాల సర్వీసులు అందించినవారు
3	SC/ST/BCs & EWS	5 సంవత్సరాలు
4	దివ్యాంగులు	10 సంవత్సరాలు

13) **విద్యార్హతలు:** ఉద్యోగం – వారీగా విద్యార్హతలు **"ఇన్ఫర్మేషన్ బులెటిన్"**లో ఇవ్వబడినవి.
14) (ఎ) వ్రాత పరీక్ష దిగువ తెలిపిన జిల్లాలలోని కేంద్రాల వద్ద కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (CBRT) ద్వారా **"ఆన్‌లైన్"**లో నిర్వహించబడును.
1) మహబూబ్‌నగర్, 2) రంగారెడ్డి, 3) హైదరాబాద్, 4) మెదక్, 5) నిజామాబాద్, 6) ఆదిలాబాద్, 7) కరీంనగర్, 8) వరంగల్, 9) ఖమ్మం, 10) నల్గొండ మరియు 11) సంగారెడ్డి
(బి) అభ్యర్థులు వారి పరీక్షా కేంద్రాల ప్రాధాన్యతా క్రమాన్ని వారి దరఖాస్తులో పొందుపరచవచ్చును. అయితే, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను కేటాయించడం అనేది నిర్దిష్ట తేదీన కేంద్రాల కెపాసిటీ మరియు లభ్యతపై ఆధారపడి ఉంటుంది.
15) **వ్రాతపరీక్ష షెడ్యూలు** – పరీక్ష తేదీలు తరువాత తెలియజేయబడును.
16) ప్రతీ ఉద్యోగ కేటగిరీ కోసం అర్హతా ప్రమాణాల వివరాలు రిజర్వేషన్ స్ట్రక్చర్ మరియు సిలబస్ నియమాలు మొ॥వి **"ఇన్ఫర్మేషన్ బులెటిన్"**లో ఇవ్వబడినవి.

అనుబంధం
జిల్లావారీగా ఖాళీల స్థితి DSC - 2024

క్ర. సం.	జిల్లా	స్కూల్ అసిస్టెంట్	లాంగ్వేజ్ పండిట్	ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్	సెకండరీ గ్రేడ్ టీచర్	మొత్తం (కాలమ్ 3+4+5+6)	స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేటర్స్)	సెకండరీ గ్రేడ్ టీచర్ (స్పెషల్ ఎడ్యుకేటర్స్)	మొత్తం (కాలమ్ 8+9)	పూర్తి మొత్తం (కాలమ్ 7+10)
1	**2**	**3**	**4**	**5**	**6**	**7**	**8**	**9**	**10**	**11**
1	అదిలాబాద్	74	14	2	209	299	6	19	25	324
2	భద్రాద్రి కొత్తగూడెం	129	10	1	268	408	8	31	39	447
3	హనుమకొండ	73	5	7	81	166	4	17	21	187
4	హైదరాబాద్	158	113	31	537	839	6	33	39	878
5	జగిత్యాల	99	39	8	161	307	5	22	27	334
6	జనగామ	50	21	7	118	196	5	20	25	221
7	జయశంకర్	41	20	7	152	220	4	13	17	237
8	జోగులాంబ గద్వాల	35	28	8	80	151	4	17	21	172
9	కామారెడ్డి	121	15	5	318	459	11	36	47	506
10	కరీంనగర్	86	18	7	114	225	5	15	20	245
11	ఖమ్మం	176	18	10	334	538	8	29	37	575
12	కుమరంభీం ఆసిఫాబాద్	62	25	2	234	323	3	15	18	341
13	మహబూబాబాద్	71	19	2	264	356	5	20	25	381
14	మహబూబ్‌నగర్	38	24	8	146	216	7	20	27	243
15	మంచిర్యాల	70	16	3	176	265	5	18	23	288
16	మెదక్	92	30	1	156	279	9	22	31	310
17	మేడ్చల్ మల్కాజ్‌గిరి	26	8	1	51	86	3	20	23	109
18	ములుగు	33	16	1	125	175	3	14	17	192
19	నాగర్‌కర్నూల్	70	18	2	141	231	13	41	54	285
20	నల్గొండ	128	28	6	383	545	13	47	60	605
21	నారాయణపేట్	73	23	1	161	258	5	16	21	279
22	నిర్మల్	70	4	4	236	314	5	23	28	342
23	నిజామాబాద్	124	23	9	403	559	11	31	42	601
24	పెద్దపల్లి	49	5	1	21	76	5	12	17	93
25	రాజన్న సిరిసిల్ల	56	12	4	67	139	3	9	12	151
26	రంగారెడ్డి	61	30	6	226	323	10	46	56	379
27	సంగారెడ్డి	92	24	6	385	507	9	35	44	551
28	సిద్దిపేట్	77	24	8	167	276	8	27	35	311
29	సూర్యాపేట	86	23	5	224	338	11	37	48	386
30	వికారాబాద్	102	23	5	195	325	6	28	34	359
31	వనపర్తి	57	9	6	56	128	5	19	24	152
32	వరంగల్	66	21	6	182	275	5	21	26	301
33	యాదాద్రి భువనగిరి	84	21	2	137	244	10	23	33	277
	పూర్తి మొత్తం	**2629**	**727**	**182**	**6508**	**10046**	**220**	**796**	**1016**	**11062**

DIPR RO No.11111-PP/CL/Advt/1/2023-24, Dt. 29.02.2024 సం/- కమిషనర్, పాఠశాల విద్యాశాఖ

24 సీట్లకు నేనెందుకు?

- పవన్‌కు ముద్రగడ లేఖ
- 80 సీట్లు, రెండేళ్ల సీఎం పదవి అడిగే సాహసం చేయలేరా?



సాక్షి ప్రతినిధి, కాకినాడ: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయాలు ఆయన చేతుల్లో ఉండవని, ఎన్నోచోట్ల పర్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుందని మాజీ మంత్రి, కాపు నేత ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. జనసేన పోటీ చేసే 24 సీట్ల కోసం తన అవసరం రాకూడదని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఈ మేరకు పవన్‌కు రాసిన లేఖను గురువారం కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని తన నివాసంలో ముద్రగడ మీడియాకు విడుదల చేశారు. • కాపు జాతి కోరిక మేరకు నా గతం, బాధలు, అవమానాలు, ఆశయాలు, కోరికలు అన్నీ మరచిపోయి మీతో కలసి ప్రయాణం చేయడానికి సిద్ధపడితే నా వద్దకు వస్తానని మాటిచ్చి రాలేకపోయారు. మీరు పవర్ షేరింగ్ కోసం ప్రయత్నం చేసి 80 అసెంబ్లీ సీట్లు, ముందుగా రెండేళ్ల ముఖ్యమంత్రిగా చేయమని కోరి ఉండాల్సింది. ఆ సాహసం మీరు చేయలేకపోవడం బాధాకరం. మీరు తీసుకున్న 24 సీట్ల కోసం నా అవసరం రాదు, రాకూడదని కోరుకుంటున్నా. • చంద్ర బాబు జైలులో ఉన్నప్పుడు టీడీపీ క్యాడర్ మొత్తం బయటకు రావడానికి భయపడి ఇళ్లకే పరిమితమైతే మీరు జైలుకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడం సామాన్య విషయం కాదు. చరిత్ర తిరగరాసినట్టైంది. • నేను 40 ఏళ్ల రాజకీయ జీవితంలో డబ్బులు కోరుకోలేదు. పదవుల కోసం పెద్ద నాయకుల గుమ్మాల వద్ద పడిగాపులు కాయలేదు. మీలా గ్లామర్ ఉన్నవాడిని కాకపోవడంతో మీ దృష్టిలో నేను లాస్ట్ గ్రేడ్ వ్యక్తిగా, తుప్పు పట్టిన ఇనుములా మిగిలిపోయా. అందువల్లే నావద్దకు వస్తానని మాటిచ్చి కూడా మీరు రాలేదని భావిస్తున్నా.

రేపు పంచాయతీరాజ్ సంఘటన్ అభియాన్ సమావేశం

సాక్షి, హైదరాబాద్: గత పాలనలో సర్పంచులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్ అన్నారు. ఆయన గురువారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ దీనిపై ఈనెల 2న పంచాయతీరాజ్ సంఘటన్ అభియాన్ సమావేశాన్ని శంషాబాద్ మల్లిక కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. 33 జిల్లాల నుంచి స్థానిక సంస్థల నేతలతోపాటు జాతీయ నాయకులు హాజరవుతారని చెప్పారు.

విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలి

డిప్యూటీ సీఎంకు కృష్ణయ్య విజ్ఞప్తి



డిప్యూటీ సీఎం భట్టికి వినతిపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

కాచిగూడ (హైదరాబాద్): తెలంగాణలోని 20 లక్షల మంది విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు రూ.5వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, టి.రాజ్‌కుమార్, సుధాకర్, అంజి, ఉదయ్, మధు, శివ, రఘుపతి, రాకేష్‌లతో గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి విద్యార్థుల ఫీజు బకాయిలపై చర్చలు జరిపారు.

డాక్టర్ సూర్యపవన్‌రెడ్డికి పీసీ ఇండియన్ అచీవర్స్ అవార్డ్

సాక్షి, హైదరాబాద్: ప్రముఖ వైద్యుడు కోమటిరెడ్డి సూర్యపవన్‌రెడ్డి ప్రతిష్టాత్మకమైన పీసీ ఇండియన్ అచీవర్స్ అవార్డును అందుకున్నారు. దేశంలో విద్య, వైద్యం, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగాల్లో విశేష సేవలందించిన వారిని ప్రోత్సహించేందుకు 'పవర్ కారిడార్ నేషనల్ మేగజైన్'ఈ అవార్డును అందిస్తుంది. ఈ సందర్భంగా ఢిల్లీలోని హయత్ రిజెన్సీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నుంచి సూర్యపవన్‌రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. టైప్-1 చక్కెర వ్యాధి నిర్మూలనలో 23 ఏళ్లుగా విశేష వైద్యసేవలందిస్తూ.. లక్షలాది చక్కెర వ్యాధిగ్రస్తులకు కొత్త జీవితాన్ని అందించినందుకు సూర్యపవన్‌రెడ్డికి ఈ అవార్డు అందజేశారు. డాక్టర్ కోమటిరెడ్డి సూర్యపవన్.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్న కుమారుడే.

అనుబంధం - I
తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ

19 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీస్) 2043 వేలం

మొత్తం	:	రూ.1000.00 కోట్లు
జారీ ధర	:	ప్రతి రూ.10,000.00 లకు రూ.10,000.00
కరెన్సీ	:	19 సంవత్సరాలు
రుణ దరఖాస్తు స్వీకరణ వ్యవధి	:	మొత్తం అందిన వెంటనే నోటీసు లేకుండా 05.03.2024న వ్యాపార వేళల తరువాత తక్షణమే ముగుస్తుంది.

పైన తెలిపిన రుణానికి తెలంగాణ ప్రభుత్వం సబ్‌స్క్రిప్షన్లను అభ్యర్థిస్తోంది. పూర్తి వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు ముంబై నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును.

కె. రామకృష్ణా రావు
స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్

DIPR RO No.2859-DP/CL/Advt/1/2023-24, Dt: 29.02.2024

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయతీరాజ్
(గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం యొక్క సంస్థ)
రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500030

గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలలో శిక్షణ మరియు పరిశోధన కోసం దేశంలోనే అత్యున్నత సంస్థ NIRDPR. "నిరంతర శిక్షణ మరియు ఇ-ఎనేబుల్‌మెంట్ ద్వారా ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బై స్ట్రెంతెనింగ్ పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ (TISPRI)" ప్రాజెక్టు క్రింద కాంట్రాక్ట్ ప్రాతిపదికన వీడియోగ్రాఫర్ కోసం NIRDPR వద్దగల CPRDP&SSD (సెంటర్ ఫర్ పంచాయతీరాజ్, డీసెంట్రలైజ్డ్ ప్లానింగ్ అండ్ సోషల్ సర్వీస్ డెలివరీ) డివిజన్ మానవ వనరులను అన్వేషిస్తోంది.

క్ర.సం.	ఉద్యోగం పేరు	ఉద్యోగాల సంఖ్య	రెమ్యునరేషన్
1	వీడియోగ్రాఫర్	1	రూ.55,000/- నెలకు

జాబ్ ప్రొఫైల్, ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు మరియు ఇతర వివరాలకు దర్శించండి: **http://career.nirdpr.in/**


ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది: **16/03/2024**

Advt.No.04/2024
File No: NIRDPR/CPRDPSSD/ProjectStaff/001/Kathiresan/2021-22/PartFile
Comp.No.13735

సం/-
అసిస్టెంట్ డైరెక్టర్
అడ్మినిస్ట్రేషన్ (సెక్షన్-I)



చండ ప్రచండ మార్తాండ!



సౌరజ్వాలల ప్రభావం భూమి దిశగా విస్తరిస్తున్న ఊహా చిత్రం


శివమెత్తిన సూరీడు

- 25వ సౌరచక్రంలో ఉచ్ఛ దశ
- జూన్ ముగిసేలోపే 'సోలార్ మాగ్జిమమ్'
- మహామచ్చ 'ఏఆర్3590' ఆవిర్భావం
- భూమికేసి చూస్తూ 3 ఆగ్రహ జ్వాలలు
- ముమ్ముందు కరోనల్ మాస్ ఎజెక్షన్స్ ముప్పు
- ఖగోళ శాస్త్రవేత్తల్లో ఆందోళన

భగభగలాడే భానుడిపై ఓ నల్ల మచ్చ తొలిసారి ఈ నెల 18న కనిపించింది. భయం పుట్టించేలా అది నేరుగా భూమికేసి కసిగా చూస్తోంది. వారం రోజుల క్రితం తన నోట్లోంచి భూమి వైపు మూడు సౌరజ్వాలల్ని కక్కింది. దాంతో హై ఫ్రీక్వెన్సీ రేడియో కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగింది. అదృష్టవశాత్తు కరోనల్ మాస్ ఎజెక్షన్స్ లేకపోవటంతో పెద్దగా నష్టం సంభవించలేదు. తర్వాత ఫిబ్రవరి 24–26 తేదీల మధ్యకాలంలో కేవలం రెండు రోజుల్లోనే ఆ మచ్చ అమాంతంగా 25 శాతం పెరిగింది. తొమ్మిది భూగోళాలకంటే పెద్ద మచ్చ అది. 2019లో మొదలైన ప్రస్తుత 25వ సౌరచక్రంలో సూర్యుడిపై ఏర్పడిన అతిపెద్ద మచ్చ ఇదే. దీనికి ఏఆర్3590 అని పేరుపెట్టారు. ఏఆర్ అంటే యాక్టివ్ రీజియన్. క్రియాశీల ప్రాంతం అని అర్థం. సూర్యుడిపై నల్ల మచ్చలు మామూలే. అయితే భూమికి పొంచి వున్న ముప్పు దృష్ట్యా ఈ సౌరమచ్చపై ఖగోళ శాస్త్రవేత్తలు ఓ కన్నేశారు. సౌరజ్వాలలకు పుట్టినిల్లయిన ఈ మచ్చలు అంతరిక్ష వాతావరణం, సౌరవ్యవస్థలోని గ్రహాలపై ప్రభావం చూపుతాయి. సూర్యుడి ఉపరితలంపై భారీ వైశాల్యంలో ఏర్పడే ఈ మచ్చల అయస్కాంత క్షేత్రం భూ అయస్కాంత క్షేత్రం కంటే 2,500 రెట్లు శక్తిమంతమైంది. సూర్యుడు అంతర్గతంగా క్రియాశీలంగా ఉన్నచోట ఈ సౌరమచ్చలు ఏర్పడతాయి. అక్కడి పరిసరాలతో పోలిస్తే ఈ మచ్చ ఉష్ణోగ్రత తక్కువ. మచ్చలో 3,600 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇక మచ్చల సంఖ్య 11 ఏళ్ల సౌరచక్రాన్ని అనుసరించి మారుతుంది. సౌర చక్రంలో ఇప్పుడు మనం ముప్పు ముంగిట ఉన్నాం. గణించడం ఆరంభమయ్యాక ప్రస్తుతం 25వ సౌరచక్ర ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సౌర చక్రం భూమికి అనర్థాలు, చిక్కులు తెచ్చిపెడుతుందేమోనని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల సూర్యుడిపై మచ్చలు తరచూ ఏర్పడటం, వాటి సైజు పెరగడం, తీవ్ర సౌర తుపాన్లు చూస్తుంటే సూర్యుడు తన 11 ఏళ్ల సౌరచక్రంలో ఉచ్ఛ స్థితిలో ఉన్నాడని, మహోగ్ర విస్ఫోట దశను సమీపిస్తున్నాడని తెలుస్తోంది. తాము గతంలో ఊహించిన దాని కంటే చాలా ముందుగానే అంటే 2024 జూలైలోపే 'చండ మార్తాండ'(సోలార్ మాగ్జిమమ్/సౌర గరిష్ఠం) దశ దాపురిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. భూమిపై ఇది ఏ ఉత్పాతాలకు దారితీస్తుందో, ఏ ఉపద్రవాలు తెచ్చిపెడుతుందోనని కలవరపడుతున్నారు. ఈ ఉగ్ర రూపం అనంతరం సూర్యుడు మళ్లీ నెమ్మదిస్తాడు. సోలార్ మాగ్జిమమ్ దశ ముగిసిందనేది అది పూర్తయిన ఆరు నెలలకుగాని ఖగోళవేత్తలు గుర్తించలేరు.

ఏఆర్3590తో ప్రమాదమే!

సూర్యుడు లోలోపల ప్రజ్వలిస్తాడు. తన ఉపరితలంపై కొన్ని చోట్ల అకస్మాత్తుగా విస్ఫోటిస్తాడు. అప్పుడు ఆయా ప్రాంతాల నుంచి ఒక్కసారిగా హెచ్చు మొత్తంలో విద్యుదయస్కాంత వికిరణం విడుదలవుతుంది. వీటినే సౌరజ్వాలలు (సోలార్ ఫ్లేర్స్) అంటాం. ఇవి సూర్యుడి ఉపరితలంపై అత్యంత ప్రకాశవంతంగా కనిపిస్తాయి. తీవ్రత ఆధారంగా 'సోలార్ ఫ్లేర్స్'ను X, M, C, B, A అంటూ అవరోహణ క్రమంలో 5 రకాలుగా వర్గీకరించారు. వీటిలో X రకం ఫ్లేర్స్ మహా శక్తిమంతం, భూమికి హానికరం. సౌరమచ్చ ఏఆర్3590 ఈ నెల 21న రెండు X రకం సౌరజ్వాలలను వెదజల్లింది. 22న X 6.3 తీవ్రతతో సౌరజ్వాలను వదిలింది. ఈ మచ్చలోని అస్థిర బీటా–గామా–డెల్టా అయస్కాంత క్షేత్రంలో మరిన్ని X రకం సౌరజ్వాలలకు కావాల్సిన శక్తి ఉండవచ్చని, మరో X రకం మహా సౌరజ్వాల కోసం అది శక్తిని సమీకరిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కరోనల్ మాస్ ఎజెక్షన్స్ రూపంలో ముప్పు తొలగిపోలేదని హెచ్చరిస్తున్నారు.



సౌరచక్రంలో అయస్కాంత ధ్రువాల మార్పిడి

సూర్యుడిలో 11 ఏళ్లకోసారి సౌరచక్రం తిరుగుతుంది. ఈ కాలచక్ర మధ్యంలో సౌరక్రియ గరిష్ఠ స్థితిని సంతరించుకునే 'సోలార్ మాగ్జిమమ్' దశ సందర్భంగా సూర్యుడి అయస్కాంత క్షేత్రం దాని అయస్కాంత ధ్రువాలను తారుమారు చేస్తుంది. అలా ఉత్తర అయస్కాంత ధ్రువం కాస్తా దక్షిణ అయస్కాంత ధ్రువంగా మారిపోతుంది. ఈ మార్పిడి జరిగేవరకు సూర్యుడు అంతకంతకూ ఉత్తేజితమవుతాడు. అనుక్షణం క్రియాశీలమవుతాడు. సౌరమచ్చలు, జ్వాలలు, సీఎంఈలు పుట్టుకొస్తాయి. ఈ ప్రక్రియ తర్వాత సూర్యుడు నెమ్మదిస్తాడు. మెల్ల గా సౌర కనిష్ఠ/సోలార్ మినిమమ్ దశకు చేరతాడు. ఇదొక చక్రం.

కరోనల్ మాస్ ఎజెక్షన్స్

'కరోనా' అనేది సౌర ధూళికణాలతో (ప్లాస్మా) నిండిన సూర్యుడి అతి బాహ్య పొర. X, M రకాల సౌర ప్రజ్వలనాలు కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సీఎంఈ)కు కారణమవుతాయి. కరోనా నుంచి ప్లాస్మా, విద్యుదయస్కాంత వికిరణం భారీగా విడుదలై భూ అయస్కాంత క్షేత్రంలోకి చొరబడి దుష్ప్రభావం చూపుతాయి. 'నార్తర్న్ లైట్స్'గా పిలిచే 'అరోరాలు' సాధారణంగా ధ్రువాల వద్దనే కనిపిస్తాయి. కానీ సీఎంఈల వల్ల తలెత్తే భూ అయస్కాంత తుపాన్లు భూమధ్యరేఖ వద్ద 'అరోరా'లను సృష్టిస్తాయి. 1989 మార్చిలో భూమిని తాకిన ఓ కరోనల్ మాస్ ఎజెక్షన్ వల్ల కెనడాలోని క్యూబెక్ ప్రావిన్స్ అంతటా 9 గంటలపాటు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలి 60 లక్షల మంది ఇబ్బందిపడ్డారు. కరోనల్ మాస్ ఎజెక్షన్స్ వేళల్లో ఆవేశిత శక్తి కణాలు అతి వేగంగా ప్రయాణిస్తాయి. వీటి వల్ల పవర్ గ్రిడ్స్ కుప్పకూలతాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తగలబడతాయి. జీపీఎస్ నేవిగేషన్ వ్యవస్థలు అస్తవ్యస్తమై నౌకలు, విమానాల రాకపోకలు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థలు స్తంభిస్తాయి. టెలిఫోన్, కంప్యూటర్, కమ్యూనికేషన్, ఇంధన పంపిణీ–పైపులైన్ వ్యవస్థలు పాడవుతాయి. ఆ సమయాల్లో సౌరతుపాను గండం గడిచేదాకా కృత్రిమ శాటిలైట్లను స్విచాఫ్ చేస్తారు. లేకపోతే అవి మాడిపోయి భూమిపై పడతాయి. లక్షల కోట్ల ఆస్తినష్టం జరుగుతుంది. వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) బయటకు రారు. X, M రకాల సౌర ప్రజ్వలనాల కారణంగా భూవాతావరణంలో రేడియో తరంగాలు ప్రయాణించే 'దిగువ అయనోస్ఫియర్'లో ఎలక్ట్రాన్ల సాంద్రత తీవ్రమవుతుంది. దాంతో రేడియో తరంగాల శక్తి క్షీణించి అవి పై పొరల్లోకి ప్రయాణించలేవు. సూర్యకాంతి 8 నిమిషాల్లో భూమిని చేరుతుంది. సోలార్ ఫ్లేర్స్ నుంచి వచ్చే సౌరధార్మికత అదే వేగంతో భూమిని తాకుతుంది. కరోనల్ మాస్ ఎజెక్షన్స్ ఫలితంగా వందల కోట్ల టన్నుల కరోనల్ ప్లాస్మా వెదజల్లబడుతుంది. సీఎంఈ వేగం సెకనుకు 250 కిలోమీటర్ల నుంచి 3 వేల కిలోమీటర్ల వరకు ఉంటుంది. వేగవంతమైన కరోనల్ మాస్ ఎజెక్షన్ 15–18 గంటల్లో భూమిని చేరుతుంది.

అతి పెద్ద సౌర తుపాను!

1860లో సోలార్ మాగ్జిమమ్ దశకు కొన్ని నెలల ముందు 1859 సెప్టెంబరులో ఓ సౌర తుపాను సంభవించింది. చరిత్రలో రికార్డయిన అతి పెద్ద సౌర తుపాను ఇదే. 1859 ఆగస్టులో సూర్యబింబంలో నల్లమచ్చల సంఖ్య పెరగడం ఖగోళ శాస్త్రవేత్తలు ఆసక్తిగా తిలకించారు. లండన్‌లోని ఔత్సాహిక వీక్షకుడు రిచర్డ్ కారింగ్టన్ వీరిలో ఒకరు. 1859 సెప్టెంబర్ ఒకటిన సౌరమచ్చల్ని ఆయన చిత్రీకరిస్తుండగా అకస్మాత్తుగా తెల్లటి కాంతి తళుక్కున మెరిసింది. అది 5 నిమిషాలు అలాగే ఉంది. నిజానికి అది కరోనల్ మాస్ ఎజెక్షన్. ఈ ఘటనకు ఆయన గౌరవార్థం 'కారింగ్టన్ ఈవెంట్' అని పేరు పెట్టారు. ఆ కరోనల్ మాస్ ఎజెక్షన్ 17.6 గంటల్లో భూమిని చేరుకుంది. కారింగ్టన్ ఈవెంట్ తర్వాత మర్నాడు జియోమాగ్నెటిక్ తుపాను ధాటికి టెలిగ్రాఫ్ వ్యవస్థలు మొరాయించాయి. కొన్ని చోట్ల టెలిగ్రాఫ్ లైన్లపై టెక్నీషియన్లు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. కొన్నిచోట్ల టెలిగ్రాఫ్ సాధన సంపత్తి దగ్ధమైంది. నాటి 'కారింగ్టన్ ఈవెంట్'కు కారణమైన నలమచ్చతో పోలిస్తే నేటి సౌర మచ్చ పరిమాణం 60 శాతంగా ఉంది. సూర్యగ్రహణాన్ని వీక్షించడానికి వాడే సురక్షిత కళ్లద్దాలు ఉంటే ఈ మచ్చను నేరుగా చూడొచ్చు.

– జమ్ముల శ్రీకాంత్



రష్యన్లనుద్దేశించి ప్రసంగిస్తున్న పుతిన్

మరింత జోక్యంతో అణు యుద్ధమే

ఉక్రెయిన్‌కు అండగా సైన్యాలను పంపించొద్దు • పశ్చిమ దేశాలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరిక

మాస్కో: ఉక్రెయిన్‌లోని లక్ష్యాలను సాధించే వరకు తమ యుద్ధం కొనసాగుతుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ కుండబద్దలు కొట్టారు. ఉక్రెయిన్‌కు అండగా సైన్యాలను పంపించడం ద్వారా మరింత లోతుగా జోక్యం చేసుకోవాలని చూస్తే అణు యుద్ధం తప్పదని పశ్చిమ దేశాలను ఆయన హెచ్చరించారు. వచ్చే నెల్లో దేశాధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికల్లో పుతిన్ విజయం ఇప్పటికే ఖరారైంది. ఎన్నికలను పురస్కరించుకుని గురువారం ఆయన దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. యుద్ధంలో పుతిన్ విజయం యూరప్‌లో తీవ్ర విపరిణామాలకు దారి తీస్తుందని, దీనిని నివారించేందుకు నాటో దేశాలు ఉక్రెయిన్‌లోకి ప్రత్యక్షంగా బలగాలను పంపించే అవకాశాలు సైతం ఉన్నాయంటూ ఫ్రాన్సు అధ్యక్షుడు మాక్రాన్ ఇటీవల చేసిన హెచ్చరికలపై ఆయన పైవిధంగా స్పందించినట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. 'గతంలో మన దేశంలోకి సైన్యాన్ని పంపించిన వారికి ఎలాంటి గతి పట్టిందో మనకు తెలుసు. మళ్లీ అటువంటిదే జరిగితే ఈసారి పరిణామాలు మరింత దారుణంగా ఉంటాయి. మన వద్ద కూడా పశ్చిమదేశాల్లోని లక్ష్యాలను చేరగల ఆయుధాలున్న సంగతిని వాళ్లు గుర్తుంచుకోవాలి. ఆ దేశాలు చేస్తున్న ప్రకటనలు ప్రపంచాన్ని భయపెడుతున్నట్లుగా అగుపిస్తోంది. ఇవన్నీ నిజమైన అణు సంఘర్షణ ముప్పును మరింతగా పెంచుతున్నాయి. దానర్థం మానవ నాగరికత విధ్వంసం. యుద్ధంతో ఎదురయ్యే పెను సవాళ్లు, అణు యుద్ధం తాలూకా పరిణామాలు వాళ్లకు అర్థం కావా?' అని పుతిన్ ప్రశ్నించారు. 'దేశం పూర్తిస్థాయి అణు యుద్ధ సన్నద్ధతతో ఉంది. ఎంతో శక్తివంతమైన నూతన ఆయుధాలను సైన్యం మోహరించింది. వాటిలో కొన్నిటిని ఇప్పటికే ఉక్రెయిన్ యుద్ధక్షేత్రంలో ప్రయోగించి చూసింది' అని చెబుతూ ఆయన శక్తివంతమైన బురెవెస్ట్‌నిక్ అణు క్రూయిజ్ క్షిపణి వంటి వాటిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నాటో దేశాలపై రష్యా దాడి చేసే ప్రమాదముందంటూ పశ్చిమదేశాలు చేస్తున్న ప్రకటనలను భ్రమలుగా అధ్యక్షుడు పుతిన్ కొట్టిపారేశారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పైకి భారీగా సైన్యాన్ని పంపించినప్పటి నుంచి పుతిన్ అణు ముప్పుపై పశ్చిమ దేశాలను పలుమార్లు హెచ్చరించిన విషయం తెలిసిందే.

గాజాలో ఘోరం

- ఆహార ట్రక్కులపై ఎగబడిన పాలస్తీనియన్లు
- వారిపై ఇజ్రాయెల్ కాల్పుల మోత
- 100 మందికిపైగా దుర్మరణం
- 760 మందికి గాయాలు

రఫా: యుద్ధంలో సర్వం కోల్పోయి ఉండటానికి ఇల్లు, తింటానికి తిండి లేక అంతర్జాతీయ సాయం కోసం పొట్టచేతబట్టుకుని అర్థిస్తున్న అభాగ్యులపైకి ఇజ్రాయెల్ తుపాకీ గుళ్ల వర్షం కురిపించింది. గురువారం పశ్చిమ గాజాలో ఇజ్రాయెల్ జరిపిన ఈ అమానవీయ దారుణ దాడి ఘటనలో 100 మందికిపైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 66 మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. 760కిపైగా గాయపడ్డారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. మానవత్వాన్ని కాలరాస్తూ హమాస్–ఇజ్రాయెల్ యుద్ధం జరుగుతున్న తీరును తాజా ఘటన మరోసారి కళ్లకు కట్టింది. పశ్చిమ గాజాలోని షేక్ అజ్లీన్ ప్రాంతంలోని హరౌన్ అల్ రషీద్‌వీధి ఈ రక్తపుటేళ్లకు సాక్షీభూతమైంది. తాజాగా దాడితో ఇప్పటివరకు ఇజ్రాయెల్ భూతల, గగనతల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియన్ల సంఖ్య 30,000 దాటింది. క్షతగాత్రుల సంఖ్య 70,457 దాటేసింది.

మృతదేహాలు గాడిదలపై..

ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం.. రోజుల తరబడి సరైన తిండిలేక అలమటించిపోతున్న పాలస్తీనియన్లకు పంచేందుకు ఆహార పొట్లాలు, సరుకు నిండిన ట్రక్కులు అల్ రషీద్ వీధికొచ్చాయి. అప్పటికే వందలాదిగా అక్కడ వేచి ఉన్న పాలస్తీనియన్లు ట్రక్కుల చుట్టూ గుమికూడారు. ఇజ్రాయెల్ సైన్యం పర్యవేక్షణలో ట్రక్కుల నుంచి ఆహార పంపిణీ జరగాల్సి ఉంది. అయితే క్యూ వరసల్లో నిల్చున్న వ్యక్తులను కాదని చాలా మంది ట్రక్కులపైకి ఎగబడి గోధుమ పిండి, క్యాన్లలో ప్యాక్ చేసిన ఆహారాన్ని లూటీ చేశారు. దీంతో పరిస్థితి అదుపు తప్పి గందరగోళం నెలకొంది. తోపులాట, తొక్కిసలాట జరిగాయి. వారించబోయిన ఇజ్రాయెల్ సైనికులపై వారు దాడికి పాల్పడ్డారని వార్తలొచ్చాయి. '' పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఇజ్రాయెల్ బలగాలు పాలస్తీనియన్లపైకి తుపాకీ గుళ్లవర్షం కురిపించాయి. జనం పిట్టల్లా రాలి పడ్డారు. ఎక్కడ చూసినా మృతదేహాలే. మృతదేహాలు, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించేందుకు సరిపడా అంబులెన్సులు మా దగ్గర లేవు. విధిలేక గాడిదలపై, గాడిద బండ్లపై మృతదేహాలు, గాయపడిన వారిని తరలించాం'' అని కమల్ అద్వాన్ ఆస్పత్రిలో అంబులెన్స్ సేవల అధికారి ఫరేస్ అఫానా చెప్పారు. లూటీ నుంచి తప్పించుకునేందుకు ట్రక్కులు ముందుకు కదలడంతో వాటి కింద పడి కొందరు మరణించారని వార్తలొచ్చాయి.



పశ్చిమగాజాలో పాలస్తీనియన్లు సహాయక ట్రక్కులను చుట్టుముట్టిన వీడియో దృశ్యం

మళ్లీ మళ్లీ కాల్పులు

ఘటన వివరాలను ప్రత్యక్ష సాక్షి, క్షతగాత్రుడు కమెల్ అబూ నహేల్ చెప్పారు. 'రెండు నెలలుగా పశుగ్రాసం తిని బతుకుతున్నాం. రాత్రిపూట ఆ వీధిలో ఆహారం పంచుతున్నారంటే వెళ్లాం. వందల మందిపై కాల్పులు జరిపారు. తప్పించుకునేందుకు కార్ల కింద దాక్కున్నాం. కాల్పులు ఆగిపోయాక మళ్లీ ట్రక్కుల దగ్గరకు పరుగెత్తాం. ఇజ్రాయెల్ సైనికులు మళ్లీ కాల్పులు జరిపారు. నా కాలికి బుల్లెట్ తగలడంతో కింద పడ్డా. అప్పటికే ముందుకు కదలిన ట్రక్కు నా కాలిని ఛిద్రంచేసింది' అని నహేల్ చెప్పారు.

టీఎంసీ నేత షాజహాన్ అరెస్ట్

- 10 రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించిన కోర్టు
- అతడి ఆగడాలపై దర్యాప్తు జరపనున్న సీబీఐ



బసీర్హాట్ కోర్టుకు షాజహాన్‌ను తీసుకొచ్చిన పోలీసులు

బసీర్హాట్(పశ్చిమబెంగాల్): లైంగిక దాడులు, భూ దందా వంటి పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ నేత షాజహాన్ షేక్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. అతడి ఆగడాలపై స్థానిక మహిళలు చేపట్టిన ఆందోళనలు హింసాత్మక రూపం దాల్చడం, ఈ మొత్తం వ్యవహారం అధికార ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధానికి దారి తీసిన విషయం తెలిసిందే. నార్త్ 24 పరగణాల జిల్లా మినాఖాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బమన్‌పుకూర్‌లోని ఓ ఇంట్లో ఉన్న షాజహాన్‌ను గురువారం వేకువజామున అదుపులోకి తీసుకున్నట్లు అదనపు డీజీపీ సుప్రతీమ్ సర్కార్ చెప్పారు. మరికొందరితో కలిసి షాజహాన్ ఆ ఇంట్లో గత 55 రోజులుగా దాక్కున్నాడని ఆయన తెలిపారు. ఉదయం 10.40 గంటల సమయంలో బసీర్హాత్ కోర్టులో హాజరుపరచగా కోర్టు అతడిని 10 రోజుల పోలీస్ కస్టడీకి పంపించిందని అన్నారు. కేవలం రెండు నిమిషాల్లోనే విచారణ ముగిసింది. ఆ వెంటనే కోల్‌కతాలోని పోలీస్ ప్రధాన కార్యాలయానికి తరలించారు. ఈ కేసు విచారణ జరుపుతున్న సీబీఐ అక్కడే అతడిని ప్రశ్నిస్తుందని ఏడీజీపీ సర్కార్ చెప్పారు.

జనవరి 5 నుంచి అజ్ఞాతంలోకి..

రేషన్ కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా జనవరి 5వ తేదీన షాజహాన్ షేక్ ఇంటికి వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)అధికారులపై దాదాపు వెయ్యి మంది మద్దతుదారులు దాడికి దిగారు. ఘటనకు సంబంధించి నజాత్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన రెండు కేసుల్లో అతడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. జనవరి 5 ఘటన అనంతరం షాజహాన్ కనిపించకుండాపోయాడు. సందేశ్‌ఖలీ ప్రాంతంలో తిరుగులేని నేతగా దశాబ్దకాలంగా షాజహాన్ చెలామణీ అవుతున్నాడు. షాజహాన్, అతడి అనుచరులపై భూ దందా, గ్యాంగ్ రేప్ వంటి ఆరోపణలపై 100కు పైగా కేసులున్నాయి.

ఆరేళ్లపాటు బహిష్కరణ

పోలీసులు అరెస్ట్ చేసిన షాజహాన్ షేక్‌ను ఆరేళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు అధికార టీఎంసీ నేత డెరెక్ ఒబ్రియాన్ ప్రకటించారు. సందేశ్‌ఖలీ అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ కన్వీనర్‌గా, నార్త్ 24 పరగణాల జిల్లా పరిషత్ టీఎంసీ సభ్యుడిగా వ్యవహరిస్తున్నాడు.

బలీయ ఆర్థికశక్తిగా మార్చేందుకే బరిలో: మోదీ

భోపాల్: ప్రపంచంలో భారత్‌ను మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సార్వత్రిక సమరానికి బీజేపీ సిద్ధమైందని ప్రధాని మోదీ ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లో గురువారం రూ.17,551 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో ప్రారంభించి మోదీ ప్రసంగించారు. '' ఎక్కడ విన్నా ఒకటే మాట. ఈసారి ఎన్‌డీఏ 400 స్థానాల్లో గెలుస్తుందని. ఈ మాట మేం అనలేదు. జనమే ఒక నినాదంగా మార్చేశారు. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా రూపొందిస్తాం. ఆ సంకల్పంతోనే ఎన్నికలకు వెళ్తున్నాం' అని మోదీ చెప్పారు.

సమాజానికి తోడ్పడినప్పుడే టెక్నాలజీకి సార్థకత

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్

న్యూఢిల్లీ: సమాజ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి టెక్నాలజీని ఉపయోగించాలని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చెప్పారు.ఆయన గురువారం ఐఐటీ–ఢిల్లీలో 'ప్రజల బాగు కోసం నూతన ఆవిష్కరణలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. వ్యవసాయం, వాతావరణ మార్పుల వంటి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కార మార్గాలు కనుగొనాల్సి ఉందని చెప్పారు. ఇక్కడ నేర్చుకున్న విద్యను స్వలాభం కోసం కాకుండా, సామాజిక సమానత్వం సాధించడానికి ఉపయోగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ప్రధాని మోదీని కలిశారు.

రూఫ్‌టాప్ సోలార్ రాయితీ 78 వేలు

- 'పీఎం–సూర్య'కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.75,021 కోట్లతో పథకం అమలు
- కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రూఫ్‌టాప్ సౌర విద్యుత్ పథకం 'పీఎం–సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన మంత్రివర్గం గురువారం సమావేశమైంది. రూ.75,021 కోట్లతో అమలు చేసే ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోటి కుటుంబాలకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నారు. ఇళ్లపై సౌర ఫలకాల ఏర్పాటుకు లబ్ధిదారులకు రూ.78,000 వరకు రాయితీ ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలియజేశారు. కేబినెట్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడారు.

జిల్లాకో మోడల్ సోలార్ గ్రామం

రూఫ్‌టాప్ సౌర విద్యుత్ పథకాన్ని ప్రధాని మోదీ ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన ప్రారంభించారు. పథకం అమలులో భాగంగా 2 కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఆర్థిక సాయం అందిస్తుంది. 2 కిలోవాట్ల నుంచి 3 కిలోవాట్ల సోలార్ పవర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి అదనంగా మరికొంత ఆర్థిక సాయం అందజేస్తుంది. 3 కిలోవాట్ల వరకే పరిమితి విధించారు. ఒక కిలో వాట్ వ్యవస్థకు రూ.30 వేలు, 2 కిలోవాట్ల వ్యవస్థకు రూ.60 వేలు, 3 కిలోవాట్ల వ్యవస్థకు రూ.78 వేల చొప్పున కేంద్రం నుంచి రాయితీ లభిస్తుంది. లబ్ధిదారులు రాయితీ సొమ్ము కోసం నేషనల్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసే కంపెనీని పోర్టల్ ద్వారా ఎంపిక చేసుకోవచ్చు. కేంద్రం ఇచ్చే రాయితీ మినహా మిగిలిన పెట్టుబడి కోసం ఎలాంటి పూచీకత్తు లేకుండానే తక్కువ వడ్డీకే రుణం తీసుకొనే అవకాశం కల్పించారు. సౌర విద్యుత్‌పై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూఫ్‌టాప్ సోలార్ పథకాన్ని ప్రమోట్ చేసే పట్టణ స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్ సంస్థలకు కేంద్రం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 3 కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థ నెలకు 300 యూనిట్లకుపైగా కరెంటును ఉత్పత్తి చేస్తుంది. 300 యూనిట్లు ఉచితంగా ఉపయోగించుకొని, మిగిలిన కరెంటును డిస్కమ్‌లకు విక్రయించి ఆదాయం పొందవచ్చు. పీఎం–సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన కింద సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి, రాయితీ పొందడానికి https:// pmsuryaghar.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకం ద్వారా కొత్తగా 17 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది.

సీబీఐ విచారణకు అఖిలేశ్ గైర్హాజరు

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో అక్రమ గనుల తవ్వకం కేసులో సాక్షిగా హాజరై వాంగ్మూలం ఇవ్వాలంటూ సీబీఐ ఇచ్చిన సమన్లను ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ బేఖాతరు చేశారు. సీబీఐ సమన్ల ప్రకారం గురువారం ఢిల్లీలోని సీబీఐ ఆఫీస్‌కు అఖిలేశ్ వెళ్లాలి. కానీ ఆయన లక్నోలోనే ఉండిపోయారు. దీనిపై ఆయన వివరణ ఇచ్చారు. '' అంతకుముందే ఖరారైన షెడ్యూల్ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉన్నందున గురువారం మీ ఆఫీస్‌కు అఖిలేశ్ రావట్లేదు. కానీ అవకాశం ఉన్నంతమేరకు మీకు నా సహాయసహకారాలు ఉంటాయి'' అని అఖిలేశ్ తరఫున న్యాయవాది సీబీఐకి వివరణ ఇచ్చారు. తర్వాత లక్నోలో పార్టీ ఆఫీస్‌లో జరిగిన వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీల సభలో అఖిలేశ్ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అధికారి బీజేపీకి అనుకూలంగా వ్యవహరించిన తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టడాన్ని అఖిలేశ్ ప్రస్తావించారు.

కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

సిమ్లా: రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి బీజేపీ అభ్యర్థి గెలుపునకు కారకులైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరుగురిపై హిమాచల్ ప్రదేశ్ శాసనసభ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా అనర్హత వేటు వేశారు. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులుగా ప్రకటించారు. ఈ వివరాలను స్పీకర్ గురువారం మీడియా సమావేశంలో చెప్పారు. ''బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభకు తప్పకుండా హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ విప్ జారీచేసింది. అయినా సరే ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు ఆ రోజు అసెంబ్లీకి రాలేదు. బడ్జెట్‌పై ఓటింగ్‌లో పాల్గొనలేదు. పార్టీ విప్‌ను ఉల్లంఘించారు. అందుకే పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వీరిని అనర్హులుగా ప్రకటించాలని పార్లమెంటరీ వ్యవహారాల రాష్ట్ర మంత్రి హర్షవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిని అనర్హులుగా ప్రకటిస్తున్నా. రాజ్యసభలో క్రాస్ ఓటింగ్ ఘటనతో ఈ అనర్హతకు ఎలాంటి సంబంధం లేదు' అని స్పీకర్ పథానియా చెప్పారు. అనర్హులైన వారిలో రాజీందర్ రాణా, సుధీర్‌శర్మ, ఇందర్ దత్ లఖాన్‌పూర్, దేవీందర్ కుమార్ భుట్టో, రవి ఠాకూర్, చేతన్య శర్మ ఉన్నారు. ఇరువైపుల వాదనలు విన్న స్పీకర్ బుధవారం తన తీర్పును రిజర్వ్ చేసి గురువారం వెల్లడించారు. కాగా, స్పీకర్ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తానని అనర్హతకు గురైన ఒక ఎమ్మెల్యే రాజీందర్ రాణా చెప్పారు. రెబల్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాక అసెంబ్లీలో ప్రస్తుత సభ్యుల మొత్తం సంఖ్య 68 నుంచి 62కు తగ్గింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేల బలం 40 నుంచి 34కు దిగి వచ్చింది. పార్టీ ఫిరాయింపుల చట్టం ద్వారా హిమాచల్‌లో ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

93 పేలుళ్ల కేసు నుంచి తుండాకు విముక్తి

జైపూర్: 1993 వరుస బాంబు పేలుళ్ల కేసు నుంచి మాఫియా డాన్, వాంటెడ్ ఉగ్రవాది దావూద్ ఇబ్రహీం సన్నిహితుడు అబ్దుల్ కరీం తుండా(81)కు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించింది. అతడిపై మోపిన అభియోగాలను రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యాధారాలను ప్రాసిక్యూషన్ చూపలేకపోయిందని కోర్టు పేర్కొంది. తుండాపై ఉన్న అభియోగాలన్నిటినీ కొట్టి వేస్తూ గురువారం అజ్మీర్‌లోని ఉగ్రవాద, విచ్ఛిన్నకర కార్యకలాపాల నివారణ చట్టం (టాడా) కోర్టు తీర్పు వెలువరించింది. ఇదే కేసులో రైళ్లలో బాంబులను అమర్చినట్లు ఉన్న ఆరోపణలు రుజువు కావడంతో ఇర్ఫాన్, హమీదుద్దీన్‌లకు కోర్టు జీవిత ఖైదు విధించింది. బాబ్రీ మసీదు విధ్వంసానికి ఏడాదైన సందర్భంగా 1993 డిసెంబర్ 5, 6 తేదీల్లో లక్నో, కాన్పూర్, హైదరాబాద్, సూరత్, ముంబైల్లోని రైళ్లలో వరుసగా పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనల్లో ఇద్దరు చనిపోగా 22 మంది గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తుండా బాంబుల తయారీకి సహకరించినట్లు ఆరోపణలున్నాయి. కాగా, హమీదుద్దీన్ 14 ఏళ్లుగా, ఇర్ఫాన్ 17 ఏళ్లుగా జైలు జీవితం గడుపుతున్నారు. బాంబు పేలుళ్లతోపాటు వీరిపై పలు కేసులు నమోదై ఉన్నాయి.

ఖరీఫ్‌లో రూ.24,420 కోట్ల రాయితీ

న్యూఢిల్లీ: రాబోయే ఖరీఫ్ సీజన్(ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30)లో ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీని భరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రైతులు ఎప్పటిలాగే రూ.1,350 ధరకే 50 కిలోల డీఏపీని పొందవచ్చని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎరువుల విభాగం చేసిన ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదించింది. అలాగే దేశంలో కొత్తగా మూడు సెమీ–కండక్టర్ల తయారీ యూనిట్ల స్థాపనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. టాటా గ్రూప్, జపాన్‌కు చెందిన రెనిసస్ వంటి కంపెనీలు కలిసి రూ.1.26 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ మూడు యూనిట్లను ఏర్పాటు చేయనున్నాయి. రక్షణ, ఆటోమొబైల్, టెలికమ్యూనికేషన్ వంటి రంగాలకు అవసరమైన సెమీ–కండక్టర్లను తయారు చేస్తారు.

లోయలో పడిన వ్యాను..14 మంది మృతి

డిండోరి: మధ్యప్రదేశ్‌లోని డిండోరి జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మలుపులో అదుపు తప్పి బోల్తా పడిన వ్యాను రోడ్డు పక్కనే ఉన్న సుమారు 50 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. దీంతో అందులోని 14 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. షాపురా బ్లాకులోని మసూర్‌ఘుగ్రి గ్రామానికి చెందిన కొందరు అమ్హాయి దేవ్రి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని తిరుగువస్తూ తెల్లవారు జామున 1.30 గంటల సమయంలో ప్రమాదం బారిన పడ్డారు. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఒక బాలుడు ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





చల్లని మనసు

పాతబస్తీలోని కుమ్మరివాడిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గురువారం పర్యటించగా.. కుమ్మరి వెంకటేశ్ మట్టితో తయారు చేసిన వాటర్‌బాటిల్‌ను బహూకరించాడు. దీంతో అతడికి కిషన్‌రెడ్డి ఫోన్‌పే ద్వారా వంద రూపాయలు చెల్లించి.. మట్టి పాత్ర తీసుకున్నారు. -నాంపల్లి



హల్లో.. ఎల్లో

అక్కడ నిత్యం ఎంతో రద్దీ.. అయినా అటుగా వెళ్తున్న వాహనచోదకులు, పాదచారులు చూస్తున్నారు ఆసక్తికొద్దీ. దారివెంట ఉన్న చెట్లకు పూసిన పువ్వులు.. చూసిన మొహాల్లో చిరునవ్వులు పూయిస్తున్నాయి.. అలసిన మనసుకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఈ క్రమంలో ఓ బాటసారి అక్కడే ఓ చెట్టు వద్ద ఆదమరిచి నిద్రిస్తున్నాడు. నగర నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్ ఫ్లైఓవర్ దగ్గర ఉన్న ఈ దృశ్యాలను 'సాక్షి' క్లిక్‌మనిపించింది.



'మహా'నగరం

10 వేల చ.కి.మీ.లకు పెరిగింది!

- రీజినల్ రింగ్ రోడ్డు వరకు హెచ్‌ఎండీఏ విస్తరణ
- ఆర్‌ఆర్‌ఆర్ వరకు లే అవుట్లు, టౌన్‌షిప్‌ల నిర్మాణం
- దేశంలోనే అతిపెద్ద పట్టణాభివృద్ధి సంస్థగా అవతరణ



సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు(ట్రిపుల్‌ఆర్) వరకు విస్తరించాలన్న సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంతో స్థిరాస్తి వర్గాలలో నూతన ఉత్తేజం నెలకొంది. దీంతో రియల్ ఎస్టేట్ మరింత అభివృద్ధికి చెందనుంది. ఈక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ వరకు రేడియల్ రహదారులు, గ్రిడ్ రోడ్ల నిర్మాణంతో పాటు ఓఆర్‌ఆర్, ట్రిపుల్‌ఆర్ మధ్యలో పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫలితంగా నగరం సమగ్రాభివృద్ధి జరుగుతుందని రియల్టీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

దేశంలోని ప్రధాన మెట్రోనగరాల పరిధి(చ.కి.మీ.లలో)	
నగరం	పరిధి
బెంగళూరు	8,005
పూణె	7,256
ఎంఎంఆర్	6,328
చెన్నై	5,904
కోల్‌కత్తా	1,876
అహ్మదాబాద్	1,866
ఢిల్లీ	1484

వలసలు, ట్రాఫిక్ ఒత్తిడి దూరం..

నగరం చుట్టూ 158 కి.మీ. పొడవునా ఔటర్ రింగ్ రోడ్డు విస్తరించి ఉంది. ఓఆర్‌ఆర్‌కు 30 కి.మీ. దూరంలో ట్రిపుల్‌ఆర్ రానుంది. 340 కి.మీ. పొడవు గల ఈ రహదారి.. మొత్తంగా 20 పట్టణాలు, 17 జాతీయ, రాష్ట్ర రహదారులను అనుసంధానించడంతో పాటు రాష్ట్రంలోని 40 శాతం జనాభాను కలిపే అవకాశం ఉంది. ఈ రహదారి పరిధిలోకి వచ్చే తూప్రాన్, ములుగు, భువనగిరి, మల్కాపూర్, ఆగపల్లి, కొత్తూరు, షాద్‌నగర్, చేవెళ్ల, షాబాద్, కేశంపేట్, నర్సాపూర్, శంకర్‌పల్లి, చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం, ఆమన్‌గల్, కంది, సంగారెడ్డి వరకు హెచ్‌ఎండీఏ పరిధి విస్తరించనుంది. దీంతో భవిష్యత్తులో నగరంపై వలసలు, ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది.

ఇప్పటికే ఆర్‌ఆర్‌ఆర్ వరకు వెంచర్లు..

ఇప్పటికే ట్రిపుల్‌ఆర్ చుట్టూ అనేక ఓపెన్ ప్లాట్ వెంచర్లు వెలిశాయి. ప్రస్తుతం నగరంలో, ఔటర్ లోపల గేటెడ్ కమ్యూనిటీలలో స్థిరాస్తి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ట్రిపుల్‌ఆర్ ప్రాంతాలలో స్థలాల ధరలు తక్కువగా ఉండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఓపెన్ ప్లాట్లు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. పైగా ఇక్కడ నివాస అవసరాల కోసం భూమి సమృద్ధిగా ఉంది. అయితే, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, నివాసయోగ్యమైన పరిస్థితులు లేవు. విద్యుత్, మురుగునీరు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం లాంటి వ్యవస్థలతో పాటు కాలుష్యం లేని పరిశ్రమలు నెలకొల్పితే నివాస సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, టౌన్‌షిప్‌లు భారీగా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.

దేశంలోనే అతిపెద్ద పట్టణాభివృద్ధి సంస్థ..

హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హుడా), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్‌ఏడీఏ), సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ(సీడీఏ), బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ అథారిటీ(బీపీపీఏ) విలీనంతో 2008 ఆగస్టు 25న హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) ఏర్పాటైంది. 7,257 చ.కి.మీ. మేర విస్తరించి ఉన్న హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, భువనగిరి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని 70 మండలాలు, 1,032 గ్రామాలున్నాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కూడా హెచ్‌ఎండీఏతో అనుసంధానమై ఉన్నాయి. తాజాగా హెచ్‌ఎండీఏ ట్రిపుల్‌ఆర్ వరకు విస్తరించనుండటంతో దీని పరిధి సుమారు 10 వేల చదరపు కి.మీ. వరకు విస్తరించనుంది. దీంతో దేశంలోని అతిపెద్ది నగరాభివృద్ధి సంస్థగా హెచ్‌ఎండీఏ అవతరించనుంది.

సెక్టోరల్ అధికారుల పాత్ర క్రియాశీలకం

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్



బంజారాహిల్స్: ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గురువారం జూబ్లీహిల్స్‌లోని సేవాలాల్ బంజారాభవన్‌లో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల విధులు, బాధ్యతలు తదితర అంశాలపై కమిషనర్ అవగాహన కల్పించి.. హ్యాండ్‌బుక్ అందించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రాస్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఇందుకోసం వల్నరబుల్ మ్యాపింగ్ తయారుచేయాలని సూచించారు. దీని ప్రకారం ఎన్నికల పరిశీలకులు క్షేత్రస్థాయిలో పోలింగ్ స్థితిగతులను పరిశీలిస్తారన్నారు. విధులపై అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ శిక్షణ తరగతులకు హాజరు కాని వారికి షోకాజ్ నోటీసు జారీ చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. సెక్టోరల్ అధికారులకు ఎన్నికల సమయంలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు ఇస్తామని స్పష్టం చేశారు.

ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాలి..

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా వల్నరబుల్ మ్యాపింగ్ చేయాలని, ఎన్నికల వేళ కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి పోలీసులతో కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం సెక్టోరల్ అధికారులకు ఈవీఎంల నిర్వహణపై అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో అడిషనల్ కమిషనర్ వెంకటేశ్ ధోత్రే, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఏసీపీలు, సెక్టార్ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

టీచరు పోస్టులు @ 1,366

హైదరాబాద్‌లో అత్యధికంగా ఖాళీలు



- రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో అంతంతే..
- డీఎస్సీ నోటిఫికేషన్‌తో నిరుద్యోగుల్లో ఆశలు

సాక్షి, సిటీబ్యూరో: మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో గ్రేటర్ హైదరాబాద్‌కు సుమారు 1,366 పోస్టులు దక్కాయి. రాష్ట్రంలోనే హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా పోస్టులుండగా, సగం పోస్టులు శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో ఉన్నాయి. గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయడంతో పాటు మరికొన్ని పోస్టులను చేర్చి గురువారం రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆశలు చిగురించాయి. కాగా, గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అభ్యర్థులు ఈనెల 4వ తేదీ నుంచి ఏప్రిల్ 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టుల వివరాలు..

- హైదరాబాద్ జిల్లాలో మొత్తం 878 టీచర్ పోస్టులు ఉండగా.. స్కూల్ అసిస్టెంట్ 158, ఎల్పీ 113, పీఈటీ 31, ఎస్జీటీలు 537, స్పెషల్ ఎడ్యుకేషన్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 6, ఎస్జీటీలు 33 పోస్టులున్నాయి.
- రంగారెడ్డి జిల్లాలో మొత్తం 379 టీచర్ పోస్టులు ఉండగా.. స్కూల్ అసిస్టెంట్ 61, ఎల్పీ 30, పీఈటీ 6, ఎస్జీటీలు 226, స్పెషల్ ఎడ్యుకేషన్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 10, ఎస్జీటీలు 46 పోస్టులున్నాయి.
- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 109 టీచర్ పోస్టులు ఉండగా.. స్కూల్ అసిస్టెంట్ 26, ఎల్పీ 8, పీఈటీ 1, ఎస్జీటీలు 51, స్పెషల్ ఎడ్యుకేషన్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 3, ఎస్జీటీలు 20 పోస్టులున్నాయి

1.23 లక్షల మంది అభ్యర్థులు

గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సుమారు 1.23 లక్షలపైగా బీఈడీ, డీఈడీ పూర్తయిన అభ్యర్థులున్నారు. గతేడాది జరిగిన టెట్ పరీక్షకు సుమారు 83,515 మంది హాజరు కాగా.. వారిలో 70 శాతం వరకు ఉత్తీర్ణత సాధించారు. గతంలో మరో 50 వేల మంది టెట్ ఉత్తీర్ణత సాధించారు. గ్రేటర్ పరిధిలో సుమారు 47 బీఈడీ కళాశాలల్లో నుంచి ఏటా 4,700 మంది పైగా విద్యార్థులు కోర్సు పూర్తి చేస్తున్నారు. తాజాగా, డీఎస్సీ నోటిఫికేషన్ జారీ కావడంతో తెలంగాణతో పాటు ఓపెన్ కేటగిరీలో ఏపీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నగరానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి.



వేసెయ్.. దోసె

- గత ఏడాది స్విగ్గీలో 29 మిలియన్ దోసెలు ఆర్డర్
- మార్చి–3న ప్రపంచ దోసె దినోత్సవం

సాక్షి, సిటీబ్యూరో: అల్పాహారంలో దోసెదే అగ్రస్థానం అనేది ప్రపంచ దోస దినోత్సవ నేపథ్యంలో మరోసారి వెల్లడైంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ పార్టనర్ స్విగ్గీ ఈ విషయాన్ని వెల్లడించింది. ఏటా మార్చి 3వ తేదీన దోసె దినోత్సవం సందర్భంగా స్విగ్గీ ఓ సర్వే చేపట్టింది. ఇందులో భాగంగా గత ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 25 లోపు ఏకంగా 29 మిలియన్ల దోసెలు డెలివరీ చేసినట్టు తెలిపింది. దేశ వ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ సమయంలో నిమిషానికి సగటున 122 దోసెలు ఆర్డర్ అయ్యాయి. ఇందులో బెంగళూరు టాప్‌లో ఉండగా.. తర్వాతి స్థానాల్లో హైదరాబాద్, చెన్నై ఉన్నాయి. హైదరాబాద్‌కు ఇష్టమైన స్నాక్–టైమ్ డిష్‌గా దోసె మరోసారి స్థానం దక్కించుకుంది. ముఖ్యంగా కోయంబత్తూర్‌కు చెందిన ఓ వినియోగదారుడు ఏడాదిలో 447 ప్లేట్ల దోసెలు ఆర్డర్ చేసి.. దేశంలోనే ఛాంపియన్‌గా నిలిచాడు. మరోవైపు పరాఠాలను ఎక్కువ ఇష్టపడే చండీగఢ్ వాసులు సైతం తమ ఇష్టమైన వంటకంగా దోసెను స్వీకరించడం విశేషం. రంజాన్, క్రికెట్ ప్రపంచకప్, ఐపీఎల్ సమయాల్లో అత్యధికంగా ఆర్డర్లు నమోదైన రెండో వంటకంగానూ.. నవరాత్రి సీజన్‌లో టాప్‌గా దోసె నిలిచింది. వీటిల్లో క్లాసిక్ మసాల దోసె అగ్రస్థానంలో నిలవగా.. తర్వాతి స్థానాల్లో ప్లెయిన్, సెట్, ఉల్లిపాయ, బటర్ మసాలా ఉన్నాయి. చాక్లెట్, పావ్ బాజీ నూడుల్స్ పాలక్, షెజ్వాన్ చాప్‌సూయ్ స్పెషల్, దిల్‌ఖుష్ దోసెలను ప్రజలు ఆస్వాదించారు.

'కూన' కుతకుత

- 'మల్కాజిగిరి లోక్‌సభ'బరిపై శ్రీశైలంగౌడ్ ఆసక్తి
- ఈటల వైపు బీజేపీ అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం
- ముఖ్యకార్యకర్తలు, అనుచరుల భేటీలో కూన అసంతృప్తి
- చర్చనీయాంశంగా మారిన టికెట్ వ్యవహారం

కుత్బుల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ మల్కాజిగిరి సీటు వ్యవహారం హాట్‌హాట్‌గా మారింది. బీజేపీలో ఆశావహులు అధికంగా ఉండటంతో టికెట్ కేటాయింపు, అభ్యర్థి ఎంపిక అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. అయితే టికెట్ కేటాయింపులో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆ పార్టీ అధిష్ఠానం తీరుపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. తాజాగా గురువారం షాపుర్‌నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన ముఖ్యకార్యకర్తల భేటీలో అధిష్ఠానంపై తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తన పేరును పరిగణనలోకి తీసుకోకపోవడమే కాకుండా సీనియర్ నేత ఈటల రాజేందర్‌కు టికెట్ కేటాయించనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరగడం పుండుమీద కారం చల్లినట్లుగా ఉందని శ్రీశైలంగౌడ్ భావిస్తున్నారు. టికెట్ కోసం ఇప్పటికే పలు పర్యాయాలు ఢిల్లీకి వెళ్లి అధిష్ఠానానికి తన పేరును పరిశీలించాలని, టికెట్ ఇస్తే తప్పకుండా విజయం సాధిస్తానని స్పష్టత ఇచ్చి వచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బీజేపీ అభ్యర్థిగా లక్షకు పైగా ఓట్లు సాధించానని, స్థానికంగా ఉండే తనకు అవకాశం కల్పించాలని అధిష్ఠానానికి ఆయన విన్నవించారు. అంతే కాకుండా ఈటల పేరుతో కూడిన జాబితా నేడు వస్తుందన్న ప్రచారం కూడా నియోజవర్గంలో చర్చనీయాంశమైంది.



బీజేపీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమైన కూన శ్రీశైలంగౌడ్

వైఎస్ అనుచరుడిగా.. తర్వాత రేవంత్‌కు మద్దతుగా...

పీసీసీ అధ్యక్ష పదవిని రేవంత్‌రెడ్డికి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ కూన శ్రీశైలంగౌడ్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో మాస్ లీడర్‌గా గుర్తింపు ఉన్న శ్రీశైలంగౌడ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. అయితే అప్పట్లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి ఎమ్మెల్యేగా గెలిచారు. అయినా వైఎస్సార్ వెంటే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వచ్చారు. ఆ తర్వాత మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రేవంత్ రెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ కార్యకర్తలు, అనుచరులతో ఏర్పాటు చేసిన సమావేశం హాట్‌టాపిక్‌గా మారింది. బీజేపీలో కొనసాగుతారా లేదా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తన మాతృసంస్థ అయిన కాంగ్రెస్ గూటికి చేరుతారా అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. శ్రీశైలంగౌడ్ ముఖ్య కార్యకర్తలతో సమావేశానికి సంబంధించిన వీడియో మీడియాకు లీక్ కావడం, బ్రేకింగ్ న్యూస్ రావడంతో బీజేపీ వర్గాలను ఉలిక్కిపాటుకు గురి చేసింది. బలమైన బీసీ నేతగా ముద్రపడ్డ కూన శ్రీశైలంగౌడ్‌కు మల్కాజిగిరి సీటు కేటాయిస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 3 లక్షల ఓట్లకు పైగానే గంపగుత్తగా పడతాయని ఆయన అనుచరులు చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా 'కూన' దారి ఎటు అని ఇప్పుడు అందరూ చర్చించుకోవడం విశేషం.

'యాత్రి'కో ధ్యాన్‌దే...



- నగరంలో 'మన యాత్రి' యాప్ ప్రారంభం
- కమిషన్ లేని ఆటో, క్యాబ్ సర్వీస్

హఫీజ్‌పేట్: నగరంలో నయా ఆటో, క్యాబ్ సర్వీస్ 'మన యాత్రి' గురువారం ప్రారంభమైంది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పార్కు టీ హబ్‌లో ఓఎన్‌డీసీ చీఫ్ బిజినెస్ అధికారి శిరీష్ జోషి, టీ హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్, ఐఎస్‌బీ డీన్ డాక్టర్ ప్రొఫెసర్ మదన్, జెస్‌పే సీజీఓ షాన్.. ఆటో, క్యాబ్స్ జేఏసీ చైర్మన్ వెంకటేశ్, టీజీపీడబ్ల్యూ యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ యాప్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగర ప్రజలకు సరసమైన, సౌకర్యవంతమైన రవాణాతో పాటు డ్రైవర్ల సంపాదన పెంపుదలే లక్ష్యంగా యాప్‌ని రూపొందించారన్నారు. 'మన యాత్రి' యాప్ జస్‌పే టెక్నాలజీస్ నిర్మించిన 'నమ్మ యాత్రి' మొబిలిటీకి చెందిందన్నారు. ఆయా యాప్‌ల ద్వారా 2.1 లక్షల మందికి పైగా డ్రైవర్లు, దాదాపు 50 లక్షల మంది కస్టమర్లకు 2.7 కోట్ల ట్రిప్పులతో సేవలు అందించారని గుర్తుచేశారు. డ్రైవర్లు ఇప్పటి వరకు కమిషన్ లేకుండా రూ.420 కోట్లకు పైగా సంపాదించారని తెలిపారు. ఇప్పటి వరకు 25 వేల మందికి పైగా డ్రైవర్లు యాప్‌లో భాగస్వామ్యం అయినట్టు చెప్పారు. కార్యక్రమంలో యాప్ రూపొందించిన ఇంజినీర్లు, మన యాత్రి ఆటో, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి..

విధి నిర్వహణలో ఉన్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ప్రమాదం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీజీపీడబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు షేక్ సల్లావుద్దీన్ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం డ్రైవర్లకు బీమా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

ఆస్పత్రికి వెళ్తూ.. లారీ చక్రాల కింద నలిగి...

కుమారుడితో సహా తల్లిదండ్రుల మృతి



గోల్కొండ: రోడ్డు ప్రమాదంలో ఓ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. ఈ హృదయవిదారక సంఘటన గురువారం గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు.. గోపాల్(37) తన భార్య రేణుక(26), కుమారుడు అర్జున్‌తో కలిసి మంచిరేవులలో ఉంటున్నాడు. రేణుక ఎనిమిది నెలల గర్భిణి కావడంతో గోపాల్ ప్రతి నెలా గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయిస్తున్నాడు. ఈక్రమంలో గురువారం కుమారుడితో కలిసి దంపతులు బైక్‌పై ఇంటి నుంచి గోల్కొండ ఏరియా ఆస్పత్రికి బయలుదేరారు. తారామతి బారాదరి వద్దకు రాగా అక్కడే మలుపు తీసుకుంటున్న ఓ ఇసుక లారీ వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో గోపాల్, రేణుక లారీ వెనుక చక్రంలో ఇరుక్కుపోగా.. ఇది గమనించిన బండి డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికులు గమనించి గోపాల్‌ను లారీ చక్రం నుంచి పక్కకు తీయగా అప్పటికే మృతిచెందినట్టు గుర్తించారు. గోపాల్‌తో పాటు అర్జున్ కూడా అక్కడిక్కడే మృతిచెందాడు. మరోవైపు కొన ఊపిరితో ఉన్న రేణుకకు అక్కడున్న బల్దియా కార్వాన్ సర్కిల్–13 ఏఎంహెచ్‌ఓ డాక్టర్ పి.అనురాధ సీపీఆర్ చేశారు. ఆపై ఆమెను అంబులెన్స్‌లో లంగర్‌హౌజ్‌లోని రెనోవా ఆస్పత్రికి తరలించారు. రేణుక పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ కొద్ది సేపటికే ఆమె మృతి చెందింది. కాగా, రేణుక గర్భిణి కావడంతో ఉస్మానియా వైద్యులు మరిన్ని పరీక్షలు నిర్వహించి గర్భంలోని శిశువు కూడా మృతి చెందినట్టు ధ్రువీకరించారు.

కాంగ్రెస్ విమర్శలు ఇంతే..

కంటోన్మెంట్ విజయ సంకల్ప యాత్రలో ఖుష్బూ

కంటోన్మెంట్: హిందువులు గుడికి వెళితే మతతత్వాన్ని అంటగట్టడం సరికాదని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, బీజేపీ నేత ఖుష్బూ అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్పయాత్రలో భాగంగా గురువారం కంటోన్మెంట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుష్బూ మాట్లాడుతూ.. రామజన్మభూమి కోసం హిందువులుగా 500 ఏళ్లకు పైగా పోరాడామన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో హిందువుల కల నెరవేరిందన్నారు. ప్రధానమంత్రి గుడికి వెళ్లడాన్ని మతతత్వంగా కాకుండా ఆధ్యాత్మిక ధోరణిలో చూడాలన్నారు. కాంగ్రెస్‌కు విమర్శించడానికి ఏమీ లేకపోవడంతోనే ఈ తరహా దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేవాలయాల గురించి మాట్లాడే అర్హత లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా ప్రధాని నిర్దేశించిన లక్ష్యం చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, గత ఎన్నికల్లో కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన నారాయణ్ శ్రీగణేశ్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.



ఖుష్బూకు జ్ఞాపికను అందజేస్తున్న బీజేపీ నేతలు

జీహెచ్‌ఎంసీకి కరెంట్ కష్టం

- విద్యుత్ నిలిపివేత సమయాల కుదింపు
- నగరంలోని ప్రాజెక్టు పనుల్లో తీవ్ర జాప్యం

సాక్షి, సిటీబ్యూరో: నిధుల కొరత, ఆస్తుల సేకరణ ఇబ్బంది పడుతున్న జీహెచ్‌ఎంసీపై తాజాగా వివిధ ప్రాజెక్టుల పనులకు కరెంట్ లైన్ క్లియరెన్స్(ఎల్‌సీ) పడింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలు మొదలయ్యాయన్న విమర్శలతో 24 గంటల పాటు విద్యుత్ ఉండాల్సిందేనని, కోతలు విధిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టుల పనులకు అవాంతరాలు ఎదురవుతున్నాయి. సాధారణంగా పనులు జరిగేటప్పుడు విద్యుత్ లైన్లు మార్చుతుంటారు. ఇందుకోసం విద్యుత్ విభాగం లైన్ క్లియరెన్స్ ఇవ్వడంతో పాటు కరెంటు నిలిపివేయాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వం నిర్ణయంతో లైన్ క్లియరెన్స్ ఇవ్వడం అధికారులకు తలనొప్పిగా మారింది.



ఎల్‌సీకి స్వల్ప సమయం

ఎల్‌సీ కోసం స్వల్ప సమయం ఇస్తుంటంతో జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టుల పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఉదాహరణకు నల్లగొండ క్రాస్‌రోడ్స్ నుంచి ఒవైసీ హాస్పిటల్ వరకు నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో భాగంగా హెచ్‌టీ, ఎల్‌టీ లైన్ల స్థానంలో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు జరుగుతున్నాయి. ఆ మార్గంలో కరెంట్ పోల్స్ తొలగింపు కోసం ఎల్‌సీ పొందాల్సి ఉంది. అయితే, ఎల్‌సీ ఇచ్చేందుకు విద్యుత్ అధికారులు సవాలక్ష ప్రశ్నలు వేస్తూ కొంత సమయం మాత్రమే ఎల్‌సీకి అనుమతిస్తున్నట్టు తెలుస్తోంది. ఫలితంగా ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరుగుతోంది.

జాప్యానికి కారణాలెన్నో..

ఈ కారిడార్ పనులు గత ఏడాదే పూర్తి కావాల్సి ఉండగా నిధుల కొరత, ఆస్తుల సేకరణలో సమస్యలు ఎదురయ్యాయి. ఈ జాప్యానికి తోడు తాజాగా జీహెచ్‌ఎంసీకి ఎల్‌సీ కష్టాలు మొదలయ్యాయి. ఆస్తుల సేకరణ త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయాలని గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ అధికారులను ఆదేశించారు.

కారిడార్ ఇలా..

నాలుగు లేన్లతో నిర్మితమవుతున్న నల్లగొండ–ఒవైసీ హాస్పిటల్ కారిడార్ పొడవు దాదాపు 2.5 కి.మీ.లు. అంచనా వ్యయం దాదాపు రూ.600 కోట్లు. చంచల్‌గూడ, సైదాబాద్, దోబీఘాట్, సంతోష్‌నగర్ జంక్షన్ల మీదుగా సాగుతున్న కారిడార్ పనులు ఇప్పటికీ 40 శాతమే పూర్తయ్యాయి. సేకరించాల్సిన మొత్తం ఆస్తులు 128 కాగా.. 14 ఆస్తుల సేకరణలో సమస్యలు ఎదురయ్యాయి. తాజాగా ఎల్‌సీ కష్టాలతో ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి.


బాధ్యతల స్వీకరణ

సాక్షి,సిటీబ్యూరో: హైదరాబాద్ అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా హేమంత కేశవ్ పాటిల్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గా విధులు నిర్వహించిన ఆయన హైదరాబాద్ అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బదిలీ అయ్యారు. అంతకు ముందు ఆయన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



కలెక్టర్‌తో అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

ప్రథమ వర్ధంతి



తోట ప్రభాకరరావు, బి.ఏ.
సెలక్షన్ గ్రేడ్ మునిసిపల్ కమీషనర్ (రిటైర్డ్)
మరణం: 01-03-2023

కుమారులు - కోడళ్ళు :
కూతురు - అల్లుడు :
మనుమరాలు - మనుమళ్ళు :
చెల్లెలు - బావగారు :
మేనకోడళ్ళు :
మేనల్లుళ్ళు : రాజేంద్రప్రసాద్, ప్రేమ్ చంద్, నరేష్

గన్‌మెన్ కావాలని..

- హత్యాయత్నం నాటకం
- బీజేపీ నేత అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పద్మజ, ఏసీపీ పురుషోత్తం రెడ్డి తదితరులు

ఉప్పల్: బీజేపీ నేతపై హత్యాయత్నం బూటకమని పోలీసులు తేల్చారు. తనకు రాజకీయ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ప్రాణహాని ఉందని పోలీసులను నమ్మించే ప్రయత్నంలో తనపై తానే హత్యాయత్నం చేయించుకున్న రౌడీ షీటర్‌ను అదుపులోకి తీసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఏసీపీ పురుషోత్తం రెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన యల్లగోని భాస్కర్ గౌడ్, సినీ నిర్మాతగా, రియల్ వ్యాపారిగా పని చేసేవాడు. ఈ నెల 24న అతను తనపై హత్యాయత్నం జరిగిందని రక్త గాయాలతో ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు విచారణలో పలు ఆసక్తికరమైన అంశాలు గుర్తించారు.

సెటిల్‌మెంట్లు..రియల్ దందాలు

భాస్కర్ గౌడ్ పలు సినిమాలకు నిర్మాత వ్యవహరించాడు. బీజేపీ రాష్ట్ర స్వచ్ఛ్ భారత్ అభియాన్ కన్వీనర్‌గా, జాతీయ హిందీ సలహాదారు కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నాడు. బోడుప్పల్‌లో ఆఫీసు ఏర్పాటు చేసిన అతను భూ తగాదాలకు సంబంధించిన సెటిల్ మెంట్‌లు చేస్తుంటాడు. ఈ క్రమంలో అతడిపై ఉప్పల్, నాచారం, కీసర తదితర పోలీస్ స్టేషన్లలో ఏడు కేసులు ఉన్నాయి, మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉంది.

పలుకుబడి కోసం పథకం..

ఈ నేపథ్యంలో ప్రజల్లో పలుకుబడి పెంచుకునేందుకు గన్‌మెన్‌ను నియమించుకోవాలని భావించిన భాస్కర్ గౌడ్ తన స్నేహితుడు శివ కిషోర్ గౌడ్‌తో కలిసి పథకం రూపొందించాడు. హత్యాయత్నం జరిగితే కాని గన్‌మెన్‌లను ఇవ్వరని తెలియడంతో శివకిషోర్ తన స్నేహితుడు యదగిరితో కలిసి ఈ నెల 22 న నాగోల్‌లోని అమరావతి బార్ వద్ద పథకం రచించారు. యాదగిరి స్నేహితులు కొండా అరుణ్,సృజన్ రెడ్డి, ఆకుల ప్రశాంత్, మిరపకాయల సంతోష్ రెడ్డి, మహేష్ తదితరులు భాస్కర్ గౌడ్‌పై ఫేక్ హత్యాయత్నం చేయాలని నిర్ణయించారు. ఇందుకుగాను రూ. 2.5 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అడ్వాన్స్‌గా రూ. 50,000 ఇచ్చారు. 24న ఉప్పల్ ఏషియన్ థియేటర్ వైపు నుంచి భాస్కర్ గౌడ్ కారులో డ్రైవర్‌తో కలిసి ఉప్పల్ భగాయత్‌లోకి రాగానే వనం టీ స్టాల్ వద్ద ఉన్న శివకుమార్ స్నేహితులు డ్రైవర్‌పై, భాస్కర్ గౌడ్‌పై కత్తితో దాడి చేసి పారి పోయారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు హత్యాయత్నం బూటకమని తేల్చారు. పోలీసులను తప్పుదోవ పట్టించినందుకుగాను పలు సెక్షన్లపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. మిరపకాయల సంతోష్ రెడ్డి, మహేష్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తి, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఆరు సెల్‌ఫోన్‌లు, రూ. 2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ,ఎస్ఐ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ నగరాల సదస్సుకు రండి

మేయర్‌కు సింగపూర్ కౌన్సిల్ జనరల్ ఆహ్వానం



సాక్షి,సిటీబ్యూరో: సింగపూర్‌లో జూన్ 2 నుంచి 4 వరకు జరగనున్న 9వ ప్రపంచ నగరాల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ కౌన్సిల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నగర మేయర్ విజయలక్ష్మిని ఆహ్వానించారు. మేయర్లు, వ్యాపారవేత్తలు, పట్టణ నిపుణులు పాల్గొనే ఈ సదస్సులో లివబుల్ అండ్ సస్టైనబుల్ సిటీస్, రిజువనేట్, రీ ఇన్వెంట్, రీ ఇమేజిన్ అంశాలపై చర్చిస్తారన్నారు. స్మార్ట్ సిటీల లక్ష్యసాధనకు, అందరికీ మంచి నగర జీవితాన్ని అందించేందుకు చర్చలు ఉపకరిస్తాయన్నారు.

మార్చి 3న దయాల్బాగ్ వస్తు ప్రదర్శన

సాక్షి, సిటీబ్యూరో: రాధాస్వామి సత్సంగ్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని విద్యానగర్ ఎస్‌వీఈఎస్ హైస్కూల్ వేదికగా మార్చి 3న దయాల్బాగ్ వస్తు ప్రదర్శన–అమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక్క రోజు మాత్రమే జరిగే ఈ ప్రదర్శనలో దయాల్బాగ్, వారి అనుబంధ సంస్థల్లో తయారయ్యే నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇందులో భాగంగా బెడ్‌షీట్లు, కాటన్ చీరలు, ఆయుర్వేద మందులు, బ్యాగ్‌లు, చెప్పులు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు.

3నుంచి ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం

సాక్షి,సిటీబ్యూరో: ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం(పీటీపీ) కార్యక్రమాన్ని మార్చి 3 నుంచి 31 వరకు ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆస్తిపన్నుకు సంబంధించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. జీహెచ్ఎంసీలోని అన్ని సర్కిల్ కార్యాలయాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మార్చి 3, 10, 17, 24, 31 తేదీల్లో ఈ కార్యక్రమం ఉంటుందని, ఆస్తిపన్నుకు సంబంధించి తమ సమస్యలు పరిష్కరించుకుని, వెంటనే ఆస్తిపన్ను చెల్లించాలని కోరారు.

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



సైదాబాద్‌లో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రోనాల్డ్ రాస్

సైదాబాద్: సైదాబాద్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ పరిశీలించారు. గురువారం ఉదయం ఆయన ఎస్ఆర్‌డీపీ అధికారులతో కలిసి బ్రిడ్జి పనులను తనిఖీ చేశారు. మలక్‌పేట ఫైర్‌స్టేషన్ నుంచి సంతోష్‌నగర్ చౌరస్తా వరకు ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులో భాగంగా ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అధికారులు పనుల పురోగతిపై కమిషనర్‌కు వివరించారు.

ప్రముఖ గాయని చిన్మయిపై ఫిర్యాదు

గచ్చిబౌలి: దేశ ప్రతిష్టను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాదపై హెచ్‌సీయూ విద్యార్థి కుమార్ సాగర్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్టాగామ్ వేదికగా సీనియర్ నటి అన్నపూర్ణకు కౌంటర్‌గా చిన్మయి మాట్లాడుతూ 'భారతదేశాన్ని స్టుపిడ్ కంట్రీ, భారత దేశంలో పుట్టడం నా ఖర్మ' అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పాపం.. పసిపాప

- శ్మశానంలో ముక్కు పచ్చలారని పసికందు లభ్యం
- వదిలి వెళ్లిన గుర్తుతెలియని మహిళలు



చంచల్‌గూడ: అప్పుడే పుట్టిన ముక్కుపచ్చలారని పసికందును శ్మశానం వదిలి వెళ్లిన సంఘటన గురువారం మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చంచల్‌గూడలోని ముస్లిం శ్మశానవాటికలో పసికందు ఏడుపు విన్న స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా బొడ్డు పేగు కూడా కత్తిరించని మగ శిశువును గుర్తించి మాదన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. ఆటోలో వచ్చిన ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారని వారే చిన్నారిని వదిలివెళ్లి ఉండవచ్చునని స్థానికులు తెలిపారు. శిశువును స్థానిక మలక్‌పేట ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాల పుటేజీను పరిశీలిస్తున్నారు.

హజ్ సేవకులుగా 26 మంది

సాక్షి సిటీబ్యూరో: 2024 హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు సహకరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 26 మందిని సేవకులుగా ఎంపిక చేసినట్లు రాష్ట్ర హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ అధికారి షేక్ లియాకత్ తెలిపారు. గురువారం హజ్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హజ్ సేవకుల కోసం మొత్తం 180 దరఖాస్తులురాగా వారిలో రాగా పరిశీలించి అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు. 26 మందిలో 22 మంది వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఉండగా నలుగురు హజ్ కమిటీ, వక్ఫ్ బోర్డు ఉద్యోగులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

వృద్ధ డ్రగ్ పెడ్లర్ అరెస్ట్



సాక్షి, సిటీబ్యూరో: హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న 71 ఏళ్ల వృద్ధ డ్రగ్ పెడ్లర్‌ను మేడ్చల్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ) పోలీసులు గురువారం పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. ఏపీలోని అనకాపల్లికి చెందిన కుర్రు శంకర్ రావు మాదకద్రవ్యాలను రవాణా చేసేవాడు. ఆంధ్ర ఒడిశా సరిహద్దులోని గుర్తు తెలియని వ్యక్తుల నుంచి రూ.5 లక్షల విలువ చేసే హాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసిన అతను స్వీట్ బాక్స్‌లో ప్యాక్ చేసి నగరానికి తీసుకువచ్చాడు. గురువారం దుండిగల్ పోలీసు స్టేషన్ పరిధిలోని గండిమైసమ్మ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా.. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని లీటరు హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. అతను 2019 మార్చి 1న 744.2 కిలోల గంజాయిని తరలిస్తూ రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. ఈ కేసులో అతడికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. గత అక్టోబర్‌లో జైలు నుంచి బయటికి వచ్చిన శంకర్ రావు ప్రవృత్తిని మార్చుకోలేదు. తాజాగా హాష్ ఆయిల్ సరఫరా చేస్తూ మేడ్చల్ ఎస్ఓటీకి చిక్కాడు. అయితే ఎవరికి విక్రయించేందుకు సరుకును తీసుకొచ్చాడనే విషయంపై దుండిగల్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

తారలు దిగి వచ్చిన వేళ..

- హయత్‌నగర్‌లో సినీతారల సందడి
- సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం..



సీఎంఆర్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సినీ తారలు అషికా రంగనాథ్, అమృత అయ్యర్

లింగోజిగూడ: తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ షాపింగ్ మాల్ హయత్‌నగర్‌లోని భాగ్యలత కమాన్ ఏర్పాటు చేసిన షోరూమ్‌ను గురువారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీతారలు అషికా రంగనాథ్, అమృత అయ్యర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం అన్ని సెక్షన్లు తిరుగుతూ డిజైన్లు పరిశీలించారు. సీఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 40 ఏళ్లుగా తెలుగు ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ, హయత్‌నగర్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్‌రెడ్డి, జార్జి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, వజ్రం కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ కోల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యంవీఎస్ఆర్‌లో డ్యాప్కామ్-24 అంతర్జాతీయ సదస్సు



సాక్షి, సిటీబ్యూరో: నాదర్‌గుల్‌లోని ఇంజినీరింగ్ కళాశాల యంవీఎస్ఆర్ ఆధ్వర్యంలో డేటా అక్విసిషన్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్–24 అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., యంవీఎస్ఆర్ సీఎస్సీలో వినూత్నమైన అంతర్జాతీయ స్థాయి సదస్సును పారంభించడం గర్వకారణమని సంస్థ యాజమాన్యాన్ని, హెచ్ఓడి ప్రొ.ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలోని డ్యాప్కామ్–24 కమిటీని అభినందించారు. అధునాతన సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, డేటా విశ్లేషణ పురోగతి, ప్రాసెసింగ్–కమ్యూనికేషన్ తదితర అంశాల్లో విజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన రుమేనియా దేశం, గలాటి యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మొరారు లుమినిటా మూడురోజులపాటు సదస్సును పర్యవేక్షిస్తారని డా.సంధ్య తెలిపారు. ఇందులో భాగంగా దేశ విదేశాల నుంచి 600 మంది రచయితలు, 200 పేపర్లు సమర్పించగా.. చివరగా 32 పేపర్లు టేలర్ అండ్ ఫ్రాన్సిస్, 23 పేపర్లు యూజీసీకి ఎంపికయ్యాయన్నారు. కార్యక్రమంలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కేవీఆర్ కశ్యప్, లక్ష్మీనారాయణ, డా.కేపీ శ్రీనివాస్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్‌జీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా 'ఇన్నోవేషన్ యాత్ర'...

- అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్,
- కాకతీయ శాండ్‌బాక్స్ ఆధ్వర్యంలో నిర్వహణ..
- ఐదు రోజుల పాటు దాదాపు 800 కి.మీ విజ్ఞాన యాత్ర

సాక్షి, సిటీబ్యూరో: ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంశాల్లో అవగాహన పెంచడంతో పాటు ఈ వేదికలను అనుసంధానం చేయడమే లక్ష్యంగా ఈ నెల 12 నుంచి 16 వరకు ప్రత్యేకంగా 'ఇన్నోవేషన్ యాత్ర - 2024' జరగనుంది. అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్, కాకతీయ శాండ్‌బాక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఇన్నోవేషన్ బస్సు యాత్ర నిర్వహించనున్నారు. స్టేట్ ఇన్నోవేషన్ కౌన్సిల్, నవమ్ ఫౌండేషన్, ఏజీ హబ్, అడ్వెంచర్ పార్క్, ఏబీసీ–జీఎన్ఐటీఎస్, పల్లె సృజన, కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలు ఈ యాత్రలో భాగస్వామ్యం కానున్నాయి. ఐదు రోజుల పాటు 60 యాత్రికులతో, 6 గమ్య స్థానాల్లో దాదాపు 800 కి.మీ పైగా కొనసాగే ఈ బస్సు యాత్ర కోసం 18– 35 ఏళ్ల మధ్య వయస్కులు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్రలో భాగంగా వ్యవస్థాపకులు, స్థానిక ఆవిష్కర్తలు, కళాకారులతో అనుసంధానమవుతూ., ఆయా రంగాల్లోని నైపుణ్యాలు, మెళకువలపై అవగాహన పొందవచ్చు. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లోని సవాళ్లను సృజనాత్మకంగా ఎదుర్కోవడానికి, వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలను ఈ యాత్రలో తెలుసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లోని ప్రముఖ ఇన్నోవేటర్లు, కళాకారులు, అంకుర సంస్థల వ్యవస్థాపకులను నేరుగా కలిపి పలు అంశాలపైన అవగాహన ఏర్పరచుకుంటారని నిర్వాహకులు వివరించారు.

సెంచరీ దొంగ అరెస్టు

అల్వాల్: వందకుపైగా దొంగతనాలు చేసి తప్పించుకుని తిరుగుతున్న పాత నేరస్తుడిని అల్వాల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అల్వాల్ డీఐ ప్రమోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ అనేకమార్లు జైలుకు వెళ్లి వచ్చిన పాత నేరస్తుడైన శాలిబండకు చెందిన మహ్మద్ అవేజ్ అహ్మద్(42) దొంగతనమే వృత్తిగా జీవనం కొనసాగిస్తున్నాడు. అవేజ్ అహ్మద్ మొదటిసారి 2005లో దొంగతనం కేసులో పోలీసులకు దొరికి జైలుకు వెళ్లడం జరిగింది. ఆ తర్వాత దొంగతనమే వృత్తిగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ బంగారు ఆభరణాలతో పాటు నగదును అపహరించాడు. అతడిపై 2001లో కూకట్‌పల్లి, 2016లో మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లలో పీడీ యాక్టు పెట్టినా ప్రవర్తనలో మార్పులు రాలేదు. దాదాపు వందకు పైగా దొంగతనం కేసుల్లో అవేజ్ అహ్మద్ నిందితుడి ఉన్నాడని వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ఫిబ్రవరి 28న అవేజ్ అహ్మద్, అతడికి సహకరించిన సలామ్ బిమ్‌లను అరెస్ట్ చేసి విచారించగా సరూర్‌నగర్, మేడిపల్లి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో చేసిన దొంగతనాలను సైతం నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కేపీహెచ్‌బీకాలనీలో కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం



సమావేశంలో మట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కూకట్‌పల్లి: కార్యకర్తల కృషితోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీకాలనీలో జరిగిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందడంతోనే రాష్ట్రంలో పార్టీ బలోపేతమైందన్నారు. ఇందులో కూకట్‌పల్లి కార్యకర్తల శ్రమ ఎంతో ఉందన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు ఎదిగిన రేవంత్ రెడ్డికి కార్యకర్తల ఇబ్బందులు తెలుసని, ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూస్తారన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలంతా తన బంధువులని వారికి ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేటీఆర్ ముఖ్యమంత్రిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయమని సవాల్ విసరటం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్‌పై పోటీ చేసేందుకు సామాన్య కార్యకర్త చాలని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇప్పటికే మహిళలందరూ ఆర్‌టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 17 సీట్లు గెలిచి సోనియా గాంధీకి బహుమతి ఇవ్వాలని కోరారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఇటీవల కాలంలోనే ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రూ.10 కోట్లు కేటాయించటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎం. లక్ష్మయ్య, పుష్పారెడ్డి, శేరి సతీష్‌రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, సంతోష్, రాజు ముదిరాజ్, ఉపేందర్‌రెడ్డి, గంధం రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ నుంచి పోటీ చేసిన సంజీవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా బాలానగర్‌కు చెందిన సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, శివకుమార్ పటేల్, పులి రాజుతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

2&3 BHK
KRISHNA Nivas
@ Road no 9, Phase II
NJR KLR Nagar, Medchal.
RERA No. P02500001196



•As per Vaasthu •Generator Backup
•24 hrs Water •Near CMR School
•Video Door Phone •Ample Car Parking
Ludhani Estates Pvt. Ltd.
Contact: 8106 287 873
9963 814 987
040 4855 3255

Real Estate

CONSULTANCY SERVICES
■ HMDA / LRS, Layout Plans, LRS, Buildings, Godowns, CLU, Industrial Services @ SJC Complex Ameerpet. 9347307793. [H-787807]

FLAT FOR SALE
■ నాచారం మానిక్ చంద్ రోడ్‌లో 2 BHK, 3 BHK Flats అమ్మకానికి కలవు, Ready to Occupy Per Sq. Feet 5100/-. ఫోన్: 8142750036 / 9440792796 [H-799762]
■ ఉప్పల్ బగాయత్ నాగోల్ Metro Station దగ్గరలో 3 BHK Flats, 1630, 1740 Sq. Feets New Construction అమ్మకమునకు కలదు. సంప్ర: 9381239765. [H-799763]
■ Kapra, Next to D-Mart Last Few 2 & 3 BHK Flats For Resale Gated Community, Clubhouse, Swimmingpool. No GST. Call: 08069045555 [H-787946]
■ Premium Ready to Occupy Near Sahara Estates Beside 100 FEET 2 ROADS, 2bhk,1110 SFT, LB NAGAR 3bhk,2700 SFT & Vanastlipuram 260 yds Land For Sale. PH: 9396145146. [H-801485]

HOUSE FOR SALE
■ మహేశ్వరంలో 76 లక్షలకే 167 చ॥గ॥ గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు 90% బ్యాంక్‌లోన్ కలదు. సంప్ర: 7989493073. [H-799702]

LAND FOR SALE
■ నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకి, 5 గుంటలు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 6304614531. [H-787929]
■ అద్దంకి దగ్గరలో అన్ని వసతులతో, అందుబాటు ధరలో వ్యవసాయ భూమి 56 ఎ॥ Red Soil-Clear Title పూర్తి నీటి వసతి Roadface అన్ని రకాల తోటలకు అనువైన భూమి. ఫోన్: 9494563339. [HA-6733]

PLOT FOR SALE
■ ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో HMDA, Rera పర్మిషన్‌తో డెవలప్ చేయబడిన 150 గజాల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 9603061171, 9603061171. [H-799764]
■ Nest Infra Developers, ఔషాపూర్ & బీబీ నగర్‌లలో With Rera HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ కలదు, సంప్ర: 9553161615. [H-801676]

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [HA-799908]
■ షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో గజం 15999/- వేలకే HMDA APPROVED తో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9030591797. [H-787928]
■ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787939]
■ VJA, మంగళగిరి, బెంజినర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న మాజీవీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర : ✆ 97033 13505 [B-220]
■ 450 Sq.yards Walkable From Ramachandraguda Panchayathi, Mansanpally. Rs. 20k Per sq.yard. Call: 8790766170. [H-787935]

Services

BUSINESS SERVICE
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801583]

BUSINESS OFFER
■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన LED's, TU's AC's, Mobiles కొత్తవి కొనబడును/ అమ్మబడును. EMI, CREDITCARD లో బ్యాలెన్స్ ఉన్నవారికి SPOT పర్సనల్/బిజినెస్ ఫైనాన్స్ సలహాలు Vacant Chits 1 Lakhs to 1 Crore. PH: 9100729947. [HA-3645]

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, Nandireddy Praneeth Reddy S/o Nandireddy Jaya Raghu Rami Reddy R/o Plot No. 19-271, Behind Hmt, Swarnapuri, Hyderabad, Sangareddy, Telangana, have changed my name to Nandireddy Guru Praneeth Reddy. [DA-32696]
■ I, Naga Venkata Saikrishna maddipalla R/o # Flat No. 101, B Block, Coconut Grove Apt, Jaya Surya Nagar Colony, Munuganoor, Rangareddy, Telangana - 501511, have changed my name to Naga Venkata Sai Krishna Maddipalla [JA-40646]
■ I, SUNITHA KUMARI MOGILICHERLA # 305, Padmavathi Villa Apt, A S Raju Nagar, Kukatpally, Hyd -72, has changed my name as "SUNITHA MOGILICHERLA" for all records purpose [H-799705]

OLD AGE HOME
■ నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

TOURS & TRAVELS
■ SVS టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదా పుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ యాత్రలకొరకు సంప్ర: 9030123243 / 7386579123. [H-799761]

Wanted
■ BHEL పటాన్‌చెరువు, Paradise పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "సెక్యూరిటీగార్డులు" కావలెను. పరిసర ప్రాంతాల వారికి అధిక ప్రాధాన్యత మంచి జీతం ఇవ్వబడును. స్వామి 9392143108 / 9652520827 [HA-13603]
■ డైరెక్ట్ హోటల్ జాబ్స్, ఫీజు లేదు, హైదరాబాద్‌లోని 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు కేటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. జీ.12-16 వేలు, రూమ్+ఫుడ్ ఫ్రీ ఇది కన్సల్టెన్సీ కాదు, Age: 18 - 30. ఫోన్: 9989978685. [H-799703]
■ మహిళలు/పురుషులు మా కంపెనీ కొరకు 18–50 సం॥ లోపు అర్జెంటుగా కావలెను. జీ: 15–30 వేల వరకు. ఫ్రీ రూమ్+భోజనం డైరెక్ట్ జాబ్ ఫోన్: 8886733005. [H-799805]
■ రిసెప్షనిస్ట్ టెలికాలర్స్, విలేకర్లు, వీడియా ఎడిటర్లు, కలెక్షన్స్, DTP, డ్రైవర్లు, కుక్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్. జీ: 15k - 20k ఫ్రీ హాస్టల్. ఫోన్: 9100729447. [HA-3644]
■ రిసెప్షనిస్ట్, టెలికాలర్, విలేకర్లు, వీడియో ఎడిటర్లు, కలెక్షన్స్, DTP, డ్రైవర్లు, కుక్స్, సూ॥ వైజర్, హెల్పర్స్ జీ॥ 15–18k, ఫ్రీ హాస్టల్ @ 9505288777, ఉప్పల్, కొంపల్లి. [H-801672]
■ Wanted Male Academic Principals, Vice Principals, incharges and Female Tele callers, Qualification Any Degree /P.G, Age Limit: Male 25 to 45years, Female:21 to 45years. Salary: 10,000 /- to 40,000/- Location: Dilshuknagar & Ameerpeta. Cont: 9100069434 [G-5113]
■ Mylabs is looking for Marketing Executives in Boduppal, Hyderabad. Experience in Marketing is mandatory. Salary 15K - 25K + Incentives + Petrol Allowances. Cont: 8106112401. [W-1200990]

FACULTY TEACHERS
■ Vasavi Public School, Himayathnagar, Ph: 040 - 23221712, 23220975. Walk - in - Interviews on 03.03.2024 from 09:30 am. to 01 pm. For Teachers in All Subjects, Pre-Primary, Computer / Coding, PET, Special Educator. Salary is not a Constraint. Attractive Remuneration to Deserving Candidates, Including Earned Leaves and Gratuity. You are Required to Bring Copies of your Testimonials & Last Drawn Salary Certificate / Supporting Documents. [HA-470]
■ Wanted Teachers & Principals for a Leading Corporate School. Minimum Salary Offered: 1) Principal 50,000. 2) Pre & Primary Teachers 15,000 - 20,000. 3) High School Teachers 25,000. Female Candidates with Good English Communication Skills, Both Trained & UnTrained are Preferred. Contact: 7337337701 [HA-13602]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

జోన్ సెంటర్స్
వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

మేరు సంఘానికి త్వరలో ఎన్నికలు

హిమాయత్‌నగర్: తెలంగాణ మేరు సంఘానికి త్వరలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించుకుని నూతన కమిటీల జాబితాను రాష్ట్ర సంఘం కార్యాలయానికి పంపించాలని సంఘ అడ్‌హక్ కమిటీ కోరింది. గురువారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ట్రస్ట్–చైర్మన్ పి.నర్సింగ్‌రావు, ముఖ్య సలహాదారు కె.భాస్కర్‌రావు, అడహక్ కమిటీ కన్వీనర్ అడపా వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్నికలు జరిగాయని, ఇంకా కొన్ని జిల్లాల్లో మాత్రమే జరగాల్సి ఉందన్నారు. మార్చి 31వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించుకోవాలని ఆ తరువాత పేర్ల జాబితాను పంపించినా అంగీకరించమన్నారు. ఇప్పటి వరకు వివిధ జిల్లాల నుంచి 9 వేల మంది తమ పేర్ల జాబితాను పంపారన్నారు. మిగిలిన సభ్యులు వెంటనే వాని పేర్లను పంపాలని వారు కోరారు. నాయకులు ఎస్.బి. సంగేశ్వర్, డి.నర్సింగ్‌రావు, కె.వెంకటేశ్ పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకంగా రక్తదాన కార్యక్రమాలు

లక్డీకాపూల్: వాసవి ఫౌండేషన్ సామాజిక స్పృహతో ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఫౌండేషన్ నిర్వాహకులు అభిషేక్ చంద, సౌమ్య చంద పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌తో కలిసి నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ విజయవంతం అయిందన్నారు. తమ ఫౌండేషన్ మానన జీవితాలను పరిరక్షించడమే ప్రామాణికంగా రక్తదాన శిబిరాలను విస్తృతపర్చనున్నట్టు తెలిపారు. ప్రాణపాయస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారికి కొత్త జీవితాలను అందించాలన్న కృతనిశ్చయంతో వాసవి ఫౌండేషన్ ఉందన్నారు.

కాంగ్రెస్ నేతల సంబరాలు

రహమత్‌నగర్: తెలంగాణ ప్రభుత్వం కొత్తగా డీఎస్సీ ప్రకటించడం హర్షణీయమని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించడం పట్ల బోరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసుల మహేష్‌గౌడ్ నేతృత్వంలో పలు ప్రాంతాల్లో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. నాయకులు నర్సింహ, ఇమ్రాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి తన కార్యాలయంలో మాట్లాడుతూ... డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగ యువత ఎంతో సంతోషంగా ఉందన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని జ్ఞాని జైల్ సింగ్ నగర్ బస్తీలో ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను గురువారం షేక్‌పేట్ మండల రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. గతంలో ఇక్కడ ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఉండగా కబ్జాదారులు దాన్ని తొలగించి నిర్మాణాలు చేపట్టగా ఫిర్యాదు అందిన రెవెన్యూ అధికారులు ఆ ప్రభుత్వ స్థలంలో తిరిగి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని సుమారు 150 గజాల స్థలంలో అంగన్‌వాడి కేంద్ర నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు వెళ్లిన గంట సేపటికే కబ్జాదారులు తిరిగి ఆ బోర్డును తొలగించి రెవెన్యూ అధికారులకు సవాల్ విసరడం గమన్హారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని ఈ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

దారి దోపిడీలకు పాల్పడుతున్న ఆరుగురి అరెస్టు

పంజగుట్ట: చెడు అలవాట్లకు బానిసై, మద్యం మత్తులో దారి దోపిడీలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను పంజగుట్ట పోలీసులు అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. పోలీసుల సమాచారం మేరకు... చాంద్రాయణగుట్ట, ఎల్లమ్మబండ ప్రాంతాలకు చెందిన దుధాని బాధుర్ సింగ్, టీకు నవీన్, గురుదర్ సింగ్ అలియాస్ గురుదేవ్ సింగ్, సయ్యద్ గౌస్ పాషా, షేక్ అల్తాఫ్ అలియాస్ మస్తాన్, మోదేమ్ తుల్జారామ్‌లు స్నేహితులు. వీరంతా చెడు అలవాట్లకు బానిసై త్వరగా డబ్బు సంపాదించేందుకు నేరాలకు పాల్పడుతుంటారు. వీరు ఫిబ్రవరి 25న అందరూ కలిసి డబ్బులు వేసుకుని మద్యం తాగారు. మద్యం తాగిన తర్వాత సయ్యద్ గౌస్ పాషాకు చెందిన ఆటోలో బయలు దేరారు. తెల్లవారు జామున 3:30 ప్రాంతంలో ఎర్రమంజిల్ జీవీకే మాల్ పక్కలైన్ నుండి ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి, వెనక ఓ యువతి ద్విచక్ర వాహనంపై వెళ్లడం గమనించారు. అతన్ని అడ్డుకుని అతనిపై దాడిచేసి కత్తిచూపించి డబ్బులు లాక్కునేందుకు, మెడలో బంగారు గొలుసు లాక్కునేందుకు యత్నించారు. అతని ఫోన్ కింద పడిపోగానే నిందితులు ఫోన్ లాక్కుని ఆటోలో పరారయ్యారు. బాధితుడు లంగర్‌హౌస్‌కు చెందిన నరేష్ కుమార్ పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు పంజగుట్ట క్రైమ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మాజీ హెల్త్ డైరెక్టర్ అక్రమాలపై విచారణ చేయించాలి

పంజగుట్ట: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు వలంటరీ రిటైర్‌మెంట్ అంగీకరించకుండా అతను చేసిన అక్రమాలపై విచారణ చేసి దోచుకున్న సొమ్మును జప్తు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనియన్ జేఏసీ డిమాండ్ చేసింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, దళిత, మాదిగ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్ మాదిగ, బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎస్.కె.ప్రసన్న మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఆయన బీఆర్‌ఎస్ కార్యకర్తలా పనిచేశారని ఆరోపించారు.

డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు 'వరల్డ్ ఐకాన్స్ 21' అవార్డు



బంజారాహిల్స్: ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు 'వరల్డ్ ఐకాన్స్ 21' అవార్డు వరించింది. ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన పది మంది నేత్ర వైద్య నిపుణులలో ఒకరిగా గుర్తించింది. ఇండోనేషియాలోని బాలిలో జరిగిన 39వ ఆసియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ సమావేశంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుతో పాటు ప్రపంచంలో 23 మంది అత్యంత ప్రభావవంతమైన నేత్ర వైద్య నిపుణులకు వరల్డ్ ఐకాన్స్ 21 అవార్డుతో సత్కరించారు. 21వ శతాబ్దంలో నేత్ర సంరక్షణలో ఆయన అసాధారమైన కృషికి టాప్–10లో నిలిచారు. ఈ గుర్తింపునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీయుడు డాక్టర్ రావు. డాక్టర్ రావు ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్‌కి మాజీ చైర్‌గా ఉండేవారు. ఈ పాత్రలో ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు గ్లోబల్ విజన్ 2020 ది రైట్ టు సైట్‌కి నాయకత్వం వహించారు.

కొత్త చెరువులో 'బాక్స్ డ్రెయిన్' వివాదాస్పదం



- చెరువు నీటిని వదలేస్తామంటున్న అధికారులు
- అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న బస్తీవాసులు
- నాలాలో నిండిన వ్యర్థాలను తొలగించాలని డిమాండ్
- నాలాలపై ఉన్న బ్రిడ్జిల ఎత్తు పెంచాలని సూచన
- చెరువు నీళ్లు వదిలేస్తే మురుగంతా ఇళ్లను ముంచేస్తుందని ఆందోళన
- ఏకమైన 15 బస్తీల నివాసితులు
- పరిస్థితిని పరిశీలించిన జోనల్ కమిషనర్

బంజారాహిల్స్: షేక్‌పేట మండలం ఫిలింనగర్‌లోని కొత్త చెరువులో కలుస్తున్న మురుగు నీటిని నాలాలోకి మళ్లించేందుకు చెరువు లోపల ఇరిగేషన్ శాఖ చేపట్టిన బాక్స్ డ్రెయిన్ నాలా నిర్మాణ పనులు వివాదాస్పదంగా తయారయ్యాయి. ఈ నాలా నిర్మాణంలో భాగంగా ఇప్పుడు ఉన్న చెరువు నీటిని పక్కనే ఉన్న ఎంజీనగర్ బుల్కాపూర్ నాలాలోకి వదిలిపెట్టి ఆ తర్వాత మురుగునీటి బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రతిపాదించి ఆ మేరకు నిర్మాణ పనులకు తెరదీశారు. అయితే చెరువు నీళ్ల విడుదల చేయడం ద్వారా తమకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని, అసలే వ్యర్థాలతో నిండిపోయిన నాలాలోకి చెరువు నీటిని వదిలేస్తే బస్తీల్లో ఇళ్లలోకి వస్తాయని, మురుగు అంతా వెనక్కి తన్నుకొస్తుందని, దీని వల్ల అనారోగ్య వాతావరణం నెలకొంటుందని స్థానికులు పనులను అడ్డుకున్నారు. దీంతో కొద్ది రోజులుగా స్థానికులకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు మధ్య సంప్రదింపులు జరుపుతున్నా సమస్య ఒక కొలిక్కి రాలేదు. ఈ నాలా వెంబడి బస్తీవాసులంతా ఏకమై ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువు నీటిని బుల్కాపూర్ నాలాలోకి వదలవద్దని తాము చేసిన సూచనలను అమలుచేస్తేనే పనులు జరుపుకోవడానికి అనుమతిస్తామని అంటున్నారు.



ఎంజీనగర్ నాలాలో నిండిపోయిన వ్యర్థాలు

బస్తీవాసుల అభ్యంతరాలు ఇవీ...

ఫిలింనగర్‌లోని కొత్తచెరువులోకి కొన్నేళ్ల క్రితమే పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలనీ అపార్ట్‌మెంట్ వాసుల డ్రైనేజీ వ్యవస్థను అడ్డదారిలో కలిపారు. దీంతో చెరువు అంతా కలుషితమైంది. మురుగునీటితో నిండిపోయింది. ఇది మురుగు నీటి కుంటగా మారి దుర్వాసన, దుర్గంధంతో స్థానికులు నరకాన్ని చూస్తున్నారు.

- ఈ నేపథ్యంలోనే కొత్త చెరువులో నుంచి ఈ మురుగునీటి వ్యవస్థను మళ్లించేందుకు రూ. 2.47 కోట్లు విడుదల చేసి రెండు మీటర్ల వెడల్పు, 400 మీటర్ల పొడవుతో బాక్స్‌డ్రెయిన్ నిర్మాణాన్ని ప్రారంభించారు.
- ఈ నిర్మాణం జరగాలంటే చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తోడేయాల్సి ఉంటుంది.
- నీటిని ఒక్కసారిగా వదిలేస్తే అసలే బురదతో నిండిపోయిన నాలా పొంగిపొర్లుతుందని, నీళ్లన్నీ ఇళ్లల్లోకి వస్తాయంటూ ఎంజీనగర్ నేతలు గౌరీశంకర్, హనుమంతుగౌడ్‌తో పాటు పలువురు ఆరోపించారు. నాలాపై నిర్మించిన ఎత్తును పెంచాలని, నాలాలో నుంచి పూర్తిగా బురద, వ్యర్థాలు తొలగించి అప్పుడు చెరువు నీటిని వదిలేస్తే తమకు అభ్యంతరం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
- ఈ పనులను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గురువారం పరిశీలించి స్థానికులతో మాట్లాడి డ్రెయిన్ నిర్మాణం పూర్తయిన తర్వాత నాలాలో నుంచి వ్యర్థాలు తొలగించిన తరువాతనే చెరువు నీటిని వదులుతారని స్పష్టం చేశారు.



కొత్త చెరువు వద్ద బస్తీవాసులతో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్

- బుల్కాపూర్ నాలా వెంబడి ఉన్న బీజేఆర్‌నగర్, అంబేద్కర్‌నగర్, ఎంజీనగర్, బసవతారకంనగర్, హకీంషా కాలనీ, ఫాతిమాకాలనీ, మినీ జానకీనగర్, హకీంపేట, ఐఎస్‌కాలనీ తదితర 15 బస్తీలు మురుగుతో మునిగిపోయే ప్రమాదం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువు నీటిని నాలాలోకి వదలవద్దని హకీంషా కాలనీ అధ్యక్షుడు ఆరీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు. చెరువుకు మూడు తూములు ఉండేవని, రెండు పూడుకుపోయాయని, ఒక్కటి మాత్రమే పనిచేస్తుందని, ఆ రెండు తూములను కూడా పునరుద్ధరిస్తే బాగుంటుందని, దీని వల్ల చెరువు నీటిని ఎలాంటి అవాంతరాలు లేకుండా కిందికి వదిలేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు.
- బుల్కాపూర్ నాలాపై ఎంజీనగర్, బసవతారకనగర్, హకీంషా కాలనీ వరకు ఐదు బ్రిడ్జిలు ఉన్నాయని, ఇవి నాలాకు సమాంతరంగా కుంగిపోయాయని, వీటి ఎత్తు పెంచాలని మీర్జా అనే స్థానికుడు డిమాండ్ చేశారు.

శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు



బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా కె.శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. మీడియా అకాడమీ కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

3న ఆనంద్‌నగర్‌కాలనీ బస్తీ ఎన్నికలు



నామినేషన్లను ఇస్తున్న ఆకాష్, చంద్రశేఖర్

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీ బస్తీ ఎన్నికలకు ఎస్.ఎస్.కె.ఆకాష్, ఎం.చంద్రశేఖర్ గురువారం నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల అధికారులు బాలేష్, వెంకటేష్‌లకు తమ నామినేషన్లను అందజేశారు. దాదాపు సంవత్సరం తర్వాత ఎన్నికలు ప్రక్రియ ముందుకు సాగిందని, మార్చి 3వ తేదీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎవరు గెలిచినా బస్తీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

మానవ మేధస్సుకు కృతిమ మేధస్సు ప్రత్యామ్నాయం కాదు



బంజారాహిల్స్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధస్సు సృజనాత్మకత, చాతుర్యాన్ని పెంపొందించే సాధనం మాత్రమేనన్నారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని అమ్జద్ అలీఖాన్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ సెమినార్ హాల్‌లో గురువారం 'విద్యార్థుల నైపుణ్యం పెంపుదల కోసం ఏ1 సాధనాలను ఎలా ఉపయోగించాలి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. విశిష్ట వక్తలుగా ప్రోగ్రాం హెడ్ వై.రామకృష్ణ, ఐపీఈ నుంచి డాక్టర్ విజయ్‌కుమార్‌లు హాజరై నైపుణ్యాభివృద్ధిలో ఏ1 పాత్రపై విలువైన సందేశాన్ని అందించారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఏ1ని ఉపయోగించడం అవసరమన్నారు. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, రేపటి తరానికి సవాళ్ళు, అవకాశాల కోసం విద్యార్థులను సిద్ధం చేసే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలల నుంచి 80 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ రావత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై దాష్టీకం

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హాస్టల్ భవన యజమానురాలి మృతి
- హాస్టల్ ఖాళీ చేయమన్నందుకు స్విగ్గీబాయ్‌తో యాక్సిడెంట్ చేయించారని ఆరోపణ



మృతి చెందిన రమణమ్మ (ఫైల్)

వెంగళరావునగర్: వెస్ట్ శ్రీనివాసనగర్‌కాలనీకి చెందిన హాస్టల్ భవన యజమాని రమణమ్మ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని హాస్టల్‌కు తీసుకురావద్దంటూ నిర్వాహకురాలు అడ్డుకోవడమే కాకుండా మృతురాలి బంధువులపైనే కేసు పెట్టిన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మణికొండ ప్రాంతానికి చెందిన ఎస్.రమణమ్మకు వెస్ట్ శ్రీనివాసనగర్‌కాలనీలో జీ ప్లస్ 5 ఉన్న బిల్డింగ్ ఉంది. కొన్నేళ్ల కిందట రామతులసి అనే మహిళ ఆ ఇంటిని లేడీస్ హాస్టల్ నిర్వహణ కోసం అద్దెకు తీసుకుంది. ఇటీవల ఆమె అగ్రిమెంట్ పూర్తయింది. దాంతో యజమాని రమణమ్మ బిల్డింగ్‌ను ఖాళీ చేయమని రామతులసికి చెప్పింది. ఆమె ఖాళీ చేయకపోగా మారుతీ అనే వ్యక్తి సాయంతో కోర్టులో కేసు వేసి స్టేటస్‌కో ఆర్డర్ తెచ్చుకుంది. ఈ నెల 7వ తేదీన కోర్టు స్టేటస్ కో ఆర్డర్‌ను రద్దు చేసింది. అయినా రామతులసి ఇంటిని ఖాళీ చేయకపోగా కొన్ని పేపర్లపై సంతకం చేయాలంటూ బెదిరింపులకు గురి చేసింది. ఇదిలా ఉండగా ఈ నెల 11న వెస్ట్ శ్రీనివాసనగర్‌కాలనీలో మీటింగ్‌కు హాజరయ్యేందుకు రమణమ్మ వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఆమెను ఢీ కొట్టి వెళ్లాడు. రమణమ్మ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. మృతదేహాన్ని హాస్టల్ వద్దకు తీసుకువచ్చి సంతాపం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తుండగా రామతులసి పలువురు వచ్చి వారిపై తమపై దాడి చేశారని బంధువులు తెలియజేశారు. రమణమ్మపై గుర్తు తెలియని వ్యక్తితో దాడి చేయించి ఆమె మృతికి కారణమైన రామతులసిపై చర్యలు తీసుకోవాలని బంధువులు పోలీసులను కోరుతున్నారు. తమకు న్యాయం చేయాల్సిన పోలీసులు రామతులసికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా హాస్టల్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గస్తీ ఏర్పాటు చేశామని ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. తనపై దాడి చేసినట్లు రామతులసి ఫిర్యాదు చేసినందున రమణమ్మ బంధువులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పీజేఆర్ కమ్యూనిటీ హాల్‌ను మరింత అభివృద్ధి చేయండి



వినతి పత్రాన్ని అందిస్తున్న ఎల్లారెడ్డిగూడ బస్తీవాసులు

శ్రీనగర్‌కాలనీ: ఎల్లారెడ్డిగూడ పీజేఆర్ కమ్యూనిటీ హాల్ పరిస్థితి చాలా దారుణంగా ఉందని, రూ. లక్షలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేశామని చెబుతున్నా అలాంటిది కనబడట్లేదని జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్‌యాదవ్, బస్తీవాసులు ఆరోపించారు. పీజేఆర్ కమ్యూనిటీ హాల్ సమస్యలపై గురువారం డీఎంసీ జగన్‌ను కలిసి వినతిని అందజేశారు. బస్తీ పేదల శుభకార్యాలకు అనువుగా గత కాంగ్రెస్ హయాంలో పీజేఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగిందన్నారు. తదుపరి రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశారని అన్నారు. శుభకార్యాలకు పేదల నుంచి కొందరు టీఆర్‌ఎస్ నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పీజేఆర్ కమ్యూనిటీ హాల్ ప్రజలదని, అధికారులు ఈ కమ్యూనిటీ హాల్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వస్తే పేదలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బస్తీవాసులు వేణు, అశోక్, హరి, కిట్టు, రాంచందర్, యాదయ్య పాల్గొన్నారు.

మాజీ స్నేహితురాలిపై లైంగిక వేధింపులు

యువకుడిపై మధురానగర్ పోలీసుల కేసు నమోదు

వెంగళరావునగర్: మాజీ స్నేహితురాలిని ఓ యువకుడు లైంగిక వేధింపులకు గురి చేస్తున్న సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు... కరీంనగర్ ప్రాంతానికి చెందిన ఓ యువతి గతంలో అమీర్‌పేటలోని టీసీఎస్ కంపెనీలో పనిచేసేది. ఆ సమయంలో చిట్టిబాబు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. స్నేహంగా ఉంటూ వెంగళరావునగర్‌లోని శ్రీకవిత లేడీస్ హాస్టల్ వరకు వచ్చేవాడు. అయితే ఆమె వ్యక్తిగత కారణాల వల్ల గత ఏడాది నవంబర్‌లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి అతని నుంచి దూరంగా ఉంటుంది. అయినా చిట్టిబాబు తరచూ ఆమెను శారీరకంగా కలవాలని వేధించేవాడు. విసుగుచెందిన ఆమె గురువారం తన సోదరుడు సృజన్ తేజ్‌తో కలిసి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అల్లుడి ఇంటికొచ్చిన మామ అదృశ్యం



దుక్కి నాగరాజు

బంజారాహిల్స్: నగరంలో ఉంటున్న అల్లుడి ఇంటికి వచ్చిన మామ అదృశ్యమైన సంఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు... కామారెడ్డి జిల్లా మద్నూర్‌కు చెందిన బండివర్ చంద్రశేఖర్ తన కుటుంబంతో కలిసి ఫిలింనగర్ వినాయక్‌నగర్‌లో ఉంటున్నాడు. తన మామ దుక్కి నాగరాజు(50) ఫిబ్రవరి 24న తన అల్లుడి ఇంటికి వచ్చాడు. 25న అత్త, మామలతో పాటు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు కలిసి అపోలో పార్కింగ్ గార్డెన్ ప్రాంతానికి వెళ్లి అక్కడ కొద్ది సేపు గడిపారు. తిరిగి వచ్చే సమయంలో అపోలో జనరల్ ఆస్పత్రికి చేరుకుని వెనక్కి తిరిగేసరికి మామ నాగరాజు కనిపించలేదు. దీంతో ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దాడి కేసులో నిందితుల అరెస్ట్

బంజారాహిల్స్: యువకులపై దాడి చేసిన సంఘటనలో ఐదుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల సమాచారం మేరకు... వెంకటగిరి ప్రాంతంలో నివసించే సయ్యద్ అక్బర్, శ్రీకృష్ణానగర్ ప్రాంతంలో నివసించే సాయి అనే యువకులను బుధవారం రాత్రి కిడ్నాప్ చేసి కొందరు యువకులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణ నగర్ ప్రాంతాలకు చెందిన అబ్బు అలియాస్ చోర్ అబ్బు, శ్రీకాంత్, శ్రీనాథ్, ఆల్తాఫ్ , చెక్క సాయి తదితరులు ఉన్నట్లు బాధితులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు నిందితులందరినీ గురువారం యూసుగూడ ప్రాంతంలో అరెస్టు చేశారు. నిందితులపై ఐపీసీ సెక్షన్ 324, 342, 363, 506 రెడ్ విత్ 34 కింద కేసులు నమోదు చేశారు. పరారీలో మరి కొంతమంది ఉన్నారని వారిని సైతం అరెస్టు చేస్తామని తెలిపారు.

విద్యాశాఖ కార్యాలయం ముట్టడి

ఖైరతాబాద్: డీఎస్సీతో పాటు టెట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిరుద్యోగులు విద్యాశాఖ కార్యాలయం ముట్టడించారు. 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలంటూ నినాదాలు చేశారు. టెట్ వేస్తే విద్యాశాఖ అధికారులకు ఇబ్బంది ఏమిటని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయాలని దీంట్లో ప్రభుత్వానికి అభ్యంతరాలేమిటని ప్రశ్నించారు. గత నోటిఫికేషన్‌లో తక్కువ పోస్టులు ఉన్న కారణంగా చాలా మంది టెట్ రాయలేదని, సిలబస్ మారినందున టెట్‌లో అర్హత సాధించలేదన్నారు. బీఈడీ, డీఈడీ పాసైన నిరుద్యోగులు టెట్ వెయనందుకు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

పర్యావరణహిత నగరమే లక్ష్యం

సాక్షి, సిటీబ్యూరో: పర్యావరణ పరిరక్షణ పట్ల పెరుగుతున్న అవగాహన నేపథ్యంలో తమ లక్ష్యసాధనలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని ప్లాస్టిక్, వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్‌కు పేరొందిన గూడీబ్యాగ్ సంస్థ నిర్వాహకులు సీఈఓ అభిషేక్ అగర్వాల్ తెలిపారు. సంస్థ సాధించిన మెరుగైన ఫలితాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నగరం నుంచి సేకరించిన వ్యర్థాల ద్వారా గత నవంబర్‌లో 21,835 కి.గ్రా, డిసెంబర్‌లో 22,308 కి.గ్రా, జనవరిలో 20, 234 కి.గ్రా ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేశామన్నారు. ఇప్పటి దాకా మొత్తం 4 లక్షల కిలోగ్రాముల ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయడం పర్యావరణ పరిరక్షణలో తమ కృషికి నిదర్శనం అని పేర్కొన్నారు.

సందడిగా రాజ్‌భవన్ స్కూల్ వార్షికోత్సవం

- తొలి ప్రయాణం కవితా సంపుటి భేష్
- సినీ నటుడు సంపుర్ణేష్ బాబు

పంజగుట్ట: పదవ తరగతి విద్యార్థిని కుమ్మరి అనురాధ తొలి ప్రయాణం అనే కవితా సంపుటిని రాయడం హర్షణీయమని సినీ నటుడు సంపుర్ణేష్ బాబు అన్నారు. రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు, క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నటులు సంపూర్ణేష్ బాబు, అప్సర ఆజాద్, సాయి కృష్ణ, అలివ్ స్వీట్స్ సంస్థల డైరెక్టర్ దొరై స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్నంగా భువన విజయం మాదిరి 'కవన విజయం' నిర్వహించారు. నన్నయ నుంచి దాశరథి వరకు ప్రముఖ కవుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. చక్కటి కవితలు, పద్యాలు, పాటలు, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు, 9కిపైగా జీపీఏ సాధించిన విద్యార్థులకు రెండు వేలు బహుమతి ఇస్తానని దొరై స్వామి ప్రోత్సహించారు. 10వ తరగతిలోనే అనూరాధ తొలి ప్రయాణం అనే కవితా సంపుటిని రాయడం ఎంతో అభినందనీయమని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

జనం లేక 'జంట' షాక్

జెండా సభకో దండం అంటూ మొహం చాటేసిన క్యాడర్

- తొలి అడుగులోనే టీడీపీ – జనసేనకు అసమ్మతి పిడుగు
- ఊదరగొట్టిన ఉమ్మడి సభకు హాజరైంది 40–50 వేలలోపే
- జనం లేక ఇరుపక్షాల నేతలపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిర్రుబుర్రులు
- ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా సీఎం జగన్‌ను దూషించడంలో పోటాపోటీ
- తొలి సభే అట్టర్ ఫ్లాప్ కావడంతో టీడీపీ–జనసేన శ్రేణుల్లో నైరాశ్యం
- వైఎస్సార్‌సీపీ 'సిద్ధం'సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్
- వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని తేల్చిచెప్పిన దజనుకుపైగా జాతీయ మీడియా సంస్థల సర్వేలు


చంద్రబాబు, పవన్ వచ్చిన సమయంలో ఖాళీగా దర్శనమిస్తున్న 'జెండా' సభాప్రాంగణం (ఫైల్)

సాక్షి, అమరావతి: రహస్య ఎజెండాతో ఐదేళ్లుగా ముసుగులో గుద్దులాట.. బేరసారాల అనంతరం ప్రకటించిన టీడీపీ – జనసేన పొత్తుల వ్యవహారం తొలి అడుగులోనే బెడిసికొట్టింది! పొత్తులు కుదిరాక తొలిసారిగా బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'జెండా సభ' జనం లేక వెలవెలబోయింది. పొత్తుల పేరుతో తమకు సీట్లు ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పలువురు కీలక నేతలు, క్యాడర్ ఈ సభను బహిష్కరించి దూరంగా ఉండటం గమనార్హం. ఉమ్మడిగా నిర్వహించిన మొదటి సభకు ఐదారు లక్షల మంది తరలివస్తారంటూ రెండు పార్టీల అగ్రనేతలు ఎంతో నమ్మకం పెట్టుకోగా కేవలం 40 వేల నుంచి 50 వేల మంది లోపే హాజరైనట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. జనం లేక సభా ప్రాంగణం కళ తప్పడంతో ఇరు పక్షాల నేతలపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిర్రుబుర్రులాడారు. తీవ్ర నిరాశ నిస్పృహకు గురైన వారిద్దరూ తాము అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తామో చెప్పకుండా సీఎం జగన్‌పై పోటీ పడి దూషణలకు దిగడం ఇరు పక్షాల శ్రేణులను విస్మయానికి గురి చేసింది.

'గూడెం'దెబ్బకు గుండె గుభేల్

ఉమ్మడిగా నిర్వహించిన తొలి సభే అట్టర్ ఫ్లాప్ కావడంతో టీడీపీ–జనసేన శ్రేణులు నైతిక స్థైరాన్ని కోల్పోయాయి. దీంతో ఎన్నికలకు ముందే కాడి పారేసే దిశగా కదులుతున్నాయి. మరోవైపు సీఎం వైఎస్ జగన్ నిర్వహించిన 'సిద్ధం'సభలు మూడూ ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ కావడంతోపాటు ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ ఘన విజయం ఖాయమని జీ న్యూస్ మ్యాటరైజ్, జనాధార్ ఇండియా, టైమ్స్ నౌ లాంటి దజనకుపైగా జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన సర్వేలు వెల్లడిస్తుండటంతో పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహంతో ప్రజాక్షేత్రంలో దూసుకెళ్తున్నాయి.

పొత్తు ఆదిలోనే 'చిత్తు'..

పొత్తులో భాగంగా 24 శాసనసభ, 3 లోక్‌సభ స్థానాలను జనసేనకు కేటాయించాక కాపు సామాజిక వర్గం అధికంగా ఉండే గోదావరి జిల్లాల్లో సభను నిర్వహించడం ద్వారా బలం చాటుకోవాలని తాడేపల్లిగూడెంను వేదికగా ఎంచుకున్నారు. అయితే అవకాశవాద పొత్తును ప్రజలు ఆదిలోనే చిత్తు చేశారనేందుకు ఆ సభ వెలవెలబోవడమే నిదర్శనమని పేర్కొంటున్నారు. 2014లో జనసేనను స్థాపించిన పవన్ కళ్యాణ్ ఆ ఎన్నికల్లో పోటీ చేస్తే తనకు నష్టం జరుగుతుందని చంద్రబాబు వారించడంతో పోటీకి దూరంగా ఉన్నట్లు పలు సందర్భాల్లో చెప్పారు. నాడు టీడీపీ–బీజేపీ కూటమిలో చేరి చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం చేశారు. 2019 ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడం ద్వారా మళ్లీ చంద్రబాబును అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో టీడీపీ కూటమి నుంచి వేరుపడ్డ పవన్ బీఎస్పీ–సీపీఐతో జతకట్టి పోటీ చేశారు. ఇప్పుడు చంద్రబాబును గద్దెనెక్కించడమే లక్ష్యంగా మళ్లీ టీడీపీతో జత కలిశారు. వీటిని పరిశీలిస్తున్న ప్రజలు చంద్రబాబు కోసం.. చంద్రబాబు చేత.. చంద్రబాబే ఏర్పాటు చేయించిన పార్టీ జనసేన అని భావిస్తున్నారు.

ప్రజాక్షేత్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల దూకుడు..

సార్వత్రిక ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేస్తూ సీఎం జగన్ 'సిద్ధం'సభలను తొలుత భీమిలిలో ఆ తర్వాత దెందులూరులో నిర్వహించారు. ఆ రెండు సభలకు సముద్రాన్ని తలపించే రీతిలో జనం కదలి వచ్చారు. ఇక ఈనెల 18న రాప్తాడులో నిర్వహించిన మూడో 'సిద్ధం'సభకు 10–11 లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. ఉమ్మడి ఏపీ, తెలుగు రాష్ట్రాల చరిత్రలో అతి పెద్ద ప్రజాసభగా రాప్తాడు సభ నిలిచిపోయింది. సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీకగా రాప్తాడు సభ నిలిచిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేయడం, పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా డీబీటీతో నేరుగా రూ.2.55 లక్షల కోట్లను పారదర్శకంగా అందించడం, విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తేవడంతో సీఎం జగన్‌పై విశ్వాసం ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొంటున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల నాడిని గుర్తించేందుకు పలు జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన ప్రీపోల్ సర్వేల్లోనూ ఇదే విషయం వెల్లడైంది.

- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 24 నుంచి 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని, టీడీపీ కూటమి 0–1 స్థానంలో మాత్రమే ఉనికి చాటుకునే అవకాశం ఉందని టైమ్స్‌నౌ సర్వే తేల్చింది.
- రాష్ట్రంలో 25 లోక్‌సభ స్థానాలకుగానూ 19 ఎంపీ సీట్లలో వైఎస్సార్‌సీపీ విజయభేరీ మోగిస్తుందని, టీడీపీ–జనసేన కూటమి 6 స్థానాలకే పరిమితం అవుతుందని జీన్యూస్ మ్యాటరైజ్ సర్వే స్పష్టం చేసింది.
- 49.2 శాతం ఓట్లతో 125 శాసనసభ, 17 లోక్‌సభ స్థానంలో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేస్తుందని, టీడీపీ–జనసేన కూటమి 46.3 శాతం ఓట్లతో 50 శాసనసభ, 8 లోక్‌సభ స్థానాలకు పరిమితం అవుతుందని జనాధార్ ఇండియా సర్వే వెల్లడించింది. 62 శాతం మంది ప్రజలు సీఎం వైఎస్ జగన్ పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపింది.

అమరావతిలో 'ప్రత్తిపాటి' దోపిడీ

రూ.66.03 కోట్లు కొల్లగొట్టిన మాజీ మంత్రి ప్రత్తిపాటి కుటుంబం

టీడీపీ నేత ప్రత్తిపాటి కుటుంబ కంపెనీ అవెక్సా బాగోతం ఇదీ

- పోలీసులకు డీఆర్ఐ ఫిర్యాదు.. ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అరెస్టు
- మరో ఆరుగురిపైనా కేసు.. అమరావతిలో సబ్ కాంట్రాక్టుల పేరుతో గోల్‌మాల్
- బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించి రూ. కోట్ల ప్రజల సొమ్ము స్వాహా

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతిలో జరిగిన కుంభకోణాల్లో మరో భారీ అవినీతి బయటపడింది. చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబం రాజధానిలో మౌలిక సదుపాయాల కాంట్రాక్టుల పేరిట రూ.66.03 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టినట్లు వెల్లడైంది. ప్రత్తిపాటి కుటుంబానికి చెందిన అవెక్సా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టుల పేరుతో బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించి నిధులు కొల్లగొట్టి.. షెల్‌కంపెనీల ద్వారా దారి మళ్లించినట్లు ఆధారాలతోసహా బట్టబయలైంది. కేంద్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ), రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఏపీ డీఆర్ఐ) సోదాల్లో ఈ వ్యవహారం మొత్తం బయటకొచ్చింది. దీంతో డీఆర్ఐ ఫిర్యాదు మేరకు విజయవాడ పోలీసులు కేసు నమోదు చేసి అవెక్సా కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను అరెస్టు చేశారు. ఆయనతోపాటు మరో ఆరుగురిపై ఐపీసీ సెక్షన్లు 420, 409, 467, 471, 477(ఎ), 120 (బి) రెడ్‌విత్ 34 కింద కేసు నమోదు చేశారు.

తీగ లాగితే కదిలిన డొంక

ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబానికి చెందిన అవెక్సా కార్పొరేషన్‌కు హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం, నెల్లూరు, విజయనగరం జిల్లా మానాపురంలలో బ్రాంచి కార్యాలయాలున్నాయి. ప్రత్తిపాటి పుల్లారావు భార్య తేనే వెంకాయమ్మ డైరెక్టర్‌గా, ఆయన కుమారుడు ప్రత్తిపాటి శరత్ అదనపు డైరెక్టర్‌గా ఉన్నారు. ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వం అడ్డగోలుగా కాంట్రాక్టులు కట్టబెట్టింది. వాటి పనులు చేయకపోయినప్పటికీ, చేసినట్లు గా బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించిన అవెక్సా కంపెనీ బిల్లులు డ్రా చేసుకోవడంతోపాటు జీఎస్టీ విభాగం నుంచి అడ్డగోలుగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ని కూడా పొందింది. దేశవ్యాప్తంగా అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందిన కంపెనీలపై డీజీజీఐ విచారణ చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అవెక్సా కంపెనీ అక్రమంగా ఐటీసీ పొందిందని వెల్లడి కావడంతో ఆ కంపెనీకి డీజీజీఐ రూ.16 కోట్ల జరిమానా విధిస్తూ షోకాజ్ కమ్ డిమాండ్ నోటీసు జారీ చేయాలని ప్రతిపాదించింది. అసలు అవెక్సా కార్పొరేషన్ వ్యవహారాలు, కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులపై డీజీజీఐ, ఏపీ డీఆర్ఐ దృష్టిసారించాయి. ఆ కంపెనీ కార్యాలయాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించడంతో మొత్తం బాగోతం బట్టబయలైంది.

షెల్ కంపెనీలను సబ్ కాంట్రాక్టర్లుగా చూపించి రూ.21.93 కోట్లు

అవెక్సా కార్పొరేషన్ ముసుగులో ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబం ప్రజాధనాన్ని ఎలా కొల్లగొట్టిందీ అధికారుల విచారణలో వెలుగులోకి వచ్చింది. 2017 నుంచి అవెక్సా కార్పొరేషన్ పేరుతో ప్రత్తిపాటి కుటుంబం అమరావతిలో కాంట్రాక్టు సంస్థలను బెదిరించి సబ్ కాంట్రాక్టులు తీసుకుంది. పనులు చేయకుండానే అక్రమంగా నిధులు కొల్లగొట్టింది. జాక్సన్ ఎమినెన్స్ (ప్రస్తుత పేరు జైశ్నవి ఎమినెన్స్) అనే కంపెనీ అమరావతిలో మౌలిక సదుపాయాల కాంట్రాక్టును పొందింది. ఆ కంపెనీ నుంచి రూ.37.39 కోట్ల విలువైన పనులను అవెక్సా కార్పొరేషన్ సబ్ కాంట్రాక్టుకు తీసుకుంది. అయితే, ఈ సంస్థ తానిషా ఇన్‌ఫ్రా, రాలాన్ ప్రోజెక్ట్స్, అనయి ఇన్ఫ్రా అల్వేజ్ టౌన్ ప్లానర్స్ అనే నాలుగు కంపెనీలకు రూ.21.93 కోట్లకు సబ్ కాంట్రాక్టుకు ఇచ్చినట్టు చూపించింది. ఆ సబ్ కాంట్రాక్టుల ముసుగులోనే అవెక్సా కంపెనీ ప్రజాధనాన్ని కొల్లగొట్టినట్లు డీఆర్ఐ సోదాల్లో వెల్లడైంది. సబ్ కాంట్రాక్టుకు ఇచ్చామని చెప్పిన నాలుగు కంపెనీల నుంచి బోగస్ ఇన్వాయిస్‌లు, బిల్లులు పొంది ఆ మేరకు పనులు చేసినట్టుగా కనికట్టు చేసింది. ప్రభుత్వ ఖజానా నుంచి బిల్లుల సొమ్ము పొందింది. కేంద్ర జీఎస్టీ నుంచి అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను కూడా తీసుకుంది. వాస్తవానికి సబ్ కాంట్రాక్టు సంస్థల నుంచి అవెక్సా కంపెనీ ఎలాంటి సేవలూ పొందలేదు. అవి ఏ పనులూ చేయలేదు. ఆ నాలుగు కంపెనీలూ షెల్ కంపెనీలే. వాటి పేరుతో మొత్తం రూ.21,93,08,317 నిధులను ప్రత్తిపాటి కుటుంబం అక్రమంగా తరలించింది. అంతేకాకుండా అమరావతిలోని ఉద్దండరాయపురం నుంచి నిడమర్రు వరకు ఎన్ 9 రోడ్డు నిర్మాణ కాంట్రాక్టును బీఎస్ఆర్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్ కంపెనీ నుంచి సబ్ కాంట్రాక్టుకు తీసుకుంది. కానీ రోడ్డు పనులు చేయకుండానే బోగస్ బిల్లులతో రూ.26,25,19,393 దోపిడీ చేసింది.

గృహ నిర్మాణ ప్రాజెక్టుల పేరిట అక్రమంగా రూ.17.85 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్

పేదల గృహ నిర్మాణ ప్రాజెక్టులోనూ అవెక్సా కంపెనీ అడ్డగోలుగా నిధులు కొల్లగొట్టింది. ఏపీ టిడ్కో కింద జి+3 గృహ నిర్మాణ ప్రాజెక్టు, విశాఖపట్నంలో హుద్‌హుద్ తుపాను బాధితులకు 800 గృహాల నిర్మాణ ప్రాజెక్టు, మిడ్ పెన్నార్ ప్రాజెక్టు ఆధునీకరణ సబ్ కాంట్రాక్టులు పొందింది. ఆ ప్రాజెక్టుల బిల్లుల కింద బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించి ప్రభుత్వ ఖజానా నుంచి సొమ్ము పొందింది. ఇలా ఏకంగా రూ.17,85,61,864 ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందింది. ఈ విధంగా అవెక్సా కార్పొరేషన్ కంపెనీ ద్వారా ప్రత్తిపాటి కుటుంబం మొత్తం రూ.66,03,89,574 ప్రజాధనాన్ని కొల్లగొట్టింది.




తనయుడి కోసం తండ్రి పుల్లారావు చక్కర్లు

పోలీసులు అరెస్టు చేసిన శరత్ జాడ కోసం అతని తండ్రి పుల్లారావు, టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, ఇతర టీడీపీ నాయకులను వెంటేసుకుని పోలీస్ స్టేషన్ల చుట్టూ ప్రదక్షణలు చేశారు. ముందుగా గురునానక్ కాలనీలోని ఏసీపీ కార్యాలయానికి, అక్కడ లేకపోవడంతో మాచవరం పోలీస్ స్టేషన్‌కు, ఆ తర్వాత టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి వెళ్లారు. సాయంత్రం తన అనుచరులను నగరం నలుదిక్కులకు పంపారు. ఆ తరువాత సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుగుతోందని తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. అక్కడా లేకపోవడంతో టీడీపీ కార్యాలయానికి వచ్చారు. రాత్రి 8.30 గంటల సమయంలో పోలీసు కమిషనరేట్‌కు చేరుకొని తన కొడుకును చూపించాలంటూ ఆందోళనకు దిగారు. కొద్ది సేపటి తరువాత రూరల్ డీసీపీ కె.శ్రీనివాసరావు వచ్చి ఓ గంటలో న్యాయమూర్తి వద్ద నిందితుడు శరత్‌ను ప్రవేశపెడతామని చెప్పడంతో ఆందోళన విరమించి మాచవరంలోని జడ్జి క్వార్టర్స్‌కు వెళ్లారు.

బోగస్ బిల్లులతో నిధులు కొల్లగొట్టాం

ఈ వ్యవహారంపై డీజీజీఐ, ఏపీ డీఆర్ఐ విచారణలో మొత్తం లోగుట్టు బట్టబయలైంది. అవెక్సా కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న కుర్ర జగదీశ్ తాము బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించి అక్రమంగా బిల్లులు డ్రా చేసుకున్నామని అంగీకరించారు. ఈ కుంభకోణానికి ఎలా పాల్పడిందీ సవివరంగా వెల్లడించారు. దాంతో అవెక్సా కంపెనీ ముసుగులో ప్రత్తిపాటి కుటుంబం అవినీతి బాగోతం ఆధారాలతోసహా బట్టబయలైంది.

– అవెక్సా కంపెనీ డైరెక్టర్ కుర్ర జగదీశ్వరరావు



కాంగ్రెస్ ప్రభుత్వాలతో రైతులకు అన్యాయం

- నిజామాబాద్ సభలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- బీజేపీతోనే రైతులకు ప్రయోజనం
- ప్రజల ఆశీర్వాదంతో 400 సీట్లు గెలుస్తాం

సుభాష్‌నగర్: కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లారని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ విమర్శించారు. దశాబ్దాల పాటు వ్యవసాయానికి సాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు లేక ఎన్నో అవస్థలు పడుతూ గ్రామీణ ప్రజలు పట్టణాల బాట పట్టారని పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో 3.70 లక్షల గ్రామాలను అనుసంధానం చేస్తూ జాతీయ రహదారులను నిర్మించామని తెలిపారు. దేశంలోని రైతాంగాన్ని విమాన ఇంధనాన్ని ఉత్పత్తి చేసే స్థాయికి తీసుకొచ్చామని గుర్తుచేశారు. ఇథనాల్ ఉత్పత్తికి కేంద్రం సహకరిస్తుందని, రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్, హైడ్రోజన్ వాహనాలను తీసుకొచ్చి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నం కొనసాగుతోందని వెల్లడించారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో రైతులు, వ్యవసాయాన్ని పట్టించుకోలేదని.. తదనంతరం ప్రభుత్వ విధానాల వల్ల రైతుల ఆత్మహత్యలు పెరిగాయని ఆరోపించారు. రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. కానీ బీజేపీ రైతులను సంపన్నులను చేసేందుకు రైతు అనుకూల విధానాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే పంటలకు మద్దతు ధరలను ఎప్పటికప్పుడు పెంచుతోందని తెలిపారు. దేశంలోని ప్రజలందరి ఆశీర్వాదంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాము 400 సీట్లు సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, మోదీపై నమ్మకముంచి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జిల్లాలో పసుపు బోర్డు, నిజాంషుగర్ ఫ్యాక్టరీ సమస్యలకు పరిష్కారం చూపాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తన దృష్టికి తెచ్చారని నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, జాతీయ నాయకుడు ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో క్రిష్ పిటిషన్

- అదే దారిలో మరికొంత మంది
- రాడిసన్ డ్రగ్ పార్టీ కేసులో మరో పెడ్లర్ అరెస్ట్



గచ్చిబౌలి: డ్రగ్స్ కేసులో అనుమానితుడిగా ఉన్న సినీ డైరెక్టర్ క్రిష్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఈ కేసులో అనుమానితులుగా ఉన్న రఘు చరణ్ అట్లూరి, సందీప్‌లు కూడా హైకోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. మిగిలిన అనుమానితులు కూడా ముందస్తు బెయిల్ తీసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. కొకైన్ తీసుకున్నారన్న కేసులో మంజీరా గ్రూపు డైరెక్టర్ వివేకానందతో పాటు నిర్భర్, కేదార్, డ్రగ్ పెడ్లర్ అబ్బాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు అనుమానితులుగా ఉన్న డైరెక్టర్ క్రిష్‌తో పాటు చరణ్, సందీప్, లిషీ, శ్వేత, నీల్ ఇళ్లకు 160 సీఆర్‌పీసీ నోటీసులు అంటించారు. బెంగళూరులో ఉన్న రఘు చరణ్ అట్లూరి గురువారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. ఆయనను వైద్య పరీక్షలకు తరలించారు. కాగా, లిషీ సోదరి నటి కుషిత గచ్చిబౌలి స్టేషన్‌కు వచ్చి తన సోదరి లిషీ ఇంటికి రావడం లేదని పోలీసులకు తెలిపింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ విచారణకు హాజరు కావాలని, దీనిపై లిషీకి సమాచారం ఇవ్వాలని పోలీసులు కుషితకు చెప్పినట్టు సమాచారం. సందీప్, శ్వేతల ఫోన్లు స్విచ్ఛాఫ్ ఉన్నాయని, ఇప్పటి వరకు వారు అందుబాటులోకి రాలేదని పోలీసులు పేర్కొంటున్నారు.

విదేశాలకు నీల్!

ఇదిలా ఉండగా సైంధవ్ సినిమా నిర్మాత వెంకట్ బోయినపల్లి కుమారుడు నీల్ (ఏ9) విదేశాలకు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అమెరికా పౌరసత్వం ఉన్న ఆయనను కొకైన్ తీసుకున్నట్లు అనుమానితుల జాబితాలో చేర్చడంతో దేశం విడిచి పారిపోయినట్లు పోలీసులు చెపుతున్నారు.

మరో డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్ పార్టీ కేసులో మరో పెడ్లర్, పాతబస్తీకి చెందిన మీర్జా వాహెద్‌ను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట డ్రగ్ పెడ్లర్ అబ్బాస్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు ఆ తరువాత వివేకానంద డ్రైవర్ గద్దల ప్రవీణ్‌ను కూడా అరెస్ట్ చేశారు. దీంతో డ్రగ్ పార్టీ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య ఆరుకు చేరింది.

రక్తం అమ్ముకోడానికి కాదు..

- అధిక ధర వసూలు చేస్తే కఠిన చర్యలు
- రక్తనిధి కేంద్రాలకు డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి హెచ్చరిక
- ప్రభుత్వ ధరల మేరకే రక్తం, రక్తంలోని ఇతర పదార్థాలకు వసూలు చేయాలి



సాక్షి, హైదరాబాద్: ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగులకు రక్తం అత్యంత అవసరం. కానీ కొన్ని రక్తనిధి కేంద్రాలు అక్రమాలకు పాల్పడుతున్నాయి. రక్తం ఇచ్చేందుకు అధిక ధర వసూలు చేస్తున్నాయి. ఇకపై ఈ దోపిడీ అరికట్టేందుకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రంగంలోకి దిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రక్తాన్ని, రక్తంలోని ఇతర కాంపోనెంట్స్‌కు ధర వసూలు చేయాలని రక్తనిధి కేంద్రాలను ఆదేశించింది. రక్తనిధి కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధిక ధర వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) డీజీ కమలాసన్‌రెడ్డి హెచ్చరించారు. రక్తనిధి కేంద్రాల్లో విధిగా రక్తం, ఇతర కాంపోనెంట్స్ ధరల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఈనెల 21, 22 తేదీల్లో డీసీఏ అధికారులు రక్తనిధి కేంద్రాలపై చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో పలు అక్రమాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు.

వీరికి ఉచితంగా ఇవ్వాల్సిందే..

ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే, ప్రభుత్వేతర రక్తనిధి కేంద్రాలు సైతం.. తరచూ రక్తం అవసరమయ్యే తలసేమియా, హీమోఫీలియా, సికెల్ సెల్ అనేమియా రోగులకు ఉచితంగానే రక్తం అందించాలని డీజీ స్పష్టం చేశారు. కాగా, రక్తనిధి కేంద్రాలు రక్తం, ఇతర కాంపోనెంట్స్ కోసం అధిక ధర వసూలు చేస్తే వెంటనే డీసీఏకు ఫిర్యాదు చేయాలని డీజీ కమలాసన్‌రెడ్డి సూచించారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ టోల్ ఫ్రీ నంబర్ 1800–599–6969కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

ఎన్‌బీటీసీ నిర్ణయించిన ధరలు (రూ.లలో)

అంశం	ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలు	ప్రభుత్వేతర రక్తనిధి కేంద్రాలు
మొత్తం రక్తం	రూ. 1100	రూ.1550
ప్యాక్డ్ ఎర్ర రక్తకణాలు	రూ.1100	రూ.1550
ఫ్రెష్ ప్రోజెన్ ప్లాస్మా	రూ.300	రూ.400
ప్లేట్‌లెట్ కాన్సంట్రేట్	రూ.300	రూ.400
క్రయోప్రెసిపిటేట్	రూ.200	రూ.250


ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె వివాహం

రాయదుర్గం: రాయదుర్గంలోని జీఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష, మణికంఠల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ వేడుకకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మేఘనారెడ్డికి సీఎం అభినందనలు



సాక్షి, హైదరాబాద్: ఇటీవల ఉగాండాలో జరిగిన బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ చాలెంజ్–2024 పోటీల్లో కాంస్య పతకం గెలిచిన మేఘనారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. గురువారం ఆమె సచివాలయంలో సీఎంను కలిశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మేఘన తండ్రి రవీందర్ రెడ్డి డీఎస్పీగా పనిచేస్తున్నారు. ఉగాండా అంతర్జాతీయ సిరీస్ 2023లో బంగారు పతకం, కంపాలా ఇంటర్నేషనల్ 2023 లో వెండి పతకం, బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సిరీస్ 2023 లో కాంస్య పతకం, ఇన్ఫోసిస్ సీనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్–2024 లో కాంస్య పతకం, జాతీయ క్రీడలు – 2023 గోవాలో కాంస్య పతకాలను మేఘనారెడ్డి గెలిచారు.

ప్రతీ జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చేలా కృషి చేస్తా

- జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన ఉంది
- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి
- బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బాధ్యతల స్వీకారం


గురువారం ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతీ జర్నలిస్టుకు అక్రెడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు స్థలాలను గుర్తించాలని త్వరలోనే ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వనుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు, వారి సంక్షేమం గురించి సీఎం రేవంత్‌రెడ్డికి పూర్తిగా అవగాహన ఉందని చెప్పారు. ఇళ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే అడ్వొకేట్ జనరల్ సలహాతో పరిష్కరించుకోవాలని సీఎం సూచించారని తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శ్రీనివాస్‌రెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు ఒక్కొక్కరు తమ ఇళ్లస్థలాల కోసం 17 సంవత్సరాల క్రితం రెండు లక్షల రూపాయలు కట్టారని, ఈ నేపథ్యంలో వారికి ఇంటి స్థలాలను వెంటనే ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. కాగా, హైదరాబాద్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపులా గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడే ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. సీపీఆర్వో అయోధ్యరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగిన విషయం వాస్తవమని, వారికి త్వరగా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, సీనియర్ సంపాదకుడు రామచంద్రమూర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, సంపాదకులు శ్రీనివాస్, ఆమెర్ అలీ ఖాన్, అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు కృషి చేయాలి

- అదనపు డీజీ మహేశ్ భగవత్

సాక్షి, హైదరాబాద్: పోలీసు అధికారులు తమ విధినిర్వహణలో ఆధునిక పరికరాల సహాయంతో రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు కృషి చేయాలని అదనపు డీజీ మహేశ్ భగవత్ అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో రోడ్డు భద్రతా విభాగం ఆధ్వర్యంలో బ్రీత్ అనలైజర్లను ఉపయోగించే విధానంపై గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునిక బ్రీత్ అనలైజర్లను వినియోగించే విధానంపై రోడ్ సేఫ్టీ అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాలు, కమిషనరేట్ల సంబంధిత విభాగం అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారికి అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నియంత్రించాలన్నారు.



లీప్ పాపాయిలు..

నాలుగేళ్లకోసారి వచ్చే అరుదైన రోజు ఫిబ్రవరి 29న కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో 11 మంది శిశువులు జన్మించారు. గురువారం ఈ కేంద్రంలో ఆరుగురు మగశిశువులు, ఐదుగురు ఆడ శిశువులు జన్మించడం విశేషం.
– సాక్షి ఫొటో గ్రాఫర్, కరీంనగర్





ఫ్యాషన్

చూపులను పట్టేస్తున్నాయి...



అందమైన పాదాలను అంటిపెట్టుకునే అందియలు అమ్మాయిలకు అత్యంత ఇష్టం అందుకే, పట్టీలు వారి అలంకరణలో ఎప్పుడూ ప్రత్యేకతను నింపుకుంటాయి. ఈ ఆధునిక యుగంలో అమ్మాయిలు పట్టీలు పెట్టుకోవడం లేదు అనే నిన్నటి తరం నిరాశను దూరం చేస్తూ ఆంకిల్స్ పేరుతో వచ్చి కొత్తగా చేరిపోయాయి. వాటితో పాటు బంగారు, వెండి, డైమండ్ ఆభరణాలలోనూ, ఇమిటేషన్ జ్యువెలరీలోనూ సగం పాదాన్ని కప్పేస్తున్నట్టుగా ఉండే పట్టీల డిజైన్లు ఎన్నో వచ్చాయి. సందర్భానికి తగినట్టు అలంకరించుకోవడానికి వేటికవి ప్రత్యేకతను కలిగి ఉంటున్నాయి. కాలికి ధరించేవే అయినా కళ్లనూ పట్టేస్తున్నాయి.

మొఘలాయ్ రాణివాసపు హంగు కాలి అందియలలోనూ కనిపిస్తుంది. పెళ్లి పల్లకీ, రాజు రాణీ, నెమళ్లు, పువ్వుల డిజైన్లతో ఆకట్టుకుంటున్న పట్టీలు నేటితరం అమ్మాయిలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

పూసలు, రత్నాలు

వరసలుగా అల్లుకుపోయిన పూసలు కాలి పట్టీలుగా అమరి ఆధునికతనూ, సంప్రదాయతకు మేళవింపుగా ఉన్నాయి. పెద్ద పెద్ద రత్నాలు వీటిలో విశేషంగా అమరిపోయాయి.

ఆధునికత...

స్నేక్, రౌండ్ స్టైల్‌లో ఉండే బంగారు, వెండి ఆంక్లెట్ మోడ్రన్ స్టైల్‌కి అదనపు హంగుగా అమరుతున్నాయి.







పరీక్షా కాలం

కలిసి మీరూ రాయండి

ఒకరోజు తేడాతో ఇంటర్మీడియెట్ పరీక్షలు రెండు రాష్ట్రాలలో మొదలయ్యాయి. పిల్లలు కొంత ఆందోళనగా, కొంత హైరానాగా ఉంటారు. ఈ సమయంలో పిల్లలు రాయాల్సిన వారుగా తాము రాయించే వారుగా తల్లిదండ్రులు ఉండరాదు. పిల్లల పరీక్షాకాలంలో తాము కూడా తోడుగా ఉన్న భావన కలిగించాలి. అలా కలిగించాలంటే వారిని వీలున్నంత సౌకర్యంగా ఉంచాలి. భయపెట్టని ప్రోత్సాహం అందించాలి. నిపుణుల సమగ్ర సూచనలు.



తండ్రి ఆఫీసులోఎనిమిది గంటలు పని చేయగలడు. మధ్యలో విరామాలు ఎన్నో ఉంటాయి. అమ్మ ఇంట్లో మూడు పూట్లా పని చేస్తుంది. మధ్యలో ఆమెకూ విరామాలుంటాయి. కాని పరీక్షలు వచ్చినప్పుడు మాత్రం విరామం లేకుండా పిల్లలు చదువుతూనే ఉండాలంటారు తల్లిదండ్రులు. పిల్లలకు ధారణశక్తి డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రతి పిల్లవాడికీ అది మారుతుంది. కొందరు ఒక అంశాన్ని అలా కళ్లతో చూసి గుర్తుపెట్టుకోగలరు. కొందరు అరగంట సేపు చూసి నేర్చుకోగలరు. మరికొందరు గంట చదివితే తప్ప గ్రహించలేరు. వీరు ముగ్గురూ పుస్తకం పట్టుకుని మాత్రమే కనిపించాలని పరీక్షల సమయంలో తల్లిదండ్రులు ఆశిస్తే 'చదివిందే ఎంతసేపు చదవాలి' అని మొదటి రెండు రకాల పిల్లలు విసుక్కుంటారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల చేత పరీక్షలు రాయించడమంటే వారిని పూర్తిగా అర్థం చేసుకుంటూ వారికి సహకరిస్తూ, విరామాలిస్తూ, ప్రోత్సహిస్తూ చదివించడమే.

వాళ్ల ప్లానింగ్‌ని వినాలి

పిల్లలు పరీక్షల టైమ్ టేబుల్ రావడానికి ముందే వాళ్లదైన పద్ధతిలో ఎలా చదవాలో ప్లాన్ చేసుకుంటారు. అంటే వాళ్లు వీక్‌గా ఉన్న సబ్జెక్ట్‌ను ముందే చదువుకుంటారు. స్ట్రాంగ్‌గా ఉన్న సబ్జెక్ట్‌ను ఉపేక్షిస్తారు. మేథ్స్ పరీక్షకు ఒక్క రోజు మాత్రమే టైమ్‌టేబుల్‌లో విరామం వస్తే తెలుగు/సంస్కృతం పేపర్‌లో స్ట్రాంగ్‌గా ఉండే పిల్లలు మరో రెండు రోజుల్లో తెలుగు పేపర్ ఉందనగా కూడా మేథ్స్ చేసుకుంటూ కనిపించవచ్చు. వారిని బలవంతంగా తెలుగు చదివించాల్సిన పని లేదు. వారి ప్లానింగ్‌ని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలి. కొన్ని పేపర్లకు మూడు రోజుల గ్యాప్ రావచ్చు. ఆ మూడు రోజుల్లో మొదటి రోజును ఇంకో పేపర్ సిలబస్ కోసం కొందరు పిల్లలు కేటాయిస్తే కంగారు పడాల్సిన పని లేదు. ఆ రాయాల్సిన పరీక్షకు వారి ఉద్దేశంలో రెండు రోజులు చాలనే. ఇలాంటివి పిల్లలు చెప్పినప్పుడు మన మొండితనంతో ఇలాగే చదవాలని తల్లిదండ్రులు బలవంతం చేయకపోవడం మంచిది.

బయటి తిండి వద్దు

పరీక్షలు అయ్యేంత వరకూ తల్లిదండ్రులకు వీలున్నా లేకపోయినా బయటి ఆహారం అది బ్రేక్‌ఫాస్ట్ అయినా గాని ఇవ్వకపోవడం తప్పనిసరి. బయటి పదార్థాలు పొట్టని పాడు చేస్తే పరీక్ష రాయడం చాలా ఇబ్బంది అవుతుంది. పరిశుభ్రమైన ఇంటి తిండి పిల్లలకు అందించాలి. ఆకుకూరలు, కాయగూరలతో పాటు గుడ్డు తినే పిల్లలకు తినిపించాలి. బొప్పాయి, సపోటా మంచివి. పిల్లలు చదువుకునే డెస్క్ మీద, పరీక్ష హాలులో వాటర్ బాటిల్ ఉండేలా చూసుకోవాలి. పిల్లలు హైడ్రేట్‌గా ఉండేలా మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు ఇస్తుండాలి.

తోడు వెళ్లండి

పిల్లలతో పాటు తల్లిదండ్రులు ఎవరో ఒకరు పరీక్షా కేంద్రానికి వెళితే పిల్లలకు ధైర్యంగా ఉంటుంది. పరీక్ష అయ్యే వరకూ బయటే ఉండి తీసుకొస్తాం అనంటే వారు లోపల ధైర్యంగా రాస్తారు. అలాగే పరీక్షలు అయ్యేంత వరకూ పిల్లలను ఒంటరిగా పనుల మీద బయటకు పంపరాదు. వెహికల్స్ నడపనివ్వరాదు. ఈ సమయంలో చిన్న ప్రమాదం కూడా పెద్ద నష్టానికి దారి తీస్తుంది. పరీక్షలు అయ్యేంత వరకూ పిల్లలు పెద్దల అజమాయిషీలోనే బయటకు వెళ్లాలి.

వారితో వాక్ చేయండి

పరీక్ష రాసి వచ్చాక, తర్వాతి పరీక్ష కోసం ప్రిపేర్ అవుతున్నప్పుడు పిల్లలతో సాయంత్రాలు తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు అరగంట సేపు వాకింగ్‌కు వెళ్లండి. ఆ సమయంలో వారితో ఏవైనా కబుర్లు చెప్పండి. ఆ సమయంలో కూడా చదువు గురించి కాకుండా ఏవైనా సరదా విషయాలు మాట్లాడండి. వారికి బ్రేక్ ఇచ్చినట్టూ ఉంటుంది... వ్యాయామమూ జరిగినట్టుంటుంది.

సిన్సియర్‌గా చదవమనండి: తమను తాము మోసం చేసుకోకుండా, తల్లిదండ్రులను మోసం చేయకుండా ఉన్న తెలివితేటలను బట్టి మేక్సిమమ్ ఎంత చదవగలరో అంతా సిన్సియర్‌గా చదివి పరీక్ష రాయమనండి. రాసిన దానిపై వాస్తవిక అంచనాతో ఉండమనండి. ఆ అంచనా ఎంతైనా గాని చెప్పమనండి. నిజాయితీగా రాయడమే తమ దృష్టిలో ముఖ్యమని, ఫలితాల సంగతి తర్వాత చూద్దామని చెప్పండి. వారు కొంత రిలీఫ్‌గా, మరింత శ్రద్ధగా పరీక్ష రాస్తారు.

చెట్టినాడు రుచుల్లో కరివేపాకు ప్రధానం. తోడుగా కొబ్బరి కూడా ఉంటుంది. అన్నంలోకి అధరవుగానూ ఉంటాయి. సాయంత్రాలకు స్నాక్‌గా కుదురుతాయి. కడుపు నిండుగా ఆరోగ్యం మెండుగా ఉంటాయి.

చెట్టినాడు ఘుమఘుమలు

వంటిల్లు

ఉర్లయ్ రోస్ట్

కావలసినవి: బేబీ పొటాటోలు – అర కిలో

మసాలా పొడి కోసం: ఎండుమిర్చి – 4; ధనియాలు – టీ స్పూన్; దాల్చిన చెక్క – అంగుళం ముక్క; యాలక్కాయ – 1; లవంగం– 1; సోంపు – టీ స్పూన్; జీలకర్ర – టీ స్పూన్; మిరియాల పొడి– టీ స్పూన్; కొబ్బరి తురుము – 3 టేబుల్ స్పూన్‌లు; కరివేపాకు – 2 రెమ్మలు.

పోపు కోసం: వేరుశనగ నూనె – 3 టేబుల్ స్పూన్‌లు; ఆవాలు – అర టీ స్పూన్; మినప్పప్పు – అర టీ స్పూన్; కరివేపాకు – 2 రెమ్మలు; ఉల్లిపాయలు – 2 (మీడియం సైజువి, తరగాలి); పచ్చిమిర్చి – 2 (చీరాలి); అల్లంవెల్లుల్లి తరుగు – 2 టేబుల్ స్పూన్‌లు; పసుపు – అర టీ స్పూన్; మిరప్పొడి– టీ స్పూన్; ధనియాల పొడి – రెండు టీ స్పూన్‌లు; ఉప్పు – టీ స్పూన్ లేదా రుచిని బట్టి; కొత్తిమీర తరుగు – టేబుల్ స్పూన్.



తయారీ: ● బంగాళాదుంపలను ఉడికించి తొక్క తీసి పక్కన పెట్టాలి ● బాణలి వేడి చేసి మసాలా పొడి కోసం తీసుకున్న దినుసులన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటిగా వేసి వేగి చల్లారిన తర్వాత పొడి చేసి పక్కన పెట్టాలి ● బాణలిలో ఆయిల్ వేడి చేసి ఆవాలు వేయాలి. వేగిన తర్వాత మినప్పప్పు, కరివేపాకు వేయాలి. ఇప్పుడు ఉల్లిపాయ ముక్కలు వేసి ఎరుపు రంగులోకి వచ్చిన తర్వాత పచ్చిమిర్చి, అల్లంవెల్లుల్లి తరుగు వేసి వేగిన తర్వాత మసాలా పొడిని చల్లాలి. ఆ తరవాత మిరప్పొడి, ధనియాల పొడి, ఉప్పు వేసి కలిపి ఉడికించి తొక్క తీసి సిద్ధంగా ఉంచిన బంగాళాదుంపలను వేసి మసాలా సమంగా పట్టేవరకు వేయించాలి. చివరగా కొత్తిమీర చల్లి దించేయాలి. దీనిని ఈవెనింగ్ స్నాక్‌గానూ, అన్నంలోకి సైడ్ డిష్‌గానూ తినవచ్చు.

గమనిక: ఉర్లయ్ అంటే బంగాళాదుంప. మన తెలుగు రాష్ట్రాల్లో కూడా కొన్ని చోట్ల బంగాళాదుంపను ఉర్లగడ్డ అంటారు.

చెట్టినాడు ఫిష్ ఫ్రై

కావలసినవి: చేప ముక్కలు – నాలుగు; నూనె – 2 టేబుల్ స్పూన్‌లు; టొమాటో ముక్కలు – పావు కప్పు; కరివేపాకు – 2 రెమ్మలు; చింతపండు రసం– టేబుల్ స్పూన్; ఆవాలు – టీ స్పూన్; వెల్లుల్లి రేకలు – 8 (తరగాలి); అల్లం తరుగు – టీ స్పూన్; ధనియాలు – టీ స్పూన్; సోంపు గింజలు– టీ స్పూన్; మిరియాలు – పది; మిరప్పొడి– టీ స్పూన్; పసుపు– టీ స్పూన్; ఉప్పు – టీ స్పూన్ లేదా రుచిని బట్టి.



తయారీ: ● చేప ముక్కలను శుభ్రం చేసి పక్కన పెట్టాలి ● బాణలి వేడి చేసి కరివేపాకు, వెల్లుల్లి, ధనియాలు, సోంపు, మిరియాలు వేయించి చల్లారిన తర్వాత పొడి చేయాలి. పొడి చేసేటప్పుడు కొద్దిగా నూనె వేయాలి ● ఇప్పుడు చింతపండు రసం, టొమాటో ముక్కలు, అల్లం, పసుపు, మిరప్పొడి, ఉప్పు కలిపి గ్రైండ్ చేయాలి. ఈ పేస్ట్‌ను ఒకసారి రుచి చూసి అవసరమైతే ఉప్పు మరికొంత కలుపుకోవాలి. ఇందులో మసాలా పొడిని కూడా కలిపి ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు పట్టించాలి ● ఇరవై నిమిషాల తర్వాత బాణలిలో నూనె వేడి చేసి చేప ముక్కలను నూనెలో అమరేటట్లు ఒకదాని పక్కన ఒకటిగా పెట్టాలి. ఐదు నిమిషాల సేపు మీడియం మంట మీద కాలిన తర్వాత ముక్కలను జాగ్రత్తగా తిరగేయాలి. చేప ముక్కల అంచులు కరకరలాడే వరకు వేగిన తర్వాత తీసి నిమ్మకాయ ముక్కలతో గార్నిష్ చేసి సర్వ్ చేయాలి.

నారియల్ సోయా పనీర్ వడ

కావలసినవి: తురిమిన పనీర్– 4 కప్పులు; తురిమిన టోఫూ – 2 కప్పులు; అల్లం తరుగు – 3 టేబుల్ స్పూన్‌లు; పచ్చిమిర్చి తరుగు – టేబుల్ స్పూన్; వెల్లుల్లి తరుగు – 3 టేబుల్ స్పూన్‌లు; కరివేపాకు – 2 రెమ్మలు; ఉప్పు – టీ స్పూన్ లేదా రుచిని బట్టి; గరం మసాలా పొడి– టీ స్పూన్; దాల్చిన చెక్క పొడి– టీ స్పూన్; మిరియాల పొడి– టీ స్పూన్; కొబ్బరి పొడి– 5 టేబుల్ స్పూన్‌లు; మైదా లేదా కార్న్‌ఫ్లోర్ – 4 టేబుల్ స్పూన్‌లు; బ్రెడ్ పొడి– 10 టేబుల్ స్పూన్‌లు; నూనె – వేయించడానికి తగినంత.



తయారీ: ● టోఫూ, పనీర్‌లను పలుచని క్లాత్‌లో కట్టి నీరు కారిపోవడానికి కనీసం ఓ అరగంట సేపు ఉంచాలి ● ఇప్పుడు పనీర్, టోఫూ తురుముని ఒక పాత్రలో వేసి మెత్తగా చిదమాలి. అందులో అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి, ఉప్పు, గరం మసాలా, దాల్చినచెక్క పొడి, మిరియాల పొడి, కొబ్బరి పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పెద్ద నిమ్మకాయంత గోళీలుగా చేసుకుని పక్కన పెట్టాలి ● మైదా లేదా కార్న్‌ఫ్లోర్‌లో తగినంత నీటిని పోసి జారుడుగా కలుపుకోవాలి ● పనీర్ మిశ్రమం గోళీలను వడల్లా వత్తి కార్న్‌ఫ్లోర్‌లో ముంచి ఆ తర్వాత బ్రెడ్ పొడిలో వేసి వడ అంతటికీ బ్రెడ్ పొడి పట్టేటట్లు రోల్ చేయాలి ● ఇప్పుడు బాణలిలో నూనె వేడి చేసి ఒక్కో వడను జాగ్రత్తగా నూనెలో వేసి తిరగేస్తూ రెండు వైపులా ఎర్రగా కాలిన తర్వాత తీసి టిష్యూ పేపర్ మీద వేయాలి. నూనె వదిలిన తర్వాత సర్వ్ చేయాలి.

బ్యూటిప్స్



● గోళ్లు అందంగా ఉండాలంటే దేహం ఆరోగ్యంగా ఉండాలి. గోళ్లలో చీలికలు, పొడిబారిపోవడం కనిపిస్తే విటమిన్ లోపం ఉన్నట్లు అర్థం ● తెల్ల చుక్కలు కనిపిస్తే ఎప్పుడూ నెయిల్ పాలిష్ వేస్తుంటారని లేదా మీకు గోళ్లు కొరికే అలవాటుందని అర్థం చేసుకోవాలి ● అడ్డంగా గీతలు, గాడి ఏర్పడినట్లు ఉంటే విపరీతమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు, తీవ్రమైన జ్వరం బారిన పడినట్లు అర్థం ● ఉబ్బెత్తుగా ఉండాల్సిన గోరు గుంట పడినట్లు పలుచగా మారితే అది ఐరన్‌లోపానికి గుర్తు. సమతుల ఆహారం తీసుకుంటూ, దేహం డీహైడ్రేషన్‌కు గురి కాకుండా తగినంత నీటిని తీసుకుంటూ ఉండాలి. దాంతోపాటు కొన్ని చుక్కల ఆల్మండ్ ఆయిల్/ ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె వేసి వలయాకారంలో రుద్దుతూ ఉండాలి. అప్పుడు గోరు గులాబీరంగులో ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది.

ఇంటిప్స్

● కూరలో నీరు ఎక్కువైతే కూరగాయ ముక్కలు ఉడికిన తర్వాత కూడా కూర చిక్కబడదు. అలాంటప్పుడు వేయించిన వేరుశనగపప్పులు పొడి కలిపితే చిక్కదనంతోపాటు రుచి కూడా ఇనుమడిస్తుంది. కూరల్లో ఉప్పు ఎక్కువైనప్పుడు కూడా ఈ చిట్కా మంచి ఫలితాన్నిస్తుంది.

● బంగాళాదుంపలు వాడిపోయినట్లయితే... ఒక పాత్రలో వేసి అవి మునిగేటట్లు నీటిని పోసి ఓ అరగంట ఉంచితే తాజాగా మారుతాయి.




● అల్లంవెల్లుల్లి పేస్ట్ గ్రైండ్ చేసేటప్పుడు అందులో చిటికెడు ఉప్పు, అర టీ స్పూన్ నూనె వేయాలి. ఇలా గ్రైండ్ చేసిన పేస్ట్‌ను గాలిచొరబడని డబ్బాలో నిల్వ చేసి ఫ్రిజ్‌లో పెడితే రెండు వారాల పాటు తాజాగా ఉంటుంది.

● వెల్లుల్లిపొట్టు త్వరగా వదలాలంటే... రేకలను ఒక పాత్రలో వేసి కొద్దిగా నూనె వేసి అన్నింటికీ పట్టేటట్లు వేళ్లతో రుద్ది ఇరవై నిమిషాల సేపు ఎండలో పెట్టాలి.

● పచ్చిమిర్చి ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే ఫ్రిజ్‌లో పెట్టేముందు తొడిమలు ఒలిచి న్యూస్ పేపర్‌లో చుట్టి పాలిథిన్ కవర్‌లో పెట్టాలి.



● మార్కెట్‌లో కొన్న పనీర్‌ని వండే ముందు పది నిమిషాల సేపు గోరువెచ్చటి నీటిలో నానబెడితే, పనీర్ ముక్కలు మృదువుగా మారుతాయి.

యువర్స్

● టెక్.. టాక్

మిల్క్ వే ట్యాబ్



మన దేశ విద్యారంగంలోని కీలకమైన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రముఖ టెక్ సంస్థల సహకారంతో 'ఎపిక్' ఫౌండేషన్ రూపొందించిన ట్యాబ్ మిల్క్ వే. కొన్ని వివరాలు:
● సైజ్: 8 అంగుళాలు ● రిజల్యూషన్: 1,280×800 పిక్సెల్స్ ● మీడియా టెక్ 8766 ఏ ప్రాసెసర్ ● 4జీబి ర్యామ్/64జీబి ఇంటర్నల్ స్టోరేజ్ ● 5,100 ఎంఏహెచ్

హానర్ మ్యాజిక్ బుక్ 16 ప్రో



సైజ్: 16.00 అంగుళాలు **రిఫ్రెష్ రేట్:** 165 హెచ్‌జడ్ **రిజల్యూషన్:** 3072×1920 పిక్సెల్స్ **ఆపరేషన్ సిస్టమ్:** విండోస్ 11 **స్టోరేజ్:** 16జీబి ప్లస్ 512జీబి **సపోర్ట్:** ఫింగర్‌ప్రింట్ సెన్సర్ **బరువు:** 1.75 కేజీ **కలర్స్:** వైట్ పర్పుల్

● సక్సెస్ స్టోరీ



విక్రాంత్ శివాలిక్
దీర్ఘాయు కౌషిక్

ధైర్యం ఇస్తూ... దారి చూపుతూ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాంకేతికతతో విదేశీ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అడ్మిషన్ ప్రాసెస్‌ను సులభతరం చేసి 'అంబిటియో' పేరుతో ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేశారు ఐఐటీ గ్రాడ్యుయేట్స్ దీర్ఘాయు కౌశిక్, విక్రాంత్ శివాలిక్, వైభవ్ త్యాగీ. మన దేశంలోని తొలి ఏఐ అడ్మిషన్ ప్లాట్‌ఫామ్ 'అంబిటియో' విజయపథంలో దూసుకుపోతోంది....

ఐఐటీ–బీహెచ్‌యూ(వారణాసి)లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన కౌశిక్ ఫారిన్ యూనివర్శిటీలో ఎంబీఏ చేయడం కోసం అప్లై చేయాలనుకున్నప్పుడు స్టూడెంట్స్‌కు సహాయపడే ప్లాట్‌ఫామ్‌లాంటిదేమీ తనకు కనిపించలేదు. 'విదేశీ యూనివర్శిటీలలో చేరే విషయంలో సహాయం అందించడానికి కౌన్సెలర్‌లు ఉన్నప్పటికీ ఎక్కువ డబ్బులు తీసుకుంటారు. ఆ ఆర్థికభారం అందరికీ సాధ్యం కాదు. మరో విషయం ఏమిటంటే వారు ఒకటి రెండు కాలేజీల గురించి మాత్రమే చెబుతారు' అంటాడు కౌశిక్. ఈ నేపథ్యంలోనే స్టూడెంట్స్‌కు సంబంధించి కాలేజి అప్లికేషన్స్, సరియైన కాలేజీ ఎంపిక చేసుకోవడం, పర్సనల్ ఎస్సేస్...మొదలైన వాటి గురించి ఒక ప్లాట్‌ఫామ్‌ను క్రియేట్ చేయాలనుకున్నాడు.

కాలేజీ ఫ్రెండ్స్ విక్రాంత్, వైభవ్ త్యాగీలకు తన ఆలోచన చెప్పాడు. వారికి ఐడియా నచ్చి కౌశిక్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వచ్చారు. అలా 'అంబిటియో' అంకురం మొలకెత్తింది. 'అంబిటియో' ప్లాట్‌ఫామ్ ద్వారా మొదట పాతిక మంది స్టూడెంట్స్‌కు టాప్ ఇనిస్టిట్యూట్స్‌లో అడ్మిషన్ దొరికేలా సహాయం చేశారు. స్టూడెంట్స్ ప్రొఫైల్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టి వాటికి మార్పులు, చేర్పులు చేశారు. కార్నెగి మెలన్ యూనివర్శిటీ, ఎన్‌వైయూ, ఇంపీరియల్ కాలేజ్, యూసీ బర్కిలి...మొదలైన ఇంటర్నేషనల్ యూనివర్శిటీలకు సంబంధించి 175 మంది స్టూడెంట్స్‌కు సహాయపడ్డారు. 'అంబిటియో గురించి తెలియడానికి ముందు ఒక కౌన్సెలర్ సలహాలు తీసుకున్నానుగానీ అవి నాకు ఉపయోగపడలేదు. అంబిటియో ఉపయోగించడం మొదలు పెట్టిన తరువాత నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. సరియైన దారి కనిపించింది' అంటున్న ప్రహర్ కమల్‌కు లండన్‌లోని వార్‌విక్ బిజినెస్ స్కూల్‌లో ప్రవేశం దొరికింది.

'అంబిటియో' ప్లాట్‌ఫామ్‌లో ఏఐ ఎలా ఉపకరిస్తుంది అనే దాని గురించి కో-ఫౌండర్, సీఈవో కౌశిక్ మాటల్లో... 'రెండు ప్రైమరీ ఏరియాలలో ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న మోస్ట్ సూటబుల్ ప్రోగ్రామ్ లేదా యూనివర్శిటీని ఎంపిక చేసుకోవడంలో స్టూడెంట్స్‌కు సహాయపడడం అందులో ఒకటి. తమకు అర్హత ఉన్న కోర్సులను ఫిల్టర్ చేసి చూడడానికి ప్రస్తుతం ఫిల్టరేషన్ టూల్స్ ఉన్నప్పటికీ మేము ఏఐ ద్వారా మరో అడుగు ముందుకు వేశాం'

విస్తృతస్థాయిలో సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా ఈ ప్లాట్‌ఫామ్ పర్సనలైజ్‌డ్ రికమండేషన్‌లను వేగంగా అందిస్తూ స్టూడెంట్స్ టైమ్‌ను సేవ్ చేస్తుంది. 'స్టూడెంట్స్ తమకు అవసరమైన కాలేజీని ఎంపిక చేసుకున్న తరువాత, తదుపరి దశ అద్భుతమైన వ్యాసం రాయడం. వివిధ యూనివర్శిటీలకు సంబంధించి 5,000 వ్యాసాలతో మా మోడల్‌కు శిక్షణ ఇచ్చాం. సరియైన కాలేజిని ఎంపిక చేసుకోవడం నుంచి స్కాలర్‌షిప్‌కు అప్లై చేసుకోవడం వరకు మా ప్లాట్‌ఫామ్‌లో అన్నీ ఉచితమే' అంటున్నాడు కౌశిక్.

> యూనివర్శిటీలలో అడ్మిషన్‌లకు సంబంధించి విద్యార్థులకు ఇంటెలిజెంట్ డిజిటల్ అడ్వైజర్‌లుగా సేవలు అందించడమే మా లక్ష్యం.
> - దీర్ఘాయు కౌశిక్, అంబిటియో-సీయీవో, కోఫౌండర్

ఏంజెల్ ఇన్వెస్టర్‌ల ద్వారా కంపెనీ 1.5 కోట్ల నిధులను సమీకరించింది. 'భారత్ మార్కెట్‌లో వేగంగా దూసుకుపోయి మరింతగా విస్తరించాలనేది మా లక్ష్యం' అంటున్నాడు కౌశిక్.

ఫ్రెండ్ మ్యాప్ ఫీచర్

'ఫ్రెండ్ మ్యాప్' అనే కొత్త ఫీచర్‌పై పనిచేస్తోంది ఇన్‌స్టాగ్రామ్. ప్లాట్‌ఫామ్‌లోని యూజర్‌లకు తమ స్నేహితుల లోకేషన్‌ను చెక్ చేయడానికి ఈ ఫీచర్ ఉపకరిస్తుంది. స్నాప్‌చాట్‌లోని 'స్నాప్ మ్యాప్'ను పోలిన ఫీచర్ ఇది. తమ లోకేషన్‌ను ఎవరు చూడాలో ఎంపిక చేసుకోవడానికి అనుమతిస్తుంది. 'ఫ్రెండ్ మ్యాప్'లో యూజర్ తన చివరి యాక్టివ్ లోకేషన్‌ను దాచే 'ఘోస్ట్ మోడ్' కూడా ఉంటుంది.

స్టిక్కీ నోట్స్



మైక్రోసాఫ్ట్ వారి 'స్టిక్కీ నోట్స్' యాప్ కొత్త హంగులతో ముందుకు వచ్చింది. పాత 'స్టిక్కీ నోట్స్'ను రీవ్యాంప్ చేసి ఎన్నో కొత్త ఫీచర్‌లు తీసుకువచ్చారు. నోట్స్ క్రియేట్ చేయడానికి, స్క్రీన్ షాట్‌లను తీసుకోవడానికి, ఆడియోను రికార్డ్ చేయడానికి ఇది యూజర్‌లను అనుమతిస్తుంది.

● మ్యూజిక్ వరల్డ్


వెన్నెల గీతం



'నా జీవితంలో సంగీతం భాగం అయిపోయింది' అంటుంది అదితి సెహగల్. రాక్ మ్యూజిషియన్ అమిత్ సెహగల్, నటి షెనా గమత్‌ల కుమార్తె అయిన అదితి 'డాట్' పేరుతో కూడా మ్యూజిక్ వరల్డ్‌లో పాపులర్ అయింది. ఆరేళ్ల వయసులో పియానో ప్లే చేయడం నేర్చుకుంది. పన్నెండేళ్ల వయసులో మ్యూజిక్ కంపోజింగ్‌లోకి వచ్చింది. 'ప్రాక్టిస్ రూమ్స్' ఆల్బమ్ ఆమెకు ఎంతో పేరు తెచ్చింది. 'ఎవ్రీబడీ డ్యాన్సెస్ టు టెక్నో' మ్యూజిక్ వీడియో వైరల్ హిట్ అయింది. గాఢమైన స్నేహబంధానికి అద్దం పట్టే 'గర్ల్స్ నైట్' సాంగ్ కూడా అదితికి ఎంతో పేరు తెచ్చింది. 'ఫోర్బ్స్ ఇండియా 30 అండర్ 30' తాజా జాబితాలో సంగీత విభాగంలో చోటు సాధించిది అదితి. ఆదితి సంగీతకారిణి మాత్రమే కాదు మంచి నటి కూడా. జోయా అక్తర్ 'ది ఆర్చీస్' సినిమాలో నటిగా మంచి మార్కులు తెచ్చుకుంది.

పెనిషియస్
చెడు ప్రభావం, హాని కలిగిస్తుంది అనే చెప్పే సందర్భంలో వాడే మాట...పెనిషియస్
ఉదా: ది పెనిషియస్ ఎఫెక్ట్స్ ఆఫ్ ఎయిర్ పోల్యూషన్

పెర్ఫిడీ
నమ్మకద్రోహం, మోసం జరిగిన సందర్భంలో వాడే మాట పెర్ఫిడీ
ఉదా: ఇట్ వాజ్ యాన్ ఎగ్జాంపుల్ ఆఫ్ హిజ్ పెర్ఫిడీ



పెన్యూరీ
కొరత. పేదరికం, వేదన.... మొదలైన సందర్భాలలో ఉపయోగించే మాట పెన్యూరీ.
ఉదా: హీ వాజ్ బ్రాట్ అప్ ఇన్ పెన్యూరీ. విత్‌ఔట్ ఎడ్యుకేషన్

● గేమింగ్

పోరాటమే ఊపిరిగా...



ట్యాక్టికల్ రోల్ ప్లేయింగ్ గేమ్ 'యూనికార్న్ వోవర్‌లార్డ్' మార్చి 8న విడుదల కానుంది. తన జెనోయిరాన్ సామ్రాజ్యాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి రాజ్యం నుంచి బహిష్కృతుడైన యువరాజు అలైన్ తన మిత్రులను సమీకరించి చేసే పోరాటమే ఈ గేమ్. అలైన్, అతడి బలగాల పోరాటాన్ని గేమ్‌ప్లే ఫాలో అవుతుంది. అన్ని క్యారెక్టర్లు, లొకేషన్‌లు, స్ప్రైట్స్ 2డీ ఆర్ట్‌తో డిస్‌ప్లే అవుతాయి.
జానర్: ట్యాక్టికల్ రోల్–ప్లేయింగ్ **మోడ్:** సింగిల్–ప్లేయర్, మల్టీప్లేయర్
ప్లాట్‌ఫామ్స్: నిన్‌టెండో స్విచ్/ప్లేస్టేషన్ 4/ప్లేస్టేషన్ 5, ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్

అవును...ఇది నిజమే!



'ది ఫేస్‌బుక్'తో కాలేజీ క్యాంపస్‌లో సెన్సేషన్ క్రియేట్ చేశాడు మార్క్ జుకర్ బర్గ్. ఫేస్‌బుక్ ఎంతోమంది ఇన్వెస్టర్‌ల దృష్టిని ఆకర్షించింది. ఒకప్పుడు పాపులర్ అయిన సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ 'ఫ్రెండ్ స్టర్' ఫేస్‌బుక్‌ను కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చింది. వచ్చిన బంపర్ ఆఫర్‌లను తిరస్కరించడం ద్వారా మరింత సంచలనం సృష్టించాడు జుకర్ బర్గ్. ఫేస్‌బుక్ అమ్మడంపై కాకుండా 'ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందికి చేరువ కావాలి' అంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాడు.

సినిమా

గామి చాలా అరుదైన సినిమా
- సందీప్ రెడ్డి వంగా



● సందీప్ రెడ్డి వంగా, విశ్వక్ సేన్

''గామి' ట్రైలర్ చాలా బాగుంది. ఇది చాలా అరుదైన సినిమా అనిపిస్తోంది. ఆరేళ్ల పాటు ఒక సినిమాని అంకితభావంతో చేయడం మామూలు విషయం కాదు. యాక్టర్స్, డైరెక్టర్, నిర్మాతలకు చాలా ప్యాషన్ ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఈ మూవీ సౌండ్ డిజైన్, కలర్ గ్రేడింగ్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమాని థియేటర్స్‌లో చూసినప్పుడు మంచి అనుభూతి వస్తుంది'' అని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా అన్నారు. విశ్వక్ సేన్, చాందినీ చౌదరి జంటగా నటించిన చిత్రం 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకుడు. వి సెల్యులాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 8న విడుదలకానుంది. ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ వేడుకకి సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా హాజరై, ట్రైలర్ లాంచ్ చేశారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ– ''ప్రతి తెలుగు ఫిల్మ్ మేకర్ గర్వంగా చెప్పుకునే సినిమా 'గామి'. మా మూవీ బాగా ఆడితే చాలామంది కొత్త ఫిల్మ్ మేకర్స్ ఇండస్ట్రీకి వస్తారు. తెలుగోళ్లు కాలర్ ఎత్తుకునేలా చేశారు సందీప్ రెడ్డిగారు'' అన్నారు. ''గామి' చూస్తున్నంత సేపూ తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఉంటుంది'' అన్నారు విద్యాధర్ కాగిత. ''ఈ సినిమాకి ఫండింగ్ చేసి సపోర్ట్ చేసిన వారికి థ్యాంక్స్'' అన్నారు కార్తీక్ శబరీష్. ''ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది'' అన్నారు చాందినీ చౌదరి.

హ్యాపీ... హ్యాపీ




● రణ్‌వీర్, దీపిక

'పేరెంట్స్‌గా ఎప్పుడు ప్రమోట్ అవుతారు?' అనే ప్రశ్నకు పెళ్లయినప్పట్నుంచి చిరునవ్వే సమాధానంగా ఇస్తూ వచ్చారు రణ్‌వీర్ సింగ్, దీపికా పదుకోన్. ఫైనల్‌గా తాము తల్లిదండ్రులు కానున్నట్లు ఈ భార్యాభర్తలు గురువారం ఇన్‌స్టా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పేర్కొన్నారు. ఈ హ్యాపీ న్యూస్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే పలువురు ప్రముఖులు రణ్‌వీర్–దీపికలకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక 2013లో 'రామ్‌లీల' సినిమాలో తొలిసారి కలిసి నటించారు రణ్‌వీర్, దీపిక. ఆ సమయంలోనే ఇద్దరి మధ్య ప్రేమ మొదలైందట. ఆ తర్వాత 'పద్మావత్' కోసం రణ్‌వీర్–దీపిక కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఈ చిత్రం 2018 జనవరిలో విడుదల కాగా, అదే ఏడాది నవంబరులో రణ్‌వీర్, దీపిక ఇటలీలో పెళ్లి చేసుకున్నారు.

పది దేశాల్లో భారతీయ దృశ్యం
- హాలీవుడ్ రీమేక్‌కు రంగం సిద్ధం

హాలీవుడ్ తెరపై భారతీయ 'దృశ్యం' ప్రదర్శితమయ్యేందుకు రంగం సిద్ధమవుతోంది. హీరో మోహన్‌లాల్, దర్శకుడు జీతూ జోసెఫ్‌ల కాంబినేషన్‌లో 2013లో ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించిన మలయాళ చిత్రం 'దృశ్యం' బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా మలయాళ 'దృశ్యం 2' 2021లో డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజైంది. కాగా 'దృశ్యం' ఫ్రాంచైజీలోని చిత్రాలు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ వంటి కొన్ని భారతీయ భాషల్లో రీమేక్ అయి, ప్రేక్షకులను అలరించాయి. కాగా 'దృశ్యం', 'దృశ్యం 2' చిత్రాలకు సంబంధించిన ఇంగ్లిష్, నాన్ ఇండియన్ లాంగ్వేజెస్ రీమేక్ హక్కులను పనోరమ స్టూడియోస్ ఇంటర్నేషనల్ అధినేత కుమార్ మంగత్ గతంలోనే సొంతం చేసుకున్నారు. (ఫిలిప్పినో, ఇండోనేషియా, సింహళ భాషల హక్కులు కాదు.. ఎందుకంటే ఈ భాషల్లో ఆల్రెడీ 'దృశ్యం' రీమేక్ అయ్యింది). తాజాగా 'దృశ్యం' 'దృశ్యం 2' సినిమాలను హాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు కుమార్ మంగత్ కార్యాచరణను సిద్ధం చేసుకున్నారు. గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, జోట్ ఫిల్మ్స్‌తో కలిసి 'దృశ్యం'ను హాలీవుడ్‌లో రీమేక్ చేయనున్నట్లు తాజాగా కుమార్ మంగత్ వెల్లడించారు. అలాగే రానున్న ఐదేళ్లలోపు 'దృశ్యం' సినిమాను పది దేశాల్లో రీమేక్ చేయాలన్నదే తన లక్ష్యమని కుమార్ వెల్లడించారు. ఇక హిందీ 'దృశ్యం', 'దృశ్యం 2' సినిమాలకు కుమార్ మంగత్ ఓ నిర్మాతగా ఉన్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రీమేక్‌కు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది.


డబుల్ ట్రీట్



● 'శ్వాగ్' లో శ్రీవిష్ణు

బర్త్ డేకి శ్రీ విష్ణు డబుల్ ట్రీట్ అందుకున్నారు. గురువారం (ఫిబ్రవరి 29) శ్రీవిష్ణు బర్త్ డే. ఈ సందర్భంగా ఆయన నటించనున్న రెండు కొత్త చిత్రాలను అధికారికంగా ప్రకటించారు ఆయా మేకర్స్. 'నిను వీడని నీడను నేనే' ఫేమ్ కార్తీక్ రాజు దర్శకత్వంలో శ్రీవిష్ణు హీరోగా ఓ సినిమా తెరకెక్కనుంది. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్‌పై విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి ఈ సినిమాను నిర్మిస్తారు. ప్రేమకథతో కూడిన ఫన్ రోలర్ కోస్టర్ మూవీ ఇది. మరోవైపు 'రాజ రాజ చోర' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత శ్రీవిష్ణు, హసిత్ గోలి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాకు 'శ్వాగ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ స్వరకర్త.

థ్రిల్ చేయడం ఖాయం



● శివ కందుకూరి

అద్భుతమైన మైథలాజికల్ కంటెంట్‌తో చేసిన 'భూతద్ధం భాస్కర్ నారాయణ' ప్రేక్షకులను థ్రిల్ చేయడం ఖాయం'' అని హీరో శివ కందుకూరి అన్నారు. పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో శివ కందుకూరి, రాశీ సింగ్ జంటగా నటించిన చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమా నేడు విడుదలవుతోంది. శివ కందుకూరి మాట్లాడుతూ– ''క్రైమ్, డిటెక్టివ్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. దిష్టి బొమ్మ గురించి పురాణాల్లో ఒక కథ ఉంది. దాన్ని ఈ చిత్రకథకు అద్భుతంగా జోడించి తీశాడు పురుషోత్తం రాజ్. ఇందులో నేను చేసిన డిటెక్టివ్ భాస్కర్ నారాయణ పాత్ర విభిన్నంగా ఉంటుంది. ప్రస్తుతం శర్వానంద్ హీరోగా శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన సినిమాలో సెకండ్ లీడ్‌గా చేశాను. అలాగే నేను హీరోగా కొత్త దర్శకుడు ప్రమోద్‌తో ఓ సినిమా, మరో రెండు సినిమాలు ఒప్పుకున్నాను'' అన్నారు.

నా కెరీర్‌లో బెస్ట్ మూవీ ఇది
- అనన్య నాగళ్ల



● ధనుష్ రఘుముద్రి, అనన్య

''తంత్ర' డిఫరెంట్ మూవీ. నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందనే నమ్మకం ఉంది. ఇకపై నన్ను 'తంత్ర' అనన్య అని పిలుస్తారని ఆశిస్తున్నాను'' అన్నారు అనన్య నాగళ్ల. ధనుష్, రఘుముద్రి ప్రధాన పాత్రల్లో శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వంలో నరేష్ బాబు పి, రవి చైతన్య నిర్మించిన చిత్రం హారర్ ఫిల్మ్ 'తంత్ర'. ఈ చిత్రం ఈ నెల 15న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా 'తంత్ర' ట్రైలర్ లాంచ్ వేడుకలో ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ– ''హారర్‌తో పాటు ఈ సినిమాలో రొమాన్స్, సెంటిమెంట్ అంశాలూ ఉన్నాయి'' అన్నారు ''తాంత్రిక శాస్త్రంలోని విస్తుగొలిపే రహస్యాలను చూపించే ప్రయత్నం చేశాం. ప్రతి తాంత్రిక పూజ నెగటివ్ కాదనే అంశాన్ని కూడా చూపించాం'' అన్నారు శ్రీనివాస్ గోపిశెట్టి. ఈ సినిమా సంగీత దర్శకుడు ఆర్ఆర్ ధ్రువన్ మాట్లాడారు.

గాయకుడు వడ్డేపల్లి శ్రీనివాస్ మృతి



ప్రముఖ సినీ, జానపద నేపథ్య గాయకుడు వడ్డేపల్లి శ్రీనివాస్ కన్నుమూశారు. కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం సికింద్రాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందారు. వడ్డేపల్లి శ్రీనివాస్ దాదాపు 100కి పైగా పాటలు, జానపద గేయాలు పాడారు. 2012లో విడుదలైన 'గబ్బర్ సింగ్' సినిమాలోని 'గన్నులాంటి కన్నులున్న జున్నులాంటి పిల్ల..' పాటతో బాగా పాపులర్ అయ్యారు శ్రీనివాస్. అదే విధంగా నాగార్జున 'కింగ్' చిత్రంలో 'ఎంత పని చేస్తివిరో..' పాటతో యువతని ఆకట్టుకున్నారు. 'కిక్, బెంగాల్ టైగర్, నమస్తే అన్న' వంటి పలు సినిమాల్లో పాటలు పాడారు. పలు వేదికలపై తనదైన ఆటపాటలతో అలరించారాయన. వడ్డేపల్లి శ్రీనివాస్ మృతిపై పలువురు సినీ, జానపద కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు.



స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	195	72,500
నిఫ్టీ ▲	32	21,983

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	16,003	▽	56
డోజోన్స్	38,895	▽	54
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,630	▲	5
డాక్స్	17,678	▲	77
షాంఘై	3,015	▲	57
నికాయ్	39,166	▽	41

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో)

ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత) 62,241	▲	106
బంగారం (99.5 స్వచ్ఛత) 61,992	▲	106
వెండి (కేజీ) 69,312	▽	31

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	82.49	83.51
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	103.85	106.42
€	యూరో	ఎస్‌బీఐ	88.76	91.11
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	54.78	56.02
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	53.11	55.03
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	59.38	64.06
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.20	22.78
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.68	23.47
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.40	12.48

సువెన్ ఫార్మాలో కోహ్యాన్స్ విలీనం



న్యూఢిల్లీ: ఔషధ రంగ సంస్థ సువెన్ ఫార్మాలో కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, తయారీ ప్లాట్‌ఫాం కోహ్యాన్స్ లైఫ్‌సైన్సెస్ విలీనమవుతోంది. విలీన స్కీము ప్రకారం కోహ్యాన్స్ షేర్‌హోల్డర్ల వద్ద ఉండే ప్రతి 295 షేర్లకు గాను 11 సువెన్ షేర్లు లభిస్తాయి. వచ్చే 12–15 నెలల్లో ఈ డీల్ పూర్తి కావచ్చని సువెన్ ఫార్మా తెలిపింది. సమగ్ర సీడీఎంవో సంస్థగా ఎదిగే దిశగా సువెన్ ప్రయాణంలో ఇది తోడ్పడగలదని సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అన్నాస్వామి వైదీష్ తెలిపారు. 2022 డిసెంబర్‌లో ప్రమోటర్లయిన జాస్తి కుటుంబం.. సువెన్ ఫార్మాలో 50.1 శాతం వాటాలను అడ్వెంట్ ఇంటర్నేషనల్‌కి విక్రయించింది. అదే ఏడాది అడ్వెంట్ సంస్థ తమ ఏపీఐ, సీడీఎంవో కార్యకలాపాల కోసం కోహ్యాన్స్ లైఫ్‌సైన్సెస్‌ను ఏర్పాటు చేసింది.

నేటి నుంచి అజియో ఆల్ స్టార్స్ సేల్ ఆఫర్




బెంగళూరు: అడిడాస్ సమర్పణ, సూపర్‌డ్రై సహ సమర్పణలో ఆన్‌లైన్ ఈ–ఫ్యాషన్ రిటైలర్ అజియో 'ఆల్ స్టార్స్ సేల్' ఆఫర్ ప్రకటించింది. నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభం కానున్న ఈ గొప్ప ఆఫర్‌లో 6 వేలకు పైగా బ్రాండ్లు, 17 లక్షల ఫ్యాషన్ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చింది. ప్రత్యేక డీల్స్‌పై 50–90% డిస్కౌంట్లు అందిస్తోంది. ఉత్తమ షాపింగ్ చేసిన కస్టమర్లు ఐఫోన్, ఆపిల్ మ్యాక్‌బుక్, శాంసంగ్ స్మార్ట్ ఫోన్లు గెలుచుకోవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్, డెబిట్ కార్డ్స్‌తో 10% వరకు తగ్గింపు పొందవచ్చు.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో)

1-3-2024	
విశాఖ	500–00
చిత్తూరు	513–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	416–00
విజయవాడ	460–00
రిటైల్ ధర (డజను)	72.00
29-2-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	460–00
వరంగల్	462–00
రిటైల్ ధర	5.20

భారత్ దూకుడు

- అంచనాలకు మించి క్యూ3లో 8.4 శాతం వృద్ధి
- తయారీ, మైనింగ్ – క్వారీ, నిర్మాణ రంగాలు చేయూత
- వ్యవసాయం తీవ్ర నిరాశ
- 2023–24లో 7.6 శాతం పురోగతి: కేంద్రం



న్యూఢిల్లీ: భారత్ ఎకానమీ దూసుకుపోతోంది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో (అక్టోబర్–డిసెంబర్) అంచనాలకు మించి 8.4 శాతంగా నమోదయ్యింది. ఎస్‌బీఐ రీసెర్చ్, జర్మనీ బ్రోకరేజ్– డాయిష్ బ్యాంక్ వంటి సంస్థలు 7 శాతం వరకూ వృద్ధి అంచనాలను వెలువరించాయి. తాజా ప్రోత్సాహకర ఎకానమీ ఫలితాల నేపథ్యంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7.6 శాతం నమోదవుతుందని విశ్వసిస్తున్నట్లు కేంద్ర గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) ప్రకటించింది. ఈ మేరకు తన రెండవ అడ్వాన్స్ అంచనాలను వెలువరించింది. మొదటి అడ్వాన్స్ అంచనాలు 7.3 శాతం. సమీక్షా కాలంలో (క్యూ3)లో తయారీ, మైనింగ్ అండ్ క్వారీ, నిర్మాణ రంగాలు మంచి పనితనాన్ని ప్రదర్శించినట్లు ఎన్‌ఎస్‌ఓ పేర్కొంది. కాగా, వ్యవసాయ రంగం తీవ్ర విచారకరమైన రీతిలో 0.8 శాతం క్షీణ రేటును నమోదుచేసుకుంది. ఇదిలావుండగా, గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో (క్యూ3) వృద్ధి రేటు 4.3 శాతం.

క్యూ1, క్యూ2 శాతాలు అప్..

2022–23 వృద్ధి అంచనాలను 7.2 శాతం నుంచి 7 శాతానికి ఎన్‌ఎస్‌ఓ తగ్గించడం మరో అంశం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఒకటి, రెండు త్రైమాసికాలకు సంబంధించి వృద్ధి అంకెలు వరుసగా 7.8 శాతం (క్యూ1), 7.6 శాతాలుగా (క్యూ2)నమోదయ్యాయి. అయితే ఈ అంకెలను ఎగువముఖంగా 8.2 శాతం, 8.1 శాతాలుగా ఎన్‌ఎస్‌ఓ సవరించడం మరో సానుకూల అంశం. తాజా ప్రోత్సాహకర ఫలితంతో 2023 ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య ఎకానమీ 8.2 శాతం పురోగమించినట్లు కేంద్ర గణాంకాల కార్యాలయం పేర్కొంది. గత ఏడాది ఇదే కాలంలో ఈ వృద్ధి 7.3 శాతం.

జనవరిలో మౌలిక రంగం నిరాశ

8 పరిశ్రమల గ్రూప్ 3.6 శాతం వృద్ధి

ఎనిమిది పరిశ్రమల మౌలిక రంగం గ్రూప్ జనవరిలో 15 నెలల కనిష్ఠ స్థాయిలో 3.6 శాతం వృద్ధి రేటును నమోదుచేసుకుంది. 2023 జనవరిలో ఈ రేటు 4.9 శాతం. ఏప్రిల్ నుంచి జనవరి మధ్య కాలంలో ఈ గ్రూప్ వృద్ధి రేటు 8.3 శాతం నుంచి 7.7 శాతానికి తగ్గింది. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో ఈ గ్రూప్ వాటా దాదాపు 40 శాతం. సమీక్షా కాలంలో రిఫైనరీ ప్రొడక్టులు, ఎరువుల రంగాల్లో వృద్ధి లేకపోగా, క్షీణత నమోదయ్యింది. బొగ్గు, స్టీల్, విద్యుత్ రంగాల్లో వృద్ధి మందగించింది. క్రూడ్ ఆయిల్, సహజ వాయువు, సిమెంట్ రంగాల్లో వృద్ధి రేటు సానుకూలంగా ఉంది.

8.4 శాతం వృద్ధి ఎలా అంటే..

2022–23 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి విలువ (ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటూ... 2011–12 బేస్ ఇయర్ ప్రాతిపదిక వాస్తవిక జీడీపీ) రూ.40.35 లక్షల కోట్లు. తాజా 2023–24 ఇదే త్రైమాసికంలో ఈ విలువ 43.72 లక్షల కోట్లకు పెరిగింది. అంటే అంకెల్లో వృద్ధి 8.4 శాతం అన్నమాట. ఇక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోని కరెంట్ ప్రైస్ ప్రకారం ఈ విలువ రూ.68.58 లక్షల కోట్ల నుంచి రూ.75.49 లక్షల కోట్లకు ఎగసింది. ఈ ప్రాతిపదిక వృద్ధి రేటు 10.1 శాతంగా ఉంది. ఆర్థిక సంవత్సరం 7.6 శాతం అంచనాలు చూస్తే.. (వాస్తవ వృద్ధి) జీడీపీ విలువ రూ.160.71 లక్షల కోట్ల నుంచి రూ.172.90 లక్షల కోట్లకు పెరగనుంది. కరెంట్ విలువ ప్రాతిపదికన ఈ వృద్ధి అంచనా 9.1 శాతంగా ఉంది. విలువల్లో రూ.269.50 లక్షల కోట్ల నుంచి రూ.293.90 లక్షల కోట్లకు జీడీపీ విలువ పెరగనుంది.

క్యూ3లో వివిధ రంగాల వృద్ధి (శాతాల్లో)

రంగం	2023-24	2022-23
తయారీ	11.6	-4.8
మైనింగ్ అండ్ క్వారీ	7.5	1.4
నిర్మాణం	9.5	9.5
వ్యవసాయం	-0.8	5.2
విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సేవలు	9.0	8.7
ట్రేడ్, హోటల్, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్ సేవలు	6.7	9.2
ఫైనాన్సియల్, రియల్టీ, ప్రొఫెషనల్ సేవలు	7.0	7.7
పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ, ఇతర సేవలు	7.5	3.5

తలసరి ఆదాయాలు ఇలా...

మరోవైపు వాస్తవ గణాంకాల (ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని) ప్రాతిపదికన 2021–22లో దేశ తలసరి ఆదాయం రూ.1,50,906కాగా, 2022–23లో ఈ విలువ రూ. 1,69,496కు ఎగసినట్లు ఎన్‌ఎస్‌ఓ పేర్కొంది. కరెంట్ ప్రైస్ ప్రకారం చూస్తే ఈ విలువలు రూ.1,05,092 నుంచి రూ.1,18,755కు ఎగశాయి.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు డీలా

- తొలి 9 నెలల్లో 13 శాతం క్షీణత
- 32 బిలియన్ డాలర్లకు పరిమితం



న్యూఢిల్లీ: గత కొద్ది నెలలుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐలు) వెనకడుగు వేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023–24) తొలి 9 నెలల్లో(ఏప్రిల్–డిసెంబర్) 13 శాతం క్షీణించాయి. అంతర్గత వాణిజ్యం, పరిశ్రమల ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) తాజాగా వెల్లడించిన గణాంకాల ప్రకారం 32.03 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ప్రధానంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, టెలికం, ఆటో, ఫార్మా రంగాలకు ఎఫ్‌డీఐలు నీరసించాయి. గతేడాది(2022–23) ఏప్రిల్–డిసెంబర్‌లో 36.74 బిలియన్ డాలర్ల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు లభించాయి. అయితే ఈ ఏడాది మూడో త్రైమాసికం(అక్టోబర్–డిసెంబర్)లో 18% ఎగసి 11.6 బిలియన్ డాలర్లను తాకాయి.

7 శాతం డౌన్: తాజా సమీక్షా కాలంలో ఈక్విటీ పెట్టుబడులుసహా మొత్తం ఎఫ్‌డీఐలు 51.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గతేడాది తొలి 9 నెలల్లో లభించిన 55.27 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇవి 7 శాతం తక్కువ.

ఆల్టెరో లగ్జరీ ఫర్నిచర్


హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఖరీదైన యూరోపియన్ ఫర్నిచర్ విభాగంలోకి ఆల్టెరో ప్రవేశించింది. తొలి స్టోర్‌ను మాదాపూర్‌లో ప్రారంభించింది. యూరప్‌లో డిజైన్, తయారైన లగ్జరీ ఫర్నిచర్ ఇక్కడ కొలువుదీరింది. ఉత్పత్తుల ధర రూ.5 కోట్ల వరకు ఉందని ఆల్టెరో ఎండీ చందన కోగంటి తెలిపారు. 'అరాన్ కుచీనే, జార్జియో కలెక్షన్, ఫీడీని 1961, కాంటోరీ, రోజీనీ డివానీ, స్కాప్పినీ హోమ్, మరెల్లి, ఫ్లెస్ట్, మిండో బ్రాండ్ల ఫర్నిచర్‌ను విక్రయిస్తున్నాం. ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ప్యారిస్, డెన్మార్క్ నుంచి దిగుమతి చేస్తున్నాం' అని వివరించారు.


చందన కోగంటి

ఒడిదుడుకులున్నా.. లాభాలే

సూచీలకు రిలయన్స్ దన్ను

ముంబై: జీడీపీ వృద్ధి డేటా వెల్లడి, ఫిబ్రవరి డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు నేపథ్యంలో ట్రేడింగ్ ఆద్యంతం తీవ్ర ఒడిదుడుకులకు లోనైన స్టాక్ సూచీలు గురువారం లాభాలతో గట్టెక్కాయి. ఇంట్రాడేలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2% రాణించి దన్నుగా నిలిచింది. ట్రేడింగ్‌లో 631 పాయింట్ల పరిధిలో కదలాడిన సెన్సెక్స్ చివరికి 195 పాయింట్ల లాభంతో 72,500 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 72,099 – 72,730 శ్రేణిలో కదలాడింది. నిఫ్టీ 200 పాయింట్ల రేంజ్‌లో 21,861 వద్ద కనిష్టాన్ని, 22,061 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. ఆఖరికి 32 పాయింట్లు పెరిగి 21,983 వద్ద స్థిరపడింది. గత ట్రేడింగ్‌లో భారీ పతనం చూసిన చిన్న, మధ్య తరహా షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.



- జీపీటీ హెల్త్‌కేర్ లిస్టింగ్ మెప్పించింది. బీఎస్‌ఈలో ఇష్యూ ధర రూ(రూ.186)తో పోలిస్తే 16% ప్రీమియంతో రూ.216 వద్ద లిస్టయ్యింది. ఇంట్రాడేలో 18% ఎగసి రూ.220 వద్ద గరిష్టాన్ని తాకింది. లాభాల స్వీకరణతో చివరికి 8% లాభపడి రూ.201 వద్ద ముగిసింది. కంపెనీ విలువ రూ.1,647 కోట్లుగా నమోదైంది.
- రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు అరశాతానికి పైగా లాభపడి రూ.2,924 వద్ద స్థిరపడింది.

సాక్షి స్పోర్ట్స్



సింగిల్స్ క్వార్టర్స్‌లో సహజ

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నీలో తెలంగాణ అమ్మాయి, భారత రెండో ర్యాంకర్ సహజ యామలపల్లి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 329వ ర్యాంకర్ సహజ 7-6 (10/8), 7-5తో భారత్‌కే చెందిన రియా భాటియాను ఓడించింది. మరోవైపు తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ శ్రీవల్లి రష్మిక రెండో రౌండ్‌లో 6-1, 3-6, 6-7 (5/7)తో ఏడో సీడ్ జాక్వెలిన్ కబాజ్ అవాద్ (స్వీడన్) చేతిలో పోరాడి ఓడిపోయింది.

గాయత్రి–ట్రెసా జోడీ ముందంజ

జర్మన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ (భారత్) జోడీ క్వార్టర్ ఫైనల్ చేరింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గాయత్రి–ట్రెసా ద్వయం 21-10, 21-11తో సోనా హోరిన్‌కోవా–కాటరీనా జుజకోవా (చెక్ రిపబ్లిక్) జంటపై గెలిచింది.


విన్నర్స్ ట్రోఫీతో పుణేరి పల్టన్ కెప్టెన్ అస్లమ్ ఇనామ్‌దార్, హరియాణా స్టీలర్స్ సారథి జైదీప్ దహియా

నేడే 'ఫైనల్' కూత...

ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్ కోసం పుణేరి పల్టన్‌తో హరియాణా స్టీలర్స్ 'ఢీ'

రాత్రి గం. 8 నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

సాక్షి, హైదరాబాద్: మూడు నెలలుగా క్రీడాభిమానులను ఉర్రూతలూగిస్తోన్న ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ ఆఖరి అంకానికి రంగం సిద్ధమైంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నేడు జరిగే ఫైనల్ పోరుతో పదో సీజన్‌కు తెర పడనుంది. తొలిసారి తుది సమరానికి చేరుకున్న హరియాణా స్టీలర్స్‌తో గత ఏడాది రన్నరప్ పుణేరి పల్టన్ అమీతుమీ తేల్చుకోనుంది. రాత్రి 8 గంటలకు మొదలయ్యే ఈ ఫైనల్‌కు సంబంధించి టికెట్లన్నీ అమ్ముడుపోవడం విశేషం. ఇప్పటి వరకు తొమ్మిది సీజన్‌లు జరగ్గా... పుణేరి పల్టన్ రెండోసారి... హరియాణా స్టీలర్స్ తొలిసారి ఫైనల్ చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో అంతిమ సమరంలో ఏ జట్టు గెలిచినా తొలిసారి ప్రొ కబడ్డీ లీగ్ ట్రోఫీ టైటిల్‌ను ముద్దాడుతుంది. ఈ లీగ్ చరిత్రలో ఇప్పటి వరకు పుణేరి పల్టన్, హరియాణా స్టీలర్స్ జట్లు ముఖాముఖిగా 14 సార్లు తలపడ్డాయి. 8 సార్లు పుణేరి జట్టు... 5 సార్లు హరియాణా జట్టు గెలుపొందాయి. ఒక మ్యాచ్ 'టై'గా ముగిసింది. తాజా సీజన్‌లో నిర్ణీత 22 లీగ్ మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న పుణేరి జట్టు 17 మ్యాచ్‌ల్లో నెగ్గి, రెండింటిలో ఓడి, మూడింటిని 'టై' చేసుకొని 96 పాయింట్లతో 'టాపర్'గా నిలిచి నేరుగా సెమీఫైనల్ చేరుకుంది. మరోవైపు హరియాణా 70 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. ఎలిమినేటర్–2లో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించి, సెమీఫైనల్ చేరిన హరియాణా ఈ కీలక పోరులో 31–27తో డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్‌ను బోల్తా కొట్టించి ఫైనల్లోకి అడుగు పెట్టింది. పుణేరి పల్టన్ తరఫున మోహిత్ గోయట్ ఈ సీజన్‌లో అత్యధికంగా 117 రెయిడింగ్ పాయింట్లు సాధించాడు. డిఫెన్స్ విభాగంలో మొహమ్మద్ రెజా 97 ట్యాకిల్ పాయింట్లు సంపాదించాడు. పుణేరి పల్టన్ జట్టు కెప్టెన్ అస్లమ్ ఇనామ్‌దార్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో 164 పాయింట్లతో అదరగొట్టాడు. మరోవైపు హరియాణా స్టీలర్స్ రెయిడర్ వినయ్ ఏకంగా 160 పాయింట్లు కొల్లగొట్టాడు. డిఫెండర్ రాహుల్ 71 పాయింట్లు, కెప్టెన్ జైదీప్ 69 పాయింట్లతో ఆకట్టుకున్నారు.

శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ మ్యాచ్ 'డ్రా'



సాక్షి, హైదరాబాద్: ఐ–లీగ్ జాతీయ ఫుట్‌బాల్ టోర్నీలో శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) జట్టు మూడో 'డ్రా' నమోదు చేసుకుంది. లీగ్ 'టాపర్' మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌ను శ్రీనిధి డెక్కన్ జట్టు 1–1తో 'డ్రా'గా ముగించింది. ఆట మూడో నిమిషంలో డేవిడ్‌కాస్టనెడా గోల్‌తో శ్రీనిధి జట్టు 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. 84వ నిమిషంలో మొహమ్మద్ జాసిమ్ గోల్‌తో మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్ స్కోరును సమం చేసింది. రెండు జట్లకు చెరో పాయింట్ లభించింది. ప్రస్తుతం మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్ 35 పాయింట్లతో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా... శ్రీనిధి డెక్కన్ జట్టు 33 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

స్మృతి మెరుపులు వృథా

- బెంగళూరు జట్టుకు తొలి ఓటమి
- 25 పరుగులతో నెగ్గిన ఢిల్లీ క్యాపిటల్స్
- మరిజాన్ కాప్, జెస్ జొనాసెన్ ఆల్‌రౌండ్ ప్రదర్శన
- షఫాలీ వర్మ అర్ధ సెంచరీ


షఫాలీ


స్మృతి


మరిజాన్ కాప్

బెంగళూరు: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నీలో 'హ్యాట్రిక్' నమోదు చేయాలని ఆశించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు నిరాశ ఎదురైంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని బెంగళూరు జట్టు 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఢిల్లీ ప్లేయర్లు మరిజాన్ కాప్, జెస్ జొనాసెన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ లీగ్‌లో ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన బెంగళూరుకు ఇదే మొదటి పరాజయం కావడం గమనార్హం. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసి ఓడిపోయింది. స్మృతి మంధాన కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. ఆరంభం నుంచే ఢిల్లీ బౌలర్ల భరతం పట్టిన స్మృతి 43 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 74 పరుగులు చేసింది. సోఫీ డివైన్ (17 బంతుల్లో 23; 1 ఫోర్, 2 సిక్స్‌లు)తో తొలి వికెట్‌కు 77 పరుగులు జోడించిన స్మృతి... రెండో వికెట్‌కు ఆంధ్రప్రదేశ్ అమ్మాయి సబ్బినేని మేఘన (31 బంతుల్లో 36; 2 ఫోర్లు, 1 సిక్స్) జత చేసింది. మరిజాన్ కాప్ వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్లో చివరి బంతికి భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి గురి తప్పిన స్మృతి క్లీన్ బౌల్డ్ అయింది. అప్పటికి బెంగళూరు స్కోరు 112. స్మృతి అవుటయ్యాక వచ్చిన బ్యాటర్లు ఇలా వచ్చి అలా పెవిలియన్ బాట పట్టడంతో బెంగళూరు విజయతీరానికి చేరలేకపోయింది. ఢిల్లీ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మరిజాన్ కాప్ (2/35), జెస్ జొనాసెన్ (3/21), అరుంధతి రెడ్డి (2/38) రాణించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 194 పరుగులు సాధించింది. కెప్టెన్ మెగ్ లానింగ్ (17 బంతుల్లో 11; 2 ఫోర్లు) విఫలమైనా... షఫాలీ వర్మ (31 బంతుల్లో 50; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), అలైస్ క్యాప్సీ (33 బంతుల్లో 46; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు. రెండో వికెట్‌కు 83 పరుగులు జోడించారు. వీరిద్దరు అవుటయ్యాక మరిజాన్ కాప్ (16 బంతుల్లో 32; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), జెస్ జొనాసెన్ (16 బంతుల్లో 36 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిపించి ఢిల్లీకి భారీ స్కోరును అందించారు. **నేడు జరిగే మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో గుజరాత్ జెయింట్స్ తలపడుతుంది.**

బోపన్న జోడీకి షాక్



దుబాయ్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించిన తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో రోహన్ బోపన్న (భారత్)–మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీకి నిరాశ ఎదురైంది. దుబాయ్ ఓపెన్ ఏటీపీ–500 టోర్నీలో ఈ జోడీ క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించింది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో బోపన్న–ఎబ్డెన్ ద్వయం 6–3, 3–6, 8–10తో బెహర్ (ఉరుగ్వే)–పావ్లాసెక్ (చెక్ రిపబ్లిక్) జంట చేతిలో ఓడిపోయింది. 71 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న జంట ఆరు ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది.

యూకీ–హాస్ జంట సంచలనం

మరోవైపు ఇదే టోర్నీలో యూకీ బాంబ్రీ (భారత్)–రాబిన్ హాస్ (నెదర్లాండ్స్) జంట సంచలన విజయంతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్లో యూకీ–హాస్ జోడీ 6–4, 7–6 (7/1)తో మూడో సీడ్ జేమీ ముర్రే (బ్రిటన్)–మైకేల్ వీనస్ (న్యూజిలాండ్) జంటను బోల్తా కొట్టించింది.

గ్రీన్ అజేయ సెంచరీ



వెలింగ్టన్: న్యూజిలాండ్ జట్టుతో గురువారం మొదలైన తొలి టెస్టులో ఆస్ట్రేలియా జట్టును మిడిలార్డర్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ (155 బంతుల్లో 103 బ్యాటింగ్; 16 ఫోర్లు) అజేయ సెంచరీతో ఆదుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది. ఓపెనర్లు స్టీవ్ స్మిత్ (31; 4 ఫోర్లు), ఉస్మాన్ ఖ్వాజా (33; 3 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అయితే స్మిత్ అవుటయ్యాక ఆసీస్ 28 పరుగుల తేడాతో నాలుగు వికెట్లు కోల్పోయి 89/4తో ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో గ్రీన్ సహచరుడు మిచెల్ మార్ష్ (40; 6 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి ఐదో వికెట్‌కు 67 పరుగులు జత చేశాడు. మార్ష్ అవుటయ్యాక ఒకవైపు ఆసీస్ వికెట్లు కోల్పోతుంటే మరోవైపు గ్రీన్ దూకుడుగా ఆడుతూ కెరీర్‌లో రెండో టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కివీస్ బౌలర్లలో హెన్రీ 4 వికెట్లు తీయగా... ఒరూర్కీ, కుగెలిన్ 2 వికెట్లు చొప్పున పడగొట్టారు.

చివరి టెస్టుకూ కేఎల్ రాహుల్ దూరం

- జట్టుతో చేరనున్న బుమ్రా
- రంజీ సెమీఫైనల్ కోసం వాషింగ్టన్ సుందర్ విడుదల





ధర్మశాల: తొడ కండరాల గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఇంగ్లండ్‌తో జరిగే ఐదో టెస్టుకూ దూరమయ్యాడు. మొదటి నుంచీ అతను ఈ మ్యాచ్‌లో ఆడటంపై సందేహాలు ఉన్నాయి. అందుకే జట్టును ఎంపిక చేసిన సమయంలో 'ఫిట్‌నెస్‌కు లోబడి' అంటూ బీసీసీఐ స్పష్టంగా పేర్కొంది. అతను 90 శాతం వరకు కోలుకున్నా... ఇంకా పూర్తి ఫిట్ కాకపోవడంతో మ్యాచ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో మాత్రమే రాహుల్ బరిలోకి దిగాడు. 'రాహుల్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. అతని పరిస్థితిని బీసీసీఐ వైద్యబృందం పర్యవేక్షిస్తోంది. ఈ విషయంలో తదుపరి చికిత్సకు సంబంధించి లండన్‌లో ఉన్న వైద్యులతో వారు సంప్రదిస్తున్నారు' అని బోర్డు పేర్కొంది. రాంచీ టెస్టు నుంచి విశ్రాంతి తీసుకున్న ప్రధాన పేసర్ బుమ్రా మార్చి 7 నుంచి జరిగే చివరి టెస్టులో బరిలోకి దిగుతాడని బోర్డు ప్రకటించింది. రాహుల్ గైర్హాజరులో రజత్ పటిదార్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. 6 ఇన్నింగ్స్‌లలో కలిపి 63 పరుగులే చేసిన పటిదార్‌కు తుది జట్టులో చోటు దక్కేది సందేహమే. పటిదార్ స్థానంలో కర్ణాటక బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశముంది. టీమ్‌తో ఉన్న ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను బీసీసీఐ విడుదల చేసింది. రేపటి నుంచి ముంబైతో జరిగే రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో తమిళనాడు తరఫున అతను బరిలోకి దిగుతాడు. లండన్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న పేసర్ షమీ కోలుకుంటున్నాడని... త్వరలోనే జాతీయ క్రికెట్ అకాడమీలో అతని రీహాబిలిటేషన్ మొదలవుతుందని బోర్డు వెల్లడించింది.

క్లుప్తంగా...

వీఆర్వోలకు కారుణ్య నియామకాలు

178 కుటుంబాలకు లబ్ధి: పొంగులేటి



సాక్షి, హైదరాబాద్: గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని, 178 వీఆర్వోల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇచ్చామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నిరుద్యోగ యువత కన్న కలలు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాకారం అవుతున్నాయని పేర్కొన్నారు. కాగా వీఆర్వోల కారుణ్య నియామకాలకు ప్రజా తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపడం హర్షణీయమని టీవీఆర్‌వోడబ్ల్యూఏ అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు పేర్కొన్నారు. వీఆర్వో కారుణ్య నియామకాలకు గురువారం ప్రభుత్వం ఆమోదం తెలపడంపై ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, ట్రెసా కేంద్ర కమిటీ హర్షం వ్యక్తం చేశారు. వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి సీనియారిటీ, అర్హతను బట్టి మళ్లీ తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీష్ విజ్ఞప్తి చేశారు.

'ఈట్‌రైట్ స్టేషన్లు'గా హైదరాబాద్, విశాఖ

సాక్షి, న్యూఢిల్లీ: ప్రయాణికులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు అందిస్తున్న హైదరాబాద్, విశాఖపట్నం స్టేషన్లకు కేంద్ర ఆరోగ్య శాఖ 'ఈట్‌రైట్ స్టేషన్' ధ్రువపత్రం అందజేసింది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ 150 స్టేషన్లకు ఈ విధంగా ధ్రువపత్రాలు అందించినట్లు తెలిపింది. ఈట్‌రైట్ స్టేషన్లుగా విజయనగరం శ్రీకాకుళం స్టేషన్లు కూడా గుర్తింపు పొందాయి.

గురుకుల జేఎల్ తుది జాబితా విడుదల

సాక్షి, హైదరాబాద్: సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను గురువారం తెలంగాణ గురుకుల విద్యాసంస్థల నియామకాల బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ) విడుదల చేసింది. మొత్తం 1924 ఉద్యోగ ఖాళీలకు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను గురుకుల బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. మరో రెండ్రోజుల్లో గురుకుల ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేయనున్నట్లు సమాచారం.

3 నుంచి పోలియో చుక్కలు

సాక్షి, హైదరాబాద్: ఈ నెల 3 నుంచి పోలియో చుక్కలు వేయనున్నారని వైద్యారోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అయిదేళ్ల లోపు పిల్లలకు మార్చి 3, 4, 5 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఉంటుందని పేర్కొంది.

అవినీతి కేసులో మహిళా అధికారి అరెస్ట్

సాక్షి, హైదరాబాద్: గిరిజన పిల్లల కోసం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పాల సరఫరా పథకం నిధులను దారి మళ్లించిన కేసులో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి అనిశెట్టి శ్రీదేవిని ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. అనిశెట్టి శ్రీదేవి గతంలో ఆదిలాబాద్ జిల్లా జైనూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ (చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్)గా పనిచేసింది. ఈ క్రమంలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల అంగన్‌వాడీలకు పాల సరఫరా కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులనుంచి 2015 నుంచి 2016 వరకు రూ.65.78 లక్షలను దారి మళ్లించింది. 322 అంగన్‌వాడీ కేంద్రాలకు చేరాల్సిన నిధులకు సంబంధించి నకిలీ స్టేట్‌మెంట్స్ తయారు చేసింది. అంగన్‌వాడీలను చేరినట్లుగా రికార్డులు సృష్టించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ప్రస్తుతం హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న శ్రీదేవిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.

నేటి నుంచే 'ధరణి' స్పెషల్ డ్రైవ్!

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి సర్కారు శ్రీకారం

- మార్చి 9వ తేదీ వరకు కొనసాగనున్న స్పెషల్ డ్రైవ్..
- ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు
- వ్యవసాయ అధికారులు, డీటీలు, సర్వేయర్లు, పారాలీగల్ సిబ్బందితో ఏర్పాటు
- మాడ్యూల్ లేదా గ్రామాల వారీగా దరఖాస్తుల పరిశీలన
- అన్ని రికార్డుల పరిశీలన అనంతరం తహసీల్దార్ స్థాయిలోనే నివేదిక



సాక్షి, హైదరాబాద్: 'ధరణి' పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న లక్షలాది దరఖాస్తుల పరిష్కార ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శుక్రవారం (మార్చి 1) నుంచి ఈనెల 9వ తేదీ వరకు ఈ దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. పెండింగ్‌లో ఉన్న సుమారు 2.45 లక్షల దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించింది. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ కోసం భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నవీన్‌మిట్టల్ గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ చూపి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

– రాష్ట్రంలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో 'ధరణి' దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు తహసీల్ కార్యాలయ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి.

- తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలో ఏర్పాటయ్యే ఈ టీమ్‌లలో తహసీల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రెవెన్యూ సిబ్బందితోపాటు పారాలీగల్ వలంటీర్లు, కమ్యూనిటీ సర్వేయర్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులను నియమించాలి. వారికి దీనికి అవసరమైన శిక్షణను కూడా ఇప్పించాలి.
- పెండింగ్ దరఖాస్తులను మాడ్యూళ్లు లేదా గ్రామాల వారీగా ఈ బృందాలకు అప్పగించాలి.
- దరఖాస్తుల పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని వీఆర్వోల ద్వారా లేదంటే వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా సదరు దరఖాస్తుదారులకు పంపాలి.
- సేత్వార్, ఖస్రా, సేస్లా పహాణీ, ఇతర పాత పహాణీలు, పాత 1బీ రిజిస్టర్లు, ధరణిలో అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పెండింగ్ దరఖాస్తులను, వాటితోపాటు వచ్చిన డాక్యుమెంట్లను ఈ బృందాలు పరిశీలించాలి. అసైన్డ్, ఇనామ్, పీవోటీ, భూదాన్, వక్ఫ్, దేవాదాయ భూముల వివరాలను కూడా క్షుణ్నంగా తనిఖీ చేయాలి.
- అవసరమనుకుంటే ఈ బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరపాలి. స్థానికంగా సదరు భూముల గురించి విచారించాలి. చివరిగా నివేదికను రూపొందించి.. సదరు దరఖాస్తును ఆమోదించాలా, తిరస్కరించాలా అన్నది పొందుపర్చాలి.
- ప్రత్యేక బృందాల నివేదికలను తహసీల్దార్లు పైస్థాయి అధికారులకు పంపాలి. వారు వాటిని పరిశీలించి దరఖాస్తు ఆమోదానికి లేదా తిరస్కారానికి గల కారణాలను తెలియజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుంది.
- ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అన్ని దరఖాస్తులను పరిష్కరించాలి. ఒక్కటి కూడా పెండింగ్‌లో ఉండకూడదు. ఇందుకు కలెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

తహసీల్దార్ నుంచి సీసీఎల్ఏ వరకు..

▶ మొదటి పేజీ తరువాయి

చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలో ధరణి పోర్టల్ దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆయా స్థాయిల్లోని అధికారులు వారికి కేటాయించిన మాడ్యూళ్లలోని దరఖాస్తుల పరిష్కారంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

అన్నీ భద్రపర్చాల్సిందే..

క్షేత్రస్థాయిలో తహసీల్దార్ల నేతృత్వంలో కలెక్టర్లు కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ కమిటీలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలించనున్నాయి. ఒకవేళ దరఖాస్తుదారుడు తగిన డాక్యుమెంట్లను సమర్పించని పక్షంలో వాటిని తెప్పించుకోవాల్సి ఉంటుంది. పెండింగ్ దరఖాస్తులన్నింటినీ వేగంగా క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఏ దరఖాస్తునూ పెండింగ్‌లో లేకుండా చర్యలకు ఉపక్రమించాలి. ప్రతి లావాదేవీని ఎలక్ట్రానిక్ రికార్డ్ చేసి భద్రపర్చాలి. ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది.

తిరస్కరిస్తే కారణాలు చెప్పాలి..

తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తుల పరిష్కారానికి సేత్వార్, ఖాస్రా పహాణీ, సేస్లా పహాణీ, ఆర్వోఆర్ రికార్డులను సరిచూసుకోవాలి. ఫీల్డ్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ దరఖాస్తును తిరస్కరిస్తే అందుకు కారణాలను తెలపాలి. ఆర్డీవో స్థాయి అధికారికి టీఎం 33లోని డేటా కరెక్షన్, మిస్సింగ్ సర్వే నంబర్లు, విస్తీర్ణం, సర్వే నంబర్ల మిస్సింగ్‌ల పరిష్కార బాధ్యతలు అప్పగించారు. వారికి ఎకరం రూ. 5 లక్షలోపు ఉన్న భూములు, ఏరియాలకు సంబంధించిన అధికారం కట్టబెట్టారు. ఆర్డీవోలు తహసీల్దార్ ద్వారా విచారణ జరపాలి. తహసీల్దార్ ఇచ్చిన నివేదికలు, ఆర్డర్లను పున:పరిశీలించాలి. అన్ని స్థాయిల్లో సమస్యలు, పెండింగ్‌ల పరిష్కారానికి ఈ దఫా నిర్ణీత కాలపరిమితి నిర్దేశించారు. తహసీల్దార్, ఆర్డీవోల స్థాయిల్లో జరుగుతున్న పురోగతిని కలెక్టర్లు, జిల్లాలవారీ పురోగతిని సీసీఎల్ఏ పర్యవేక్షించాల్సి ఉంటుంది.

ఏ అధికారికి ఏయే మాడ్యూళ్లు ఇచ్చారంటే..

అధికారి	పరిష్కార అధికారం ఇచ్చిన మాడ్యూళ్లు
తహసీల్దార్	టీఎం 4, 10, 14, 32
ఆర్డీవో	టీఎం 7, 16, 20, 22, 26, 33
కలెక్టర్	టీఎం 3, 4, 15, 23, 24, 31, 33
సీసీఎల్ఏ	టీఎం 33 (అన్ని రకాల నోషనల్ ఖాతాలను పట్టా భూములుగా మార్చడం, భూమి స్వభావం, వర్గీకరణ, అనుభవదారు, భూసేకరణలో తప్పులు, విస్తీర్ణం సరిచేయడం (రూ. 50 లక్షల విలువ కంటే ఎక్కువ ఉన్న భూములు), మిస్సింగ్ సర్వే నంబర్లు, డివిజన్లు)

(నోట్: టీఎం 33లో సీసీఎల్ఏకి కేటాయించిన మిగిలిన అంశాలను ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పరిష్కరిస్తారు)

ధరణి సమస్యల పరిష్కారం కోసం అధికారులకు విధించిన కాలపరిమితి ఇలా..

అధికారి	గడువు
తహసీల్దార్	7 రోజులు
ఆర్డీవో	3 రోజులు
అదనపు కలెక్టర్	3 రోజులు
కలెక్టర్	7 రోజులు

తొలి విడతలో పరిష్కార వెసులుబాటు కల్పించిన మాడ్యూళ్లు ఇవే..

మాడ్యూల్	భూ సమస్య
టీఎం 24	కోర్టు ఉత్తర్వులతో పాస్‌పుస్తకాల జారీ
టీఎం 15	నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ఆస్తులు
టీఎం 23	సెమీ అర్బన్ భూముల పాస్‌పుస్తకాల జారీ
టీఎం 26	కోర్టు కేసులు, సమాచారం
టీఎం 7	పాస్‌పుస్తకం లేకుండా నాలా మార్పిడి
టీఎం 16	సేకరించిన భూముల సమస్యలు
టీఎం 20	ఎన్నారై పోర్టల్
టీఎం 22	సంస్థల పేరిట పాస్‌పుస్తకాల జారీ
టీఎం 31	ఇళ్లు, ఇళ్ల స్థలాలుగా నమోదైన భూముల నాలా మార్పిడి లేదా పాస్‌పుస్తకాల జారీ
టీఎం 3	మ్యుటేషన్లు
టీఎం 10	జీపీఏ, ఎస్పీఏ
టీఎం 14	ఆధార్ సమస్యలు (తండ్రి/భర్త పేరులో తప్పుల సవరణ, ఫొటో సరిపోలకపోవడం లింగం, కులం, తప్పుగా నమోదు కావడం, సర్వే నంబర్ మిస్సింగ్, డిజిటల్ సంతకం కాకపోవడం)
టీఎం 4	వారసత్వ హక్కుల కల్పన (అసైన్డ్ భూములకు కూడా)
టీఎం 32	ఖాతాల విలీనం
టీఎం 33	పాస్‌పుస్తకంలోని వివరాలు సరిచేయడం (అన్ని రకాల నోషనల్ ఖాతాలను పట్టా భూములుగా మార్చడం, పేరు మార్పిడి, మిస్సింగ్ సర్వే నంబర్లు, డివిజన్లు, భూమి స్వభావం, వర్గీకరణ, అనుభవదారు, భూసేకరణలో తప్పులు, విస్తీర్ణం సరిచేయడం, నాలా నుంచి వ్యవసాయ భూమిగా మార్పిడి, ధరణి కంటే ముందు చదరపు గజాల్లో నమోదైన భూముల పాక్షిక అమ్మకాలు)

ఆ 553 పోస్టులను మెరిట్ ప్రకారం భర్తీ చేయండి

రాష్ట్రపతి ఉత్తర్వులు జేఎల్ఎంలకు వర్తించవు: హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న 553 జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) పోస్టులను పరీక్షలు నిర్వహించిన వారితో భర్తీ చేయాలని తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎస్ఎస్పీడీసీఎల్)ను హైకోర్టు ఆదేశించింది. జేఎల్ఎం నియామకాలకు రాష్ట్రపతి ఉత్తర్వులు, 'స్థానికత'లాంటి అంశాలు వర్తించవని తేల్చిచెప్పింది. ఇప్పటికే స్తంభం ఎక్కే పరీక్ష నిర్వహిస్తే వారితో పోస్టులను భర్తీ చేయాలని, ఒకవేళ ఆ పరీక్ష నిర్వహించిన వారు లేకుంటే వెంటనే నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలని స్పష్టం చేసింది. 2019లో టీఎస్ఎస్పీడీసీఎల్ 2,500 జేఎల్ఎం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. దీనికి రాష్ట్రపతి ఉత్తర్వులను అమలు చేయడాన్ని సవాల్ చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన తిరుమలేశ్ సహా మరికొందరు హైకోర్టులో 2020లో పిటిషన్లు దాఖలు చేశారు. జిల్లాల విభజన కారణంగా అటు ఉమ్మడి జిల్లాకు, ఇటు కొత్త జిల్లాకు కాకుండా తాము నష్టపోయామని పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై జస్టిస్ మాధవీదేవి విచారణ చేపట్టి గురువారం తీర్పు వెలువరించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి, న్యాయవాదులు సుంకర చంద్రయ్య, చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. రాష్ట్రపతి ఉత్తర్వులను జేఎల్ఎం పోస్టులకు వర్తింపజేయలేరని టీఎస్ఎస్పీడీసీఎల్‌కు తేల్చిచెప్పారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాలను యూనిట్‌గా తీసుకొని 95 శాతం స్థానిక రిజర్వేషన్లు అమలు చేయడాన్ని తప్పుబడుతూ కొత్త జిల్లాల అభ్యర్థులు ఉమ్మడి జిల్లాకు నాన్ లోకల్ కారని చెప్పారు. ఇప్పటికే 1,900కుపైగా పోస్టులను అధికారులు భర్తీ చేయడంతో మిగిలిన ఖాళీలను మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని ఆదేశించారు.

ఇళ్లపై 'సౌర విద్యుత్' ఏర్పాటుకు సర్వే

తపాల శాఖ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ప్రధానమంత్రి సూర్య ఘర్–ముఫ్త్ బిజిలీ యోజన'కింద లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నామని తపాలాశాఖ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకొనే అర్హులైన కోటి మంది లబ్ధిదారులకు 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచిత విద్యుత్ అందిస్తారని తెలిపారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ఖర్చు లో దాదాపు 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందన్నారు. తపాలా శాఖ నిర్వహించే సర్వేలో ఆసక్తిగల లబ్ధిదారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సమీపంలోని పోస్ట్ ఆఫీస్ లేదా పోస్టుమ్యాన్‌ను సంప్రదించాలని సూచించారు.

రాజధానిలోనే ఎక్కువ పోస్టులు

హైదరాబాద్‌లో 878, రంగారెడ్డి జిల్లాలో 379 టీచర్ ఖాళీలు

- తర్వాత స్థానాల్లో నల్లగొండ, నిజామాబాద్.. పెద్దపల్లికి 93 పోస్టులే



సాక్షి, హైదరాబాద్: డీఎస్సీలో అత్యధిక పోస్టులు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నాయి. హైదరాబాద్‌లో 878 టీచర్ పోస్టులు భర్తీ చేయనుండగా రంగారెడ్డి జిల్లాలో 379 ఖాళీలున్నట్టు అధికారులు తేల్చారు. ప్రాథమిక విద్యను బోధించే సెకండరీ గ్రేడ్ స్కూల్ టీచర్లు (ఎస్జీటీల) అవసరం ఎక్కువగా జగిత్యాల జిల్లాలో ఉన్నట్టు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలవారీగా టీచర్ పోస్టులు ఈ విధంగా ఉన్నాయి.

జిల్లా	స్కూల్ అసిస్టెంట్	లాంగ్వేజ్ పండిట్	పీఈటీ	ఎస్జీటీ	స్పెషల్ టీచర్లు	మొత్తం
ఆదిలాబాద్	74	14	2	209	25	324
భద్రాద్రి కొత్తగూడెం	129	10	1	268	39	447
హనుమకొండ	73	5	7	81	21	187
హైదరాబాద్	158	113	31	537	39	878
జగిత్యాల	99	39	8	161	27	334
జనగాం	50	21	7	118	25	221
భూపాలపల్లి	41	20	7	152	17	237
గద్వాల	35	28	8	80	21	172
కామారెడ్డి	121	15	5	318	47	506
కరీంనగర్	86	18	7	114	20	245
ఖమ్మం	176	18	10	334	37	575
ఆసిఫాబాద్	62	25	02	234	18	341
మహబూబాబాద్	71	19	02	264	25	381
మహబూబ్‌నగర్	38	24	08	146	27	243
మంచిర్యాల	70	16	03	176	23	288
మెదక్	92	30	01	156	31	310
మేడ్చల్	26	08	01	51	23	109
ములుగు	33	16	01	125	17	192
నాగర్‌కర్నూల్	70	18	02	141	54	285
నల్లగొండ	128	28	06	383	60	605
నారాయణపేట్	73	23	01	161	21	279
నిర్మల్	70	04	04	236	28	342
నిజామాబాద్	124	23	09	403	42	601
పెద్దపల్లి	49	05	01	21	17	93
సిరిసిల్ల	56	12	04	67	12	151
రంగారెడ్డి	61	30	06	226	56	379
సంగారెడ్డి	92	24	06	386	44	551
సిద్దిపేట	77	24	08	167	35	311
సూర్యాపేట	86	23	05	224	48	386
వికారాబాద్	102	23	05	195	34	359
వనపర్తి	57	09	06	56	24	152
వరంగల్	66	21	06	182	26	301
యాదాద్రి	84	21	02	137	33	277
మొత్తం	2,629	727	182	6,508	1,016	11,062

టీచర్ కొలువుకు వేళాయె

▶ మొదటి పేజీ తరువాయి

లేదని విద్యాశాఖ స్పష్టత ఇచ్చింది.

కంప్యూటర్ ఆధారిత పరీక్ష..

కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) పద్ధతిలోనే డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) పరీక్ష నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 ఆన్‌లైన్ కేంద్రాలను గుర్తించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలలో పరీక్ష కేంద్రాలు ఉంటాయని తెలిపింది. 2023 జూలై ఒకటవ తేదీ నాటికి 18–46 ఏళ్ల మధ్య ఉన్న వారిని డీఎస్సీకి అనుమతిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, పీహెచ్‌సీలకు పదేళ్ల గరిష్ట వయోపరిమితి నుంచి మినహాయింపు ఉండనుంది. పరీక్షకు సంబంధించిన సిలబస్, సబ్జెక్టులవారీ పోస్టులు, రిజర్వేషన్ నిబంధనలకు సంబంధించిన సమాచార బులెటిన్ ఈ నెల 4న https:// schooledu. telangana. gov. in వెబ్‌సైట్‌లో విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. డీఎస్సీ మే 20 తర్వాత 10 రోజులపాటు ఉండే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలిసింది.

21 వేల ఖాళీలను గుర్తించినప్పటికీ..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు డీఎస్సీని ప్రకటించడం ఇది మూడోసారి. 2017 అక్టోబర్ 21న 8,792 పోస్టుల భర్తీకి తొలిసారి టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ) పేరుతో తొలిసారి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ తర్వాత 2023 సెప్టెంబర్ 5న 5,089 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రస్తుతం 11,062 పోస్టులతో నోటిఫికేషన్ వెలువడింది. విద్యాశాఖలో ప్రస్తుతం 21 వేల టీచర్ పోస్టుల ఖాళీలున్నాయని అధికారులు గుర్తించారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70 శాతం ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయనున్నారు. మరో 30 శాతం పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. పదోన్నతులకు న్యాయ సమస్యలు అడ్డంకిగా మారడంతో పూర్తిస్థాయి నియామకాలు చేపట్టలేకపోతున్నారు.

డీఎస్సీలో ఉండే పోస్టులు...

విభాగం	పోస్టుల సంఖ్య
స్కూల్ అసిస్టెంట్లు	2,629
భాషా పండితులు	727
ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు	182
సెకండరీ గ్రేడ్ టీచర్లు	6,508
స్కూల్ అసిస్టెంట్లు (స్పెషల్ ఎడ్యుకేషన్)	220
సెకండరీ గ్రేడ్ టీచర్లు (స్పెషల్ ఎడ్యుకేషన్)	796
	11,062

ఏఓవీఎన్ దరఖాస్తుల స్వీకరణ షురూ

సాక్షి, హైదరాబాద్: అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి (ఏఓవీఎన్) పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ అదనపు సంచాలకురాలు డి.ఉమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే ఆసక్తి ఉన్న ఎస్సీ విద్యార్థులు మార్చి 31 వరకు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు ఈపాస్ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.

INNOWIS IAS
TSPSC GROUP-1
FREE COACHING EWS, SC, ST STUDENTS
EXCLUSIVE PRELIMS BATCH E/M
STARTS ON 11.03.2024 @ 10 AM
INTER + CLAT /IPM / CUET
DEGREE + IAS (COURSES OFFERED)
PRATHIBHA DEGREE & P.G.COLLEGES
KUKATPALLY, HYD.|Ph: 7374837937

4.. 3.. 2.. 4.. 2..

పలువురికి ప్రభుత్వ ఉద్యోగాల జాక్‌పాట్


దుగ్గు మనీషా


ప్రవీణ్


వనజ



నాగుల నరేశ్


కొడిమ్యాల పావని

సిరిసిల్ల/ఉస్మానియాయూనివర్సిటీ/జన్నారం/చందుర్తి(వేములవాడ)/కోరుట్ల/మేడిపల్లి/మెట్‌పల్లి రూరల్: 4..3..2..4..2... ఏ కార్పొరేట్ కళాశాల విద్యార్థులో సాధించిన ర్యాంకులు కావివి. ఒక్కొక్కరు నాలుగేసి.. మూడేసి.. రెండేసి చొప్పున సాధించిన ప్రభుత్వోద్యోగాలు ఇవి. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్‌కు చెందిన దుగ్గు మనీషా నాలుగు ప్రభుత్వోద్యోగాలకు ఎంపికైంది. ఇప్పటికే గురుకుల పాఠశాల, గురుకుల కళాశాలల్లో టీజీటీ, పీజీటీ అధ్యాపకురాలిగా, ఉపాధ్యాయినిగా ఎంపికై ంది. తాజాగా గురువారం వెలువడిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించింది. గురువారం మధ్యాహ్నం వెల్లడైన డిగ్రీ లెక్చరర్ ఫలితాల్లో ఎంఏ సోషల్ విభాగంలో 12వ ర్యాంకు సాధించింది. అలాగే ఓయూ క్యాంపస్‌లోని ఈఎంఎంఆర్సీ నైట్‌వాచ్‌మన్ ప్రవీణ్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ఇటీవల ప్రకటించిన గురుకుల విద్యాలయాల్లో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించాడు. రాజన్నసిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లికి చెందిన అంచ అర్చన అలియాస్ వనజ.. ఇటీవల వెలువడిన ప్రభుత్వ గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంగ్లిష్ టీచర్ ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. గురువారం వెలువడిన ప్రభుత్వ గురుకుల జూనియర్ లెక్చరర్ (ఇంగ్లిష్) ఫలితాల్లోనూ ఎంపికై ంది. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దేశాయిపేటకు చెందిన నాగుల నరేశ్ నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో నిర్వహించిన ఈఎంఆర్ఎస్ పీజీటీ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభ చూపి టీజీటీ, పీజీటీ ఉద్యోగాలతోపాటు జూనియర్ ఇంగ్లిష్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మరోవైపు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లికి చెందిన కొడిమ్యాల పావని 17 రోజుల వ్యవధిలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఫిబ్రవరి 13న పీజీటీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 41వ ర్యాంకు సాధించింది. జూనియర్ లెక్చరర్ (మ్యాథమెటిక్స్)లో రాష్ట్రస్థాయిలో 139వ ర్యాంకు సాధించి, ఉద్యోగానికి ఎంపికైంది.

డీఎస్సీ పోస్టులు పెంచండి

సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతూ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ట్వీట్



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం జారీ చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఈడీ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందని బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చినందుకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే, దాదాపు నాలుగు లక్షల మంది అభ్యర్థులకు కేవలం 2,692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమని పేర్కొన్నారు. డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రిని ట్యాగ్ చేస్తూ ప్రవీణ్‌కుమార్ ట్వీట్ చేశారు.

- సుప్రీంకోర్టు తీర్పు మేరకు బీఎడ్ అభ్యర్థులకు ఎస్జీటీ పోస్టులకు అర్హత లేనట్లే. ఈ లెక్కన కొత్త బీఈడీ కాలేజీలకు అనుమతి ఇవ్వకపోవడమే మంచిది. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కానీ కేవలం 2,629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నాయి.
- టెట్, డీఎస్సీ రెండూ ఒకేసారి వేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి నిర్వహణకు పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీనివల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో వెలాసిటీ దెబ్బతినే ప్రమాదం ఉంది.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.